PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

బుధవారం 10-12-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 98 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

## కొనసాగుతున్న ఇండిగో సంక్షోభం

- దేశవ్యాప్తంగా వందలాది విమానాల రద్దు
- విమానాశ్రయాల్లో ప్రయాణికుల పడిగాపులు




దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభం కొనసాగుతోంది. వరుసగా ఏడో రోజు సోమవారం కూడా దేశవ్యాప్తంగా వందలాది విమానాలు రద్దయ్యాయి. ఢిల్లీ, ముంబై, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, కోల్‌కతా, జైపూర్, శ్రీనగర్ సహా పలు ఎయిర్‌పోర్టుల్లో విమానాలు రద్దయ్యాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎయిర్ పోర్టుల్లో పడిగాపులు పడుతున్నారు. సోమవారం ఉదయం ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషన్ ఎయిర్‌పోర్టులో మొత్తం 134 విమానాలు రద్దయ్యాయి. అందులో 75 డిపార్చర్స్ కాగా, 59 అరైవల్స్ ఉన్నాయి. బెంగళూరులోని కంపెగౌడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో 127 (65 అరైవల్స్, 62 డిపార్చర్స్),

పేజి 2లో

## 'బంకిం దా కాదు.. బంకిం బాబు':

### ప్రధాని ప్రసంగానికి అడ్డుపడిన తృణమూల్ ఎంపీ

- వందేమాతరం గేయ రచయిత బంకించంద్ర ఛటర్జీ గురించి పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగిస్తుండగా ఈ ఘటన జరిగింది.
- ప్రధాని మోదీ ఆయనను పలుమార్లు బంకిం దా (దాదా) అని సంబోధించారు.
- దీనిపై తృణమూల్ ఎంపీ సౌగత్ రాయ్ అభ్యంతరం వ్యక్తం చేశారు.
- బెంగాలీలో 'దా' అనేది సోదరుడిని సంబోధించడానికి వాడతారని, సాంస్కృతిక దిగ్గజానికి ఆ పదం సరికాదని పేర్కొన్నారు.




వందేమాతరం పై చర్చ సందర్భంగా పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగిస్తుండగా ఓ ఆసక్తికర ఘటన చోటుచేసుకొంది. వందేమాతరం గేయ రచయిత బంకించంద్ర ఛటర్జీని ప్రధాని బంకిం దా (దాదా) అని పలుమార్లు సంబోధించారు. అదే సమయంలో తృణమూల్ ఎంపీ సౌగత్ రాయ్ ప్రధాని 'దా' అని సంబోధించడంపై అభ్యంతరం చెప్పారు. సోదరుడు అనే సంబోధించేందుకు బెంగాలీ భాషలో 'దా' అని వాడతారని.. సాంస్కృతిక దిగ్గజానికి అటువంటి పదం వాడటం సరికాదని పేర్కొన్నారు. 'బంకిం బాబు' అని ప్రధాని సంబోధించాలని సూచించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ప్రధాని వెంటనే స్పందించారు. ఇకనుంచి బంకిం బాబు అనే సంబోధిస్తానని వెల్లడించారు.

పేజి 2లో

# హైదరాబాద్

## దేశ అర్థిక వ్యవస్థకు మూలస్తంభం








హైదరాబాద్ కేవలం ఓ రాష్ట్రానికి రాజధాని నగరం కాదు.. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఐటీ హబ్‌గా, ఇన్నోవేషన్ కారిడార్‌గా, ఫార్మాసూటికల్ క్యాపిటల్‌గా, ఏరోస్పేస్ టెక్నాలజీ సెంటర్‌గా వర్ధిల్లుతోంది. ఈ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని మరింత పెంచేందుకు అందరమూ కలిసి కట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. 2047 నాటికి మన దేశం వికసిత భారత్‌గా వెలుగొందాలని తరచూ ప్రధాని మోదీ పిలుపునిస్తూ ఉంటారు. అయితే రాష్ట్రాల సహకారంతోనే ఈ కల సాకారమవుతుందని ఆయన అన్నారు. హైదరాబాద్ వేదికగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా మొదలైంది. ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అనేక విషయాలపై మాట్లాడారు. హైదరాబాద్ నగరం అంటేనే సాంకేతికతో సంప్రదాయం, శాస్త్ర పరిజ్ఞానంతో ఆధ్యాత్మికత, వారసత్వ సంపదతో సృజనాత్మకత కలగలిసి ఉంటాయని అన్నారు. తెలంగాణ ఏర్పడిన 2014లోనే మార్పు, పారదర్శకత నినాదంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. ఆయన అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరించింది. పేజి 2లో

- ఐటి, ఇన్నోవేషన్, ఫార్మా, ఏరోస్పేస్ టెక్నాలీజలకు కేంద్రం
- హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని పెంచేందుకు కలసికట్టుగా కృషి
- రాష్ట్రాల సహకారంతోనే వికసిత భారత్ కల సాకారం
- ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరణ
- తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

## ఇండిగో సంక్షోభాన్ని తేలిగ్గా తీసుకోవడం లేదు: రాజ్యసభలో రామ్మోహన్ నాయుడు



'ఇండిగో సంక్షోభం' నేపథ్యంలో పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు సోమవారం పార్లమెంట్‌లో ఓ ప్రకటన చేశారు . విమానయాన సిబ్బంది పని గంటలపై పరిమితులకు సంబంధించిన నిబంధనలను ఇండిగో సరిగా అమలుచేయకపోవడమే సర్వీసుల రద్దుకు దారితీసిందని వెల్లడించారు. ఏవియేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సాఫ్ట్‌వేర్ ఈ అంతరాయాలకు కారణం కాదని తెలిపారు. పేజి 2లో

## ఒక్కరోజులో 7 లక్షల కోట్లు ఆవిరి.. భారీ నష్టాలకు కారణమేంటి?




2లో


## గ్లోబల్ కంపెనీలకు డెస్టినేషన్ హబ్‌గా భారత్:




హైదరాబాద్: దశాబ్ద కాలంగా భారత్‌కు విదేశీ పెట్టుబడులు భారీగా పెరిగాయని కేంద్రం మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కేంద్రం పాటిస్తున్న పారదర్శకత, జవాబుదారీతనం వల్లే పెట్టుబడులు పెరిగాయన్నారు. ప్రపంచ కంపెనీలకు వేదికగా భారత్ మారిందన్నారు.

పేజి 2లో

## నిర్ణీత లక్ష్యాలతో తెలంగాణ ముందుకెళ్తోంది: గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ




హైదరాబాద్: నిర్ణీత లక్ష్యాలు నిర్దేశించుకొని తెలంగాణ రాష్ట్రం ముందుకెళ్తోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. 2047లోగా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారాలన్నదే లక్ష్యమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. పేజి 2లో

## ఏజీఐడీసీ, విన్ గ్రూప్ సంస్థలతో కీలక ఒప్పందాలు: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్: ఆసియా దేశాలకు చెందిన 2 కీలక కంపెనీలతో ఒప్పందాలు జరిగినట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. సింగపూర్‌నకు చెందిన ఏజీఐడీసీ కంపెనీ రూ.70వేల కోట్లతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు మంత్రి ఉత్తమ్ వివరించారు.



పేజి 2లో

# సంపాదకీయం

## : ప్రవాస టిబెటన్ల కవిత్వ ప్రతిఘటన

తల్లి గర్భం నుండి బయటకు రావడమే మొదటి వలస. ఇక ఆ తర్వాత జీవితంలో ఏదో ఒక రూపంలో వలస అనుభవంలోకి వస్తూనే ఉంటుంది. అయితే అన్ని వలసలూ ఒకటి కావు. కొన్ని కోరి తెచ్చుకున్నవి అయితే, మరికొన్ని నెట్టబడ్డ వలసలు...

తల్లి గర్భం నుండి బయటకు రావడమే మొదటి వలస. ఇక ఆ తర్వాత జీవితంలో ఏదో ఒక రూపంలో వలస అనుభవంలోకి వస్తూనే ఉంటుంది. అయితే అన్ని వలసలూ ఒకటి కావు. కొన్ని కోరి తెచ్చుకున్నవి అయితే, మరికొన్ని నెట్టబడ్డ వలసలు. రెండింటిలోనూ ఇబ్బందులున్నా, కోరి తెచ్చుకున్నాక భరించడం తప్ప మొర పెట్టుకునేందుకు ఆస్కారం లేదు. కానీ నెట్టబడ్డ వలసల్లో మొర పెట్టుకునేందుకు కూడా చాలనన్ని ఇబ్బందులు అడుగడుగునా ఎదురవుతూనే ఉంటాయి. ఇలాంటి సంఘర్షణామయ జీవితాలు మాతృభూమితో ఆ ప్రవాసుల బంధాన్ని మరింత బలపడేట్టు చేస్తాయి. ఎప్పటికైనా తిరిగి వెళ్ళే అవకాశం కోసం ఎదురుచూస్తూనే వారు జీవితాలను ఖర్చు పెట్టేస్తారు.

భారతదేశానికీ చైనాకూ మధ్యనున్న టిబెట్ 1950 దాకా పూర్తి స్వతంత్ర దేశం. 1950 నుండి టిబెట్‌ను చైనా ఆక్రమించింది. చైనా అణచివేతను భరించలేక 1959లో దలైలామా టిబెట్‌ని వదిలి భారత దేశం వచ్చి హిమాలయాల దిగువన ఉన్న ధర్మశాలలో తలదాచుకున్నారు. దలైలామాతో బాటు, వేలమంది టిబెట్ వాసులు దేశం నుండి పారిపోయి ప్రపంచంలో అనేకచోట్ల ప్రవాసంలో బతుకుతున్నారు. అధిక సంఖ్యలో భారతదేశంలోనే శరణార్థులుగా గడుపుతున్నారు. ధర్మశాలలో టిబెటన్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా టిబెట్ ప్రభుత్వాన్ని స్థాపించి దలైలామా నడిపిస్తున్నారు. తనతోబాటు టిబెట్ నుండి బయటకు వచ్చిన వారి బాగోగులను, చదువు సంధ్యలను ఆయనే చూసుకుంటున్నారు. ఇప్పుడు దలైలామా తొమ్మిది పదుల వయసుకు చేరుకున్నారు. తన తరువాత ఎలా అన్నది ఆయనకే కాదు, ఆయన మీద ఆధారపడి ప్రవాసం గడుపుతున్న టిబెట్ వాసులకు, వారికి ఆశ్రయమిచ్చిన భారతదేశానికీ ప్రశ్నార్థకమే! మరోపక్క చైనా ఇదే పరిణామం కోసం ఎదురుచూస్తున్నది. అటు చైనా ఇటు భారతదేశం, ఈ రెండు బలీయమైన దేశాల మధ్య టిబెట్ భవిష్యత్తు ఆధారపడి ఉంది.

టిబెట్ వాసులంటే టిబెట్‌లో ఉన్నవారే గాక, టిబెట్‌లోనే పుట్టి ప్రవాసంలో జీవితాలను గడుపుతున్నవారు, ప్రవాసంలో పుట్టి ప్రవాసంలోనే పెరుగుతున్నవారు కూడా. వారి హృదయాలు తెలియని మాతృభూమి కోసం తహతహలాడుతుండగానే, వారు తెలియని దేశాలలో జీవితాన్ని నిర్మించుకునే సవాలును ఎదుర్కొంటున్నారు. మతం ద్వారా పురాణాల ద్వారా మాత్రమే తెలిసిన భూమికి తిరిగి పోవాలని కోరుకుంటున్నారు. కానీ మాతృభూమిలోని పరిస్థితులు వారిని ఆపుతున్నాయి. అహింసను బోధించే బౌద్ధ సిద్ధాంతాలకు కట్టుబడి, ఆధ్యాత్మిక తండ్రిగా భావించే దలైలామా కోరికకు బద్ధులై, వారు క్రూరత్వాన్ని ఆశ్రయించటం లేదు. అందుకు బదులుగా కవిత్వాన్ని ఆశ్రయిస్తున్నారు.

టిబెటన్ల ప్రవాస అనుభవానికి స్పందనగా దలైలామా 'ఎప్పుడూ వదులుకోవద్దు' అంటూ ఇచ్చిన కవితా సందేశం ఇది: "ఏం జరిగినా/ హృదయాభివృద్ధిని ఎప్పుడూ వదులుకోవద్దు/ కరుణతో ఉండండి/ మీ స్నేహితులతో మాత్రమే కాదు/ అందరితో కరుణతో ఉండండి/ మీ హృదయంలో ప్రపంచంలో/ శాంతి కోసం పని చేయండి/ హృదయాభివృద్ధిని ఎప్పుడూ వదులుకోవద్దు/ మీ చుట్టూ ఏం జరుగుతున్నా సరే'.

టిబెటన్ ప్రవాసులకు కవిత్వం ఒక రకమైన సృజనాత్మక ప్రతిఘటన. రాజకీయ అణచివేతను ఎదుర్కొంటూ, తమ గుర్తింపును కాపాడుకోవడానికి కవిత్వం వారికి ఒక సాధనం. ప్రవాస టిబెటన్ల నుంచి మూడు తరాలుగా మాతృదేశ విముక్తి కోసం అనేక విధాల కవిత్వం వస్తూనే ఉంది. వారిలో ప్రముఖంగా రాస్తున్న వారు వందమంది కంటే ఎక్కువగానే ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు ఈ కవిత్వంతో ప్రభావితమవుతున్నారు, దానిలో వ్యక్తీకరించబడిన వేదనలో పాలుపంచుకుంటున్నారు.

టిబెట్ సమకాలీన కవిత్వంలో టెన్జిన్ సుండు, భుచుంగ్ దుమ్రా సోనమ్ లాంటి కవులు, తమ కవితలలో బౌద్ధ తాత్త్వికతను జోడించి, ప్రవాసం, ఆశ, నిరసన వంటి భావాలను వ్యక్తీకరిస్తున్నారు. ఈ కవిత్వం కేవలం మతపరమైన ఉపదేశాలను మాత్రమే ప్రతిబింబించడం లేదు, జీవన పోరాటాన్ని ఎదుర్కోవడంలో ఒక మానసిక సాధనంగా కవిత్వం ఉపయోగపడుతున్నది. తమ వ్యాసాలు, కథలు, కవితలు, వెలుగు చూడడానికి ఒక ప్రచురణ సంస్థని వెబ్‌సైట్లని, వారికి వారే నెలకొల్పుకున్నారు.

"తెల్లని గులకరాళ్ళను ఏరుకో/ విచిత్ర వింత ఆకుల్నీ/ వంపుల్ని చుట్టూ కొండల్ని గుర్తుంచుకో/ నీకు అవసరం కావొచ్చు/ మళ్ళీ ఇంటికి రావడానికి," అని బహిష్కరించబడిన ప్రముఖ కవి రచయిత, టెన్జిన్ సుండూ ఆశపడుతూనే ఉంటాడు. "నేను టిబెటన్‌ని/ కానీ టిబెట్‌కు చెందినవాడిని కాదు/ ఎప్పుడూ అక్కడకు వెళ్లలేదు/ అయినా నేను కలలు కంటూనే ఉంటాను/ అక్కడే చనిపోదామని" అంటాడు.

"నా వెదురు వేణువు ధ్వని/ గాఢంగా ఉన్నపుడు/ ఆహ్వానం లేకుండా/ పక్షులు నా చుట్టూ తిరిగాయి/ ఇప్పుడు ఈ విరిగిన వేణువు నిస్సార ధ్వని/ సముద్రకాకుల దృష్టినైనా ఆకర్షించడం లేదు" అని వాపోతాడు దివంగత కవి న్గోడుప్ పాల్జోర్. టిబెట్, హిందీ, సంస్కృతం, పాలీ, థాయ్, ఇంగ్లీష్ భాషలలో నిష్ణాతుడైన న్గోడుప్ పాల్జోర్ హవాయి విశ్వవిద్యాలయంలో పనిచేసేవాడు.

## గ్లోబల్ కంపెనీలకు డెస్టినేషన్ హబ్‌గా భారత్:

మొదటిపేజీ తరువాయి

ఫ్యూచర్‌సిటీలో నిర్వహించిన తెలంగాణ గ్లోబల్ రైజింగ్ సమిట్‌లో ఆయన ప్రసంగించారు. "సెల్‌ఫోన్ల ఉత్పత్తిలో భారత్ ప్రస్తుతం రెండో స్థానంలో ఉంది. గత దశాబ్దకాలంగా భారత్‌లో ఎన్‌హెచ్‌ల నిర్మాణం 70శాతం పెరిగింది. పదేళ్ల క్రితం 240కి.మీ ఉన్న మెట్రో రైల్ నెట్‌వర్క్ ఇప్పుడు 1013 కి.మీకి పెరిగింది" అని పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనకు రెండేళ్లు పూర్తయిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఉత్పత్తి, నిర్మాణ రంగాల్లో అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచామన్నారు. "అనేక విభాగాల్లో తెలంగాణ దూసుకెళ్తోంది. మౌలిక వసతుల కల్పనలో మనమే ముందున్నాం. వచ్చే పదేళ్లపాటు త్వరగా అభివృద్ధి చెందాలనే దిశగా చర్యలు చేపడుతున్నాం. దేశంలోనే తొలిసారిగా ఏఐ విలేజ్ నిర్మిస్తున్నాం. స్పష్టమైన లక్ష్యంతో.. ధైర్యంగా, వేగంగా అడుగులు వేస్తున్నాం. క్వాంటమ్ టెక్నాలజీ అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నాం. మాకు విజన్ ఉంది. తగిన ప్రణాళిక ఉంది" అని శ్రీధర్‌బాబు అన్నారు.

## నిర్ణీత లక్ష్యాలతో తెలంగాణ ముందుకెళ్తోంది: గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

మొదటిపేజీ తరువాయి

సదస్సు ప్రాంగణంలో తెలంగాణ తల్లి డిజిటల్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినీనటుడు నాగార్జున తదితర ప్రముఖులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగిస్తూ.. మహిళా రైతులను పలు విధాలుగా ప్రోత్సహిస్తున్నామన్నారు. " బస్సుల నిర్వహణ కూడా మహిళా సంఘాలకు ఇచ్చాం. వికసిత్ భారత్ దిశగా వేగంగా తెలంగాణ అడుగులు వేస్తోంది. మాది.. స్థిరమైన, పారదర్శక ప్రభుత్వం. ఆవిష్కరణల్లో అన్ని రాష్ట్రాలకంటే ముందున్నాం, విమానాశ్రయాలు, రైల్వేలు, రోడ్ల విస్తరణ దిశగా చర్యలు తీసుకుంటున్నాం. అన్ని రంగాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నాం" అని గవర్నర్ పేర్కొన్నారు.

వికసిత్ భారత్ లక్ష్యం దిశగా తెలంగాణ: కైలాస్ సత్యార్థి

# హైదరాబాద్ దేశ అర్థిక వ్యవస్థకు మూలస్తంభం

మొదటిపేజీ తరువాయి

పేదరిక నిర్మూలన, డిజిటల్ సాధికారత, వడివడిగా మౌలికవసతుల కల్పన, రైతుల సంక్షేమం, స్టార్టప్స్ కు ప్రోత్సాహం ఇలా అన్ని రంగాల్లో ముమ్మందుకు సాగిపోతోందన్నారు. పరిశ్రమలను, స్టార్టప్స్ ను, టాలెంట్ ను, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే విషయంలో రాష్ట్రాలు పోటీ పడాలి. రాష్ట్రాల మధ్య సుహృద్భావ పోటీతోనే ప్రమాణాలు పెరగడంతో పాటు సంస్కరణలకు వీలు కలుగుతుందని.. తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు. 2014 నుంచి 25 వరకు 748.78 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి. అంతకుముందు దశాబ్దంతో పోలిస్తే ఏకంగా 143 శాతం వృద్ధి నమోదు కావడం విశేషం. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, అవినీతి రహిత పాలన పెరిగింది. దీంతో పెట్టుబడిదారుల్లో నమ్మకం పెరిగింది. భారత్‌ను పెట్టుబడులకు సురక్షితమైన దేశంగా అంతర్జాతీయ పెట్టుబడిదారులు భావిస్తున్నారు. 'ఆత్మ నిర్భర్ భారత్', 'మేకిన్ ఇండియా' ద్వారా భారత్ మొబైల్ ఫోన్ల తయారీ రంగంలో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశంగా అవతరించింది. 2014లో రెండు యూనిట్లు ఉండగా.. ఇప్పుడు ఆ సంఖ్య ఏకంగా 300 యూనిట్లకు పెరిగింది. రక్షణ రంగం ఎగుమతులు 2013-14లో రూ.686 కోట్లు ఉండగా, ఇప్పుడు 34 రెట్లు పెరిగి ఏకంగా రూ.23,622 కోట్లకు ఎగబాకాయి. ఆపరేషనల్ ఎయిర్ పోర్టులు 2014లో 74 ఉండగా, ఇప్పుడు అది రెట్టింపై 160కి పెరిగాయి. రైల్వే క్యాపిటల్ పెట్టుబడులు, మెట్రో నెట్ వర్క్ భారీగా పెరిగాయి. గత పదేళ్లలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉంది. గ్లోబల్ నార్త్, గ్లోబల్ సౌత్ కు మధ్య వారధిగా, పెద్దన్న పాత్ర పోషిస్తోందని వివరించారు. 2014 నుంచి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి పన్నుల, గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిక పథకాలు, కేంద్ర ప్రభుత్వ పథకాల రూపంలో రూ.10 లక్షల కోట్లకు పైగా నిధులను అందించింది. తెలంగాణలో జాతీయ రహదారుల అభివృద్ధికి రూ.1.5 లక్షల కోట్లు కేటాయించి, కారిడార్లు, రహదారుల విస్తరణ, నూతన జాతీయ రహదారులు, ఎకనామిక్ కారిడార్లను కేంద్ర ప్రభుత్వం నిర్మించిందన్నారు. రైల్వే కొత్త లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్ పనులు, ఎలక్ట్రిఫికేషన్, సిగ్నలింగ్ వంటి పనుల కోసం రూ.32 వేల కోట్లు కేటాయించింది. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద తెలంగాణలో రూ.2,500 కోట్లతో 42 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోంది. రూ.521 కోట్లతో కాజీపేటలో రైల్వే మానుఫ్యాక్చరింగ్ యూనిట్ తొలి దశ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి. రామగుండంలో రూ.11 వేల కోట్లతో ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 1600 మెగావాట్ల కొత్త థర్మల్ పవర్ ఎ÷-లాంటు నిర్మించాం. మరో 2400 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఎ÷-లాంట్లు నిర్మించేందుకు ఎన్టీపీసీ సిద్ధంగా ఉందని ఆయన చెప్పుకొచ్చారు.వరంగల్ లో పీఎం మిత్ర టెక్స్ టైల్ పార్కు ద్వారా లక్ష మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి. రూ.2300 కోట్లతో జహీరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ ను అభివృద్ధి చేస్తున్నాం. ఎయిమ్స్ బీబీనగర్, ఐఐటీ హైదరాబాద్, డీఆర్ డీవో, హెచ్ఏఎల్, బీడీఎల్, మిదాని వంటి ప్రతిష్టాత్మకమైన సంస్థలు హైదరాబాద్ లో ఉన్నాయి. ఇవన్నీ కూడా తెలంగాణను దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ప్రస్తుతం దేశంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఉంది. త్వరలోనే మూడో స్థానానికి ఎగబాకుతుందనడంలో సందేహం లేదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది. ఈ సదస్సు ద్వారా తెలంగాణకు ముఖ్యంగా హైదరాబాద్ కు మరిన్ని పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్నానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# 'బంకిం దా కాదు.. బంకిం బాబు':

మొదటి పేజీ తరువాయి

తన పొరబాటును సరిచేసినందుకు సౌగత్‌రాయ్‌కు ధన్యవాదాలు చెబుతూ.. "నేను మిమ్మల్ని దాదా అని సంబోధించవచ్చా..? లేదా దానిపై కూడా ఏమైనా అభ్యంతరాలున్నాయా..?" అని సరదాగా ప్రశ్నించారు.

భారతీయుల శక్తిని తెలియజేసిన గేయం.. వందేమాతరం: మోదీ

సోమవారం నాటి చర్చలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీ పాల్గొనలేదు. దీంతో ఎంపీ గౌరవ్ గొగొయ్ ప్రతిపక్షాల తరపున చర్చను ప్రారంభించారు. అయితే రాహుల్ గైర్హాజరు కావడాన్ని భాజపా నేత సీఆర్ కేశవన్ తప్పుపట్టారు.

## ఒక్కరోజులో 7 లక్షల కోట్లు ఆవిరి.. భారీ నష్టాలకు కారణమేంటి?

మొదటి పేజీ తరువాయి

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. విదేశీ మదుపర్ల అమ్మకాలు, రూపాయి బలహీనత కారణంగా ప్రధాన షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. స్మాల్, మిడ్‌క్యాప్ సూచీలూ భారీగా (దాదాపు 2 శాతం) పతనమయ్యాయి. దీనికితోడు యూఎస్ ఫెడ్ వడ్డీ రేట్ల ప్రకటన నేపథ్యంలో మదుపర్లలో అప్రమత్తత కనిపించింది. దీంతో ఓ దశలో సెన్సెక్స్ 800 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ మళ్లీ 26వేల మార్కు దిగువకు చేరింది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.7 లక్షల కోట్లపైనే ఆవిరై రూ.463 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 85,624.84 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 85,712.37) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 84,875.59 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 609.68 పాయింట్ల నష్టంతో 85,102.69 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 225.90 పాయింట్ల నష్టంతో 25,960.55 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.09గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ మినహా మిగిలిన షేర్లూ నష్టాల్లో ముగిశాయి. బీఈఎల్, ఎటెర్నెల్, ట్రెంట్, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్ ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 63 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 4208 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

**కారణాలు ఇవీ..**

అమెరికా ఫెడరల్ రిజర్వ్ డిసెంబర్ 10న వడ్డీ రేట్లపై తన నిర్ణయాన్ని ప్రకటించనుంది. ఈసారి 25 బేసిస్ పాయింట్ల మేర కోత ఉండొచ్చని అనలిస్టులు అంచనా వేస్తున్నారు. అందుకు విరుద్ధంగా నిర్ణయం వెలువడితే స్టాక్ మార్కెట్‌పై ఒత్తిడి పడుతుందన్న కారణంతో రిటైల్ ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగినట్లు తెలుస్తోంది. భారత ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఒక్క డిసెంబర్ 5నే రూ.439 కోట్లను ఉపసంహరించుకోగా.. డిసెంబర్‌లో ఇప్పటి వరకు రూ.6,584 కోట్ల విలువైన స్టాక్స్‌ను విక్రయించారు.

రూపాయి విలువ పతనం కూడా మన మార్కెట్లపై ప్రభావం చూపింది. పెరుగుతున్న క్రూడాయిల్ ధరలు, విదేశీ నిధులు తరలిపోవడం వంటి కారణాలతో డాలరుతో పోలిస్తే రూ.90 పైనే ట్రేడవుతోంది. సుదీర్ఘకాలంపాటు ఇదే పతనం కొనసాగితే మన ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

భారత్- అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై ఇప్పటి వరకు ఎలాంటి పురోగతీ లేకపోవడమూ మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది.

మరోవైపు జపాన్ ప్రభుత్వ బాండ్లపై రాబడి సరికొత్త గరిష్ఠాలకు చేరింది. దీంతో యెన్ క్యారీట్రేడ్ తిరోగమన బాట పడుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. జపాన్‌లో బాండ్లపై రాబడి పెరుగుదల వల్ల భారత్ వంటి వర్ధమాన దేశాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని అనలిస్టులు పేర్కొంటున్నారు.

## ఏజీఐడీసీ, విన్ గ్రూప్ సంస్థలతో కీలక ఒప్పందాలు: మంత్రి ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి

ఈ సంస్థ ఏఐ ఆధారిత డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తుందన్నారు. వియత్నాంకు చెందిన విన్ గ్రూప్‌తో రూ.27వేల కోట్ల ఒప్పందం జరిగిందన్నారు. ఈ సంస్థ రాష్ట్రంలో సోలార్‌ప్లాంట్లు, ఈవీ, ఎనర్జీ స్టోరేజీ ఏర్పాటుచేయనుంది. ఆసియా దేశాలతో ఆర్థిక భాగస్వామ్యంపై గ్లోబల్ సమ్మిట్‌లో చర్చ జరిగింది. ఈ చర్చలో సింగపూర్, థాయ్‌లాండ్, వియత్నాం ప్రతినిధులు పాల్గొన్నారు. విన్‌గ్రూప్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ ఏర్పాటు చేయనుందని మంత్రి ఉత్తమ్ వివరించారు. టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్ వంటివాటిపై దృష్టి సారిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. మరోవైపు ఫ్యూచర్ సిటీ ప్రాంగణంలో ఒలెక్ట్రా ఎలక్ట్రికల్ కారును సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. స్వయంగా ఆయన కారు నడిపారు.

# కొనసాగుతున్న ఇండిగో సంక్షోభం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్‌లో 77 (38 అరైవల్స్, 39 డిపార్చర్స్), చెన్నైలో 71, అహ్మదాబాద్‌లో 20, వైజాగ్‌లో ఏడు, ముంబై, కోల్‌కతా, శ్రీనగర్‌లోనూ పదుల సంఖ్యలో విమానాలు రద్దయ్యాయి. మొత్తంగా సోమవారం ఉదయం 9:30 గంటల సమయానికి దేశ వ్యాప్తంగా 360 ఇండిగో విమానాలు రద్దు అయ్యాయి. ఆదివారం ఏకంగా 650 విమానాలు రద్దు చేయగా, మొత్తం 2,300 విమానాలకు 1,650 నడిపినట్టు ఆ ఇండిగో ఒక ప్రకటనలో తెలిపింది. డిసెంబర్ 10వ తేదీ నాటికి రాకపోకలను స్థిరీకరిస్తామని పేర్కొంది. విమానాల రాకపోకలను సాధారణ స్థితికి తేవడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని తెలిపింది. మరోవైపు రోజూ వందలాది విమానాల రద్దు, ఆలస్యంతో వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొం టున్నారు. వేలాది మంది ఎయిర్‌పోర్టుల్లో పడిగాపులు కాయడం కన్పించింది. తమ విమానాలు ఎప్పుడు పునరుద్ధరిస్తారో తెలియక నిస్సహాయంగా ఎదురుచూస్తున్నారు. తాము వివరాలు అడిగినా ఇండిగో సిబ్బంది పూర్తి సమాచారం అందజేయడం లేదని, వారి స్పందన చూసి విసిగివేసారిపోయామని పలువురు ప్రయాణికులు అసహనం వ్యక్తం చేశారు.

దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభం కారణంగా ప్రయాణికులు నానాయాతన పడుతున్నారు. వరుసగా ఏడో రోజూ విమానాల రద్దయ్యాయి. సోమవారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో 112 సర్వీసులను ఇండిగో రద్దు చేసింది. ఇందులో హైదరాబాద్‌కు రావాల్సిన 58 సర్వీసులు ఉండగా, ఇక్కడి నుంచి వెళ్లాల్సిన 54 విమానాలు ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. విమానాల రద్దుతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు విశాఖపట్నం నుంచి 7 విమానాలను ఇండిగో రద్దు చేసింది. వీటిలో హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీకి వెళ్లాల్సిన విమానాలు ఉన్నాయి. అదేవిధంగా అహ్మదాబాద్ నుంచి రాకపోకలు సాగించే 18 విమానాలు రద్దయ్యాయి. కాగా, ప్రయాణికులకు ఢిల్లీ ఎయిర్‌పోర్టు అడ్వైజరీ జారీ జారీచేసింది. సోమవారం కూడా ఇండిగో విమానాలు ఆలస్యంగా నడిచే అవకాశం ఉందని తెలిపింది. ఎయిర్‌పోర్టుకు వచ్చే ముందు స్టేటస్ చెక్ చేసుకోవాలని సూచించింది. అయితే ఢిల్లీ విమానాశ్రయంలో ఇప్పటివరకు మొత్తం 134 విమానాలను ఇండిగో రద్దు చేసింది. ఇందులో రావాల్సినవి 59 ఉండగా, వెళ్లాల్సినవి 75 ఉన్నాయి.

## ఇండిగో సంక్షోభాన్ని తేలిగ్గా తీసుకోవడం లేదు: రాజ్యసభలో రామ్మోహన్ నాయుడు

మొదటి పేజీ తరువాయి

"ఇండిగో నిర్వహణ వైఫల్యమే ప్రస్తుత పరిస్థితులకు దారితీసింది. సిబ్బందికి సంబంధించిన రోస్టరింగ్ విధానాన్ని సరిగా అమలుచేయలేదు. ఈ వైఫల్యానికి ఏఎంఎస్ఎస్ సిస్టమ్ కారణం కాదు. డిసెంబర్ ఒకటిన రోస్టరింగ్ నిబంధనలకు సంబంధించి ఇండిగోతో సమావేశం నిర్వహించాం. ఆ సంస్థ ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలపై మేం స్పష్టత ఇచ్చాం. అప్పుడు వారు ఎలాంటి సమస్యలను ప్రస్తావించలేదు. ఇక సమస్యను పరిష్కరించేందుకు ఎయిర్‌లైన్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం కొన్ని రోజులుగా ప్రయాణికులు ఎదుర్కొంటున్న తీవ్ర అంతరాయానికి చింతిస్తున్నాను. ఈ సమస్యను మేం తేలిగ్గా తీసుకోలేదు. ఇప్పటికే దర్యాప్తునకు ఆదేశించాం. భవిష్యత్తులో ఇతర ఎయిర్‌లైన్స్ నుంచి ఇలాంటివి పునరావృతం కాకుండా మా చర్యలు ఉండనున్నాయి. భారతదేశంలో కొత్త విమానయాన సంస్థ ప్రారంభం కావడానికి ఇదే మంచి తరుణం. పోటీ సంస్థలు ఏర్పాటయ్యేలా చర్చలు జరపనున్నాం" అని మంత్రి రాజ్యసభలో మాట్లాడారు. ఈ రోజు పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాగానే ఇండిగో సంక్షోభంపై చర్చ జరపాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే మంత్రి స్పందన వచ్చింది.

ప్రయాణికులకు ఊరట.. ఎకానమీ క్లాస్ టికెట్ల ధరలపై పరిమితి: ఎయిర్ ఇండియా

ఇదిలాఉంటే.. ఇండిగో వ్యవహారంపై కేంద్రం ఇప్పటికే ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. కొద్దిరోజులుగా సేవల్లో అంతరాయానికి గల కారణాలను విచారించనుంది. బాధ్యులను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. మొత్తం నలుగురు సభ్యులతో కూడిన కమిటీని పౌర విమానయాన శాఖ ఏర్పాటుచేసింది. ఈ కమిటీలో డీజీసీఏ జాయింట్ డైరెక్టర్ సంజయ్ కె.బ్రహ్మనే, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అమిత్ గుప్తా, సీనియర్ ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ కెప్టెన్ కపిల్ మాన్‌గ్లిక్, ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ లోకేష్ రాంపాల్ ఉన్నారు. వీరు భవిష్యత్తులో ఎలాంటి అంతరాయాలు చోటుచేసుకోకుండా కొన్ని సిఫార్సులు కూడా చేయనున్నారు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ వేదికగా తెలంగాణ తల్లి విగ్రహాల ఆవిష్కరణ

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 09**
తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల కలెక్టరేట్ల ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాలను వర్చువల్ విధానంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం "తెలంగాణ రైజింగ్ %–% గ్లోబల్ సమ్మిట్ 2025" నిర్వహణ జరుగుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ వేదిక నుంచే జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రివర్గ సహచరులు పాల్గొన్నారు. గ్లోబల్ సమ్మిట్ వేదికగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఒక శుభ పరిణామమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ దేశాల నుండి వచ్చిన ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలకు తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, మైనారిటీల ఆశయాలను నెరవేర్చేందుకు తెలంగాణ తల్లిని స్ఫూర్తిగా తీసుకుంటూ ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగుతున్నదని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలబెట్టాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అలాగే 2009 డిసెంబర్ 9న యూపీఏ చైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ ఆధ్వర్యంలో, అప్పటి ప్రధాని డా. మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటన చేసిన రోజును గుర్తు చేసుకున్నారు. ఆ నిర్ణయం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించి వారికి ఆత్మగౌరవాన్ని అందించిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం డిసెంబర్ 9 ప్రాధాన్యతను మరింత గుర్తించి, ఈ తేదీన తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవంగా ప్రతి ఏడాది ఘనంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. గత ఏడాది రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించగా, ఈ ఏడాది అన్ని జిల్లా కలెక్టరేట్లలో విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల్లో నూతన స్ఫూర్తిని నింపినట్లు



చెప్పారు. స్వరాష్ట్ర కల నిజమై, తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు సంక్షేమం, అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఎదుగుతుందని ముఖ్యమంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు.

# అచ్చుమయ్య పల్లె గ్రామ పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**– సర్పంచ్ అభ్యర్థి బత్తుల రాజ మల్లేశం**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 09 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



అచ్చుమయ్య పల్లె మొట్టమొదటి గ్రామపంచాయతీ అయినప్పుడు నలుగురు పిల్లలు ఉన్నందున మా తమ్ముడిని నిలబెడితే గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచిగా ఎన్నుకోవడం జరిగింది . అప్పుడు గ్రామ పంచాయతీకి సొంత డబ్బులతో స్థలం కొనుగోలు చేసి గ్రామ పంచాయతీ భవనం నిర్మించినాము అదేవిధంగా సిసి రోడ్లు నీళ్ల సమస్య స్మశానక వాటిక వాటర్ ట్యాంక్ నుంచి చత్రపతి శివాజీ వరకు రోడ్డు డౌన్ చేయడం శివాలయంలో డౌన్లోడ్ పెద్దమ్మ టెంపుల్ లో మట్టి పోసినాము బీడీల పెన్షన్లు వృద్ధాప్య పెన్షన్ వితంతువుల పెన్షన్ రేషన్ కార్డులు పరశురాం నగర్ కొచ్చితే పెద్దమ్మ టెంపుల్ కు సాయం చేయడం జరిగింది. పరశురాం నగర్ లో 100% బెడ్ రూమ్స్ స్వర్గీయ రామలింగారెడ్డి నేతృత్వంలో డబుల్ బెడ్ రూమ్స్ వేసినాము. గ్రామ గ్రామపంచాయతీ పక్కన ఒక పెద్ద పాత బావిని చేయడం జరిగింది . అలాగే గ్రామంలో నీటి సమస్య అధికంగా ఉండడం వలన ట్యాంకాలు పెట్టినాము బోరు మోటార్లు మాట్లాడి పెట్టినాము. మురికి కాలువల నిర్మాణం చేసినాము. చికోడు గ్రామం నుండి అచ్చమాయపల్లి మంకాలమ్మ టెంపుల్ వరకు రోడ్డు సిసి రోడ్ కూడిపినాము. మరియు గ్రామ ప్రజలతో కుల మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా అందరి కష్టసుఖాల్లో పాలుపంచుకున్నాము. ఇప్పుడు బీసీ జనరల్ అయినందున నలుగురు పిల్లలు ముగ్గురు పిల్లలు ఆ జీవోను రద్దు చేసినందుకు నేను సర్పంచ్ గా వచ్చి మీ మన్ననలు పొందుతానని మీ అచ్చుమాయపల్లి మధిర గ్రామమైన పరుశురాం నగర్ ప్రజలందరూ నన్ను ఆశీర్వదించి మరొక్కసారి సర్పంచ్ గా కత్తెర గుర్తు మీద ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించగలరని గ్రామ ప్రజలకు యువకులకు అక్కలకు చెల్లెళ్లకు తల్లులకు అందరికీ పేరుపేరునా మనవి చేయుచున్నాను.

# తెలంగాణ విజయోత్సవ ర్యాలీ

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 09 కరీంనగర్ జిల్లా ప్రతినిధి**




ఆనాటి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ పట్టణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర. 48 రోజులు రిలే నిరాహార దీక్ష చేసిన ఉద్యమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రం ప్రక్రియ మొదలవుతుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన సందర్భంగా. తెలంగాణ దళిత బహుజన వర్గాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షునిగా నేను 2006 సంవత్సరం నుండి 2013 వరకు చాలా కార్యక్రమాలు చేసి 48 రోజులు రిలే నిరాహార దీక్ష చేసిన సందర్భంగా డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయాన్ని ఆనందంగా స్వీకరిస్తూ భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగిందిఅప్పటి పాత ఫోటో ఎప్పుడు మిత్రులకు తెలియజేయటానికి ఈ మెసేజ్ పెడుతున్నాను. కరీంనగర్ కోర్టు అంబేద్కర్ విగ్రహం నుండి. కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహం వరకు భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగింది అప్పటి ఫోటో ఇది. జైతెలంగాణ .తెలంగాణ అమరవీరులకు జోహార్లు కుతాడి శివరాజ్. తెలంగాణ ఉద్యమకారులు.

## రోడ్డుపై ప్రయాణించేటప్పుడు పాటించవలసిన నియమాలు

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 09 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



సిపి సిద్దిపేట ఆదేశానుసారం సిద్దిపేట పట్టణంలోని ఇందిరా నగర్ జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు ట్రాఫిక్ ఎస్ఐ విజయభాస్కర్ ట్రాఫిక్ ట్రాఫిక్ రూల్స్ రోడ్ సేఫ్టీ మైనర్ వెహికల్ నడపడం వల్ల జరిగే ప్రమాదాలు వాటికి విధించే శిక్షలు, రాంగ్ రూట్లో బండి ప్రకాష్ నడపడం మద్యం సేవించి బండి నడపడం మరియు రోడ్డు దాటేటప్పుడు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించవలసిన నియమాలు గురించి విద్యార్థులకు వివరించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ అఖిల్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్ రెడ్డి అధ్యాపకులు,సుమిత్ర, సునీత, లక్ష్మణ్, శ్రీనికర్,నీరజ కొండల్ రెడ్డి పాల్గొన్నారు.

# మొదటి విడత ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం: జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే.

**– 700 మంది పోలీస్ లతో పటిష్ట బందోబస్తు.**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 09 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**



పోలీస్ అధికారులు,సిబ్బంది ఎన్నికల విధులను సక్రమంగా నిర్వర్తించాలి. జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా మొదటి విడత ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే తెలిపారు. ఎన్నికల విధుల్లో భాగంగా పోలీస్ అధికారులు,సిబ్బందితో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ ఎన్నికల విధులకు సంబంధించి విధులపై దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా మొదటి విడత ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. శాంతి యుత వాతవారణంలో మొదటి విడత ఎన్నికలు నిర్వహించడానికి రూట్ మొబైల్స్ = 25 , జోనల్ టీమ్స్ ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో 07,క్విక్ రియాక్షన్ టీమ్స్ 05 , స్ట్రయికింగ్ ఫోర్స్ 02 ఏర్పాటు చేసి మొత్తంగా 700 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నామన్నారు.

# బోథ్ లో ఘనంగా విజయ్ దివాస్ వేడుకలు

**– కేసీఆర్ దీక్షకు తలొగ్గిన రోజే డిసెంబర్ 9**
**– బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



**మేకార్తి దినపత్రిక బోథ్ తేదీ డిసెంబర్.09 ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి**
తెలంగాణ విజయ్ దివాస్ సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకే బోథ్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా విజయ్ దివాస్ వేడుకలను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. కేసీఆర్ 11 రోజుల దీక్షకు కేంద్ర ప్రభుత్వం తలొగ్గి డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నామని కేసీఆర్ దీక్ష విరమించాలని ప్రకటించిన రోజును విజయ్ దివాస్ గా జరుపుకుంటున్నామని అన్నారు. ఈయొక్క విజయాన్ని యావత్ తెలంగాణ రాష్ట్రం జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆడపిల్ల పుడితే రూ. 10వేలు ఫిక్స్ డిపాజిట్!

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 9, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి:**




పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లను ఆకర్షించేందుకు అభ్యర్థులు వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. ఓ గ్రామపంచాయతీలో ఆడపిల్ల పుడితే రూ.పదివేలు ఫిక్స్ డిపాజిట్ చేస్తామని హామీలు ఇస్తున్నారు. ఓటర్ల మన్ననలు దక్కించుకోవడానికి ఎలాగైనా భిన్నంగా కనిపించాలన్నదే నేతల మైండ్‌సెట్. ఎన్నికల వేళ వాగ్దానాలు కొత్తేమీ కావు. కానీ ఆడపిల్ల పుట్టిన ప్రతి ఇంటినీ ఆర్థికంగా ఆదుకుంటామని ప్రచారం చేయడం విశేషం. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఒక్కొక్కరు భిన్నంగా ఓటర్లకు వాగ్దానాలు ఇస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఆరేపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి ఇటిక్యాల రాజు గ్రామంలో ఆడపిల్ల పుట్టితే తల్లిదండ్రుల ముఖంపై సంతోషం పూయాలి. ఆడపిల్ల ఆర్థిక భారంగా కారాదు. అందుకే సర్పంచ్‌గా గెలిస్తే%ౌ% పుట్టిన ప్రతి ఆడపిల్లకు రూ.10,000 ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తా అని హామీ ఇస్తున్నాడు. ఎన్నికల్లో హామీలు చాలా వింటాం.. కానీ సమాజంలో మార్పు తీసుకురావాలని చేసే ప్రయత్నాలు మాత్రం అరుదు. ఆడపిల్ల పుడితే ఆనందం. ఆ ఆనందానికి ఆర్థిక రక్షణ ఇవ్వాలన్న సంకల్పం ఇవ్వడంతో అది కాస్తా పెద్ద చర్చగా మారింది. ఈ వినూత్న ప్రచారం ఓటర్లు ఎలా స్పందిస్తారో చూడాలి. ప్రతి ఇంటింటికి వెళ్లి ఇదే ప్రచారం చేస్తున్నారు. ప్రజల నుంచి కూడా స్పందన బాగానే వస్తుంది.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన బార్ కార్యవర్గం

**– వేములవాడ కోర్టు సమస్యలపై విన్నపం**



**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 9, వేములవాడ ఆర్ సి ప్రతినిధి**
రెండు నెలలు సెలవుపై అమెరికా వెళ్లి తిరిగి వచ్చి జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన పి. నీరజను వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో కార్యవర్గం మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, రాజన్న లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా వేములవాడ కోర్టుకు సంబంధించిన పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు అధ్యక్షులు సదానందం తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, నాగుల సంపత్ కుమార్, గుజ్జే మనోహర్, కనికరపు శ్రీనివాస్ గంప మహేష్, కనపర్తి రాజశేఖర్, గుడిపెల్లి మహేష్, లేడీ రిప్రజెంటివ్ జక్కుల పద్మ ఉన్నారు.

# కొమురవెల్లి గ్రామంలో జరిగిన చోరీ స్నాచింగ్ కేసు




**మేకార్తి దినపత్రిక డిసెంబర్09 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**
ఓ మహిళపై స్నాచింగ్ సంఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, విచారణను ప్రారంభించారు. విచారణలో భాగంగా ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి, ఆధారాలను సేకరిస్తూ నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నమ్మకమైన సమాచారం ఆధారంగా పోలీసులు నిందితుడు తిగుళ్ల రాజనీకాంత్ ను అరెస్టు చేశారు. విచారణలో నిందితుడు నేరాన్ని ఒప్పుకోగా, అతని వద్ద నుండి దొంగిలించిన వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని న్యాయస్థానంలో హాజరు పరచగా, జ్యూడిషియల్ రిమాండ్‌లోకి పంపించారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం కొమురవెల్లి పోలీస్ స్టేషన్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నట్లు %బానూ% తెలిపారు.

# దళిత జర్నలిస్టు ఫోరం 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- సమస్యల పరిష్కారమే లక్ష్యంగా దళిత జర్నలిస్టుల ఫోరం ప్రస్థానం
- రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్రోళ్ల అన్నమ్మ నవజీవన్

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 09**



దళిత జర్నలిస్టుల ఫోరం 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపకులు మరియు రాష్ట్ర అధ్యక్షులు కాశపోగు జాన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్రోళ్ల అన్నమ్మ నవజీవన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ?కార్యక్రమంలో కర్రోళ్ల అన్నమ్మ నవజీవన్ మాట్లాడుతూ ఈ క్రింది కీలక వ్యాఖ్యలు చేశారు.

**వారధిగా జర్నలిజం**

ప్రభుత్వాలకు మరియు ప్రజలకు మధ్య వారధిగా నిలిచే ఏకైక వృత్తి జర్నలిజం అని ప్రజాస్వామ్య పరిరక్షణలో విలేకరుల పాత్ర ఎంతో కీలకమని ఆమె కొనియాడారు.

**- వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు**

క్షేత్రస్థాయిలో దళిత విలేకరులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధన కోసం 'దళిత జర్నలిస్టుల ఫోరం' స్థాపించిన రాష్ట్ర అధ్యక్షులు కాశపోగు జాన్ కి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి దూరదృష్టి వల్లే నేడు దళిత జర్నలిస్టులకు ఒక బలమైన వేదిక దొరికిందన్నారు.

**- ప్రభుత్వానికి విజ్ఞప్తి:**

అక్రిడేషన్లు, ఇళ్ళ స్థలాలు హెల్త్ కార్డులు వంటి ప్రభుత్వ పథకాల మంజూరులో దళిత జర్నలిస్టులకు రాష్ట్ర స్థాయిలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి దళిత జర్నలిస్టుకు న్యాయం జరగాలన్నారు.

**- భవిష్యత్ కార్యాచరణ**

భవిష్యత్తులో దళిత జర్నలిస్టుల ఫోరం మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, సంస్థ ఆశయాలు నెరవేరాలని ఆకాంక్షించారు.. రాబోయే రోజుల్లో దళిత జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# సీపీఆర్ చేసి నిండు ప్రాణాన్ని కాపాడిన ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుల్స్ శ్రీనివాస్,గంగారాజు.

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 09 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**



తిప్పపూర్ బస్టాండ్ వద్ద హార్ట్ ఎటాక్ తో కుప్పకూలిన వ్యక్తికి సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడిన అక్కడే విధులు నిర్వహిస్తున్న గంగారాజు,శ్రీనివాస్.కానిస్టేబుల్స్ శ్రీనివాస్, గంగారాజు ని అభినందించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్.,మంగళవారం ఉదయం నాంపెల్లి గ్రామానికి చెందిన రమేష్ , వయసు 49 అనే వ్యక్తి తిప్పపూర్ బస్టాండ్ వద్ద హార్ట్ ఎటాక్ తో కుప్పకూలగా అక్కడే విధులలో ఉన్న కానిస్టేబుల్స్ శ్రీనివాస్, గంగారాజు వెంటనే స్పందించి సీపీఆర్ చేసి వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.కానిస్టేబుల్స్ చాకచక్యంగా వ్యవహరించడంతో రమేష్ ప్రాణాలతో బయటపడ్డారు.సీపీఆర్ చేసి వ్యక్తి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్స్ శ్రీనివాస్,గంగారాజు లను నెటిజన్లు అభినందిస్తున్నారు.

హార్ట్ ఎటాక్ వచ్చిన వారికి తక్షణం సాయపడేలా పోలీసులకు ఉన్నతాధికారులు ఇప్పించిన సీపీఆర్ శిక్షణ ఓ నిండు ప్రాణం నిలబెట్టింది.

# సోనియాగాంధీ 73వ పుట్టినరోజు వేడుకలు



**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 09 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలో మంగళవారం రోజున గ్రామ శాఖ గుడ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మన ప్రియతమ నాయకురాలు సోనియా గాంధీ 79వ పుట్టినరోజు గొల్లపల్లి బస్టాండ్ లో జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమాల్లో జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్ రెడ్డి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు సాహెబ్ సీనియర్ నాయకులు చేపూరి రాజేశం గుప్తా పందిళ్ళ సుధాకర్ గౌడ్ మద్దిలేని లక్ష్మణ్ మరి వెంకటరెడ్డి పందిలా నారాయణ గౌడ్ జిల్లా చైర్మన్ లాలా బాయ్ అందే బాబయ్య బండి పరశురాములు అందే బాబు గ్రామస్తులు వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా విజయ్ దివాస్ వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో సంబరాలు

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 09 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**

డిసెంబర్ 9 చరిత్రలో నిలిచిపోయే రోజుఎందుకంటే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలక మలుపు తిరిగిన ఈరోజు డిసెంబర్ 9వ తేదీని 'విజయ్ దివాస్'గా ఘనంగా నిర్వహించుకోవాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు వేములవాడ పట్టణంలోని బిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా సినియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,నిమ్మశెట్టి విజయ్,రామతీర్థపు రాజు లు మాట్లాడుతూ కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గి, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజే డిసెంబర్ 9 అని నాయకులు గుర్తుచేశారు.ఆరోజున తెలంగాణ ప్రజలు రోడ్లపైకి వచ్చి బాణసంచాలు కాల్చుతూ సంబరాలు జరుపుకున్నారనీ తెలియజేశారు.కేసీఆర్ 11 రోజుల దీక్ష ఫలించిన డిసెంబర్ 9ని విజయం సాధించిన రోజుగా.. ఆందుకే 'విజయ్ దివాస్' పేరుతో పండుగలా జరుపుకున్నామని ఆన్నారు.ఆయన 2009. డిసెంబర్ 9 రోజే 60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షకు కేసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష వలన ఒక రూపం వచ్చిందని నాయకులు పునాద్ఘాటించారు అంతటి ఘనమైన చారిత్రక ఘట్టాన్ని మరోసారి స్మరించుకుంటూ, ఆనాడు కెసిఆర్ తెలంగాణ కోసం చేసిన త్యాగాన్ని గుర్తుచేస్తూ, ప్రత్యేక రాష్ట్ర ప్రకటన సిద్ధించిన రోజును విజయ సూచికగా భావిస్తూ పింకు బెలూన్ లు గాలిలో ఏగరేశారు.తదనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యంగంలో ఆర్టికల్ 3ని పోందుపర్చడం వలనే పార్లమెంట్ లో బిల్లు ఆమోదించి నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆయనను స్మరిస్తూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించమన్నారు రాజన్న భక్తులకు,యాచకులకు పండ్లు పంపిణీ కూడా చేశారు నాయకులు మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ దీక్ష, తెలంగాణ పోరాటం, విద్యార్థుల త్యాగాలను ప్రజలకు, భవిష్యత్ తరాలకు గుర్తుచేయాలనీ పిలుపునిచ్చారు.2001లో టిఆర్ఎస్ ఏర్పాటు చేసి డిప్యూటీ స్పీకర్ పదవికి,ఎమ్మెల్యే పదవికి కెసిఆర్ రాజీనామా చేశారు.2004 లో టిఆర్ఎస్తో కాంగ్రెస్ పోత్తు పెట్టుకోనీ ఆటూ కేంద్రంలో,ఇటూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు కానీ తెలంగాణ ఎక్కడిదన్నా కాంగ్రెస్ నాయకులు అవహేళన చేస్తే రెండు కేంద్ర మంత్రి పదవులకు,ఆరుగురు టిఆర్ఎస్ మంత్రులు రాజీనామా చేసి కరింనగర్ ఎంపికి రాజీనామా చేసి కెసిఆర్ కదనరంగంలోకి దూకి మళ్లి గెలిచి తెలంగాణ ప్రజల ఆకాంక్షను దేశప్రజలకు చాటిన నాయకుడు కెసిఆర్ ని గుర్తు చేశారు.ఆలాగే 2008,2010,2012లో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలతో రాజీనామా చేసి తెలంగాణ భావజాలాన్ని కేంద్ర ప్రభుత్వానికి,ఢీల్లి నాయకుడికి ఆర్థమయ్యేలే పదవి త్యాగాలతో రాజకీయ ఉద్యమ పంథా కలిగిన కెసిఆర్ నాయకత్వం ఆన్నారు.కెసిఆర్ ఆమరణ దిక్ష నేపథ్యంలో తెలంగాణ ప్రకటన ఆలస్యం కావడం వలన శ్రీకాంతాచారి,కానిస్టేబుల్ క్రిష్టయ్యలతో పాటు 1200ల మంది ప్రాణ త్యాగాలు చేశారని గుర్తు చేశారు.వారి చావులకు కారణం కాంగ్రెస్ పార్టీయే కారణమని విమర్శించారు.నాడు సీమాంధ్రకు చెందిన కోద్ది మంది ఎమ్మెల్యేలు ఉత్తుత్తి రాజీనామాలకు తలోగ్గి డిసెంబర్ 23న తెలంగాణ ప్రకటనను వెనక్కు తిసుకున్నది కూడా నాటి కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు.నాడు స్వరాష్ట్రం కోసం ఉస్మానియా విధ్యార్థులు,తెలంగాణ ఉద్యోగులు,సకల జనులు బంద్ లను,రోడ్లపై వంటవార్పు,మానవహారాలు చేసి తెలంగాణను నిర్బంధించి ఉద్యమ కార్యాచరణ చేపట్టి జెఏసిగా కెసిఆర్ ఏర్పాటు చేసి కెసిఆర్,కోదండరామ్ నాయకత్వంలో ఉద్యోగులు పెన్ డౌన్ చేసి 42రోజులు సకలజనుల సమ్మె చేసి,తెలంగాణలో పాలనను స్థంబింపచేసి తదనంతరం తెలంగాణను సాధించుకున్నామనీ ఆన్నారు.నాయకులు మాజీ ఎంపీటీసీ వెల్మ బాల్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు నరాల



శేఖర్, గన్నమనేని రామా రావు, ముద్రకోల వెంకన్న, గోలి మహేష్, జోగిని శంకర్, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కమలాకర్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం,బాలయ్య గౌడ్,వెంగల శ్రీకాంత్ గౌడ్,వాసాల శ్రీనివాస్, నీరటి మల్లేశం,పులి రవి,సత్యనారాయణ రెడ్డి, అంజత్ పాషా,మంత సందీప్,ఆంజీ,కమలాకర్,రఫిక్,బోజ్జ రమేష్,రాధకిషన్,రాకేష్,షాహిద్,ఆసద్,( కాంతి,వకిల్ పాషా,మహేందర్ యాదవ్,సంతోష్,గౌస్ బాబా,ప్రకాష్,దాసు,ఖలీల్,సాయికృష్ణ,ప ందుల శ్రీనివాస్, వెంకట సాయి గౌడ్,మేడిపల్లి రాజు,కాసర్ల శ్రీనివాస్,కనపర్తి సుధాకర్తదితరులు పాల్గొన్నారు.

# దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్

- రెండేళ్ల పాలనలో విద్యార్థుల హామీల అమలు ఒక్కటేది?
- మెస్సీ తో ఆట కాదు హాస్టళ్లు సందర్శన చేయు సీఎం
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి
- ఘనంగా ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా 4వ మహాసభలు,పట్టణంలో విద్యార్థి ప్రదర్శన ర్యాలీ..

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 09 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**

భారతదేశానికి స్వాతంత్ర్యం కావాలని ఏర్పడి విద్యార్థులను చైతన్యం చేసి పోరాడిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని, దేశంలో 90 సంవత్సరాలుగా విద్యార్థుల సమస్యల కోసం పోరాటాలు నిర్వహిస్తున్న చరిత్ర ఏఐఎస్ఎఫ్ కు ఉందని. మోడీ ప్రభుత్వం మతం పేరుతో రాజకీయం చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని, రేవంత్ రెడ్డి రెండేళ్ళ పాలనలో విద్యార్థులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయలేదని, అందాల పోటీలకు ఉన్న నిధులు ,మెస్సీ తో ఫుట్ బాల్ ఆటపై ఉన్న శ్రద్ధ ,వాటికి ఉన్న నిధులు విద్యార్థులకు ఎందుకు లేవని,రేవంత్ రెడ్డి మెస్సీ తో ఫుట్ బాల్ ఆట కాదు విద్యార్థుల హాస్టళ్లను సందర్శించీ నిధులు కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా 4వ మహాసభ సందర్భంగా పట్టణంలో బస్టాండ్ చౌరస్తా నుండి వస్త్ర వ్యాపార సంఘం భవన్ వరకు విద్యార్థి ప్రదర్శన ర్యాలీ నిర్వహించి అనంతరం ఏఐఎస్ఎఫ్ జెండాను జిల్లా అధ్యక్షుడు రాకేష్ ఆవిష్కరించారు. సంఘం భవనంలో జిల్లా మహాసభ కుర్ర రాకేష్ అధ్యక్షతన జరిగింది ఈ మహాసభకు రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల పాలనలో విద్యార్థులను విస్మరించిందని దేశంలో విద్య ప్రవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయికరణ చేయడానికి కుట్ర చేస్తుందని నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యారంగ మొత్తం నిర్వీర్యం చేస్తున్నారని, పాఠ్యాంశాల్లో మతపరపైన అంశాలను చేస్తూ చరిత్రను తొలగించే ప్రయత్నం చేయడాన్నీ విద్యార్థులు తిప్పి కొట్టాలని, కరీంనగర్ ఎంపీ కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలంగాణ విభజన హామీల ప్రకారం తెలంగాణకి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కి రావలసిన కేటాయింపులను తీసుకురావడంలో విఫలం చెందారని,




రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చి రెండేళ్ల పాలన ప్రజా విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నారని, రెండేళ్ల పాలనలో విద్యార్థులకు ఇచ్చిన ఒక హామీ కూడా ఎందుకు అమలు చేయలేదని, విద్యార్థినిలకు ఎలక్ట్రిక్ స్కూటీలు, విద్యార్థి ఇంటింటికి ఉచిత ఇంటర్నెట్, 5 లక్షల విద్య భరోసా కార్డు, మండలానికి ఇంటర్నేషనల్ పాఠశాల, యూనివర్సిటీ విద్యార్థులకు స్కాలర్షిప్ లు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఏకకాలంలో విడుదల చేస్తామన్న హామీలు ఎందుకు అమలు చేయలేదని, రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్న గురుకులాలు సంక్షేమా హాస్టళ్లు సమస్యలకు నిలయంగా మారి విద్యార్థులు అనారోగ్య బారిన పడుతున్న ప్రభుత్వంలో చలనం లేదని, రేవంత్ రెడ్డికి అందాల పోటీలకు , మెస్సితో ఫుట్ బాల్ ఆటకు నిధులు, ఆటపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల సంక్షేమంపై విద్యార్థి చదువులకు నిధుల కేటాయింపు పై లేదని,రాష్ట్రంలో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించి విద్య శాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని,ప్రభుత్వం వెంటనే ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేనిపక్షంలో మంత్రులను ఎమ్మెల్యేలను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని మణికంఠ రెడ్డి హెచ్చరించారు.ఈ మహాసభలో మాజీ విద్యార్థి నాయకుడు జిల్లా ఏఐఎస్ఎఫ్ నిర్మాణ బాధ్యుడు మంద సుదర్శన్ ,ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కడారీ రాములు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కందె విజేత,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి కుర్ర రాకేష్,మంద అనిల్, జిల్లా ఆఫీస్ బేరర్స్ పెండల అధిత్య, ముద్రకోల శశి కుమార్, బండారి చందు,బండి ప్రణయ్, వంశీ, శ్రీహరి, శివసాయి విద్యార్థులు పాల్గొన్నారు.

# రుద్రంగి చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

**మేకార్తి దినపత్రిక, , డిసెంబర్ 9, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**







రుద్రంగి పోలీస్టేషన్ నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే పరిశీలించారు.అనంతరం సర్పంచ్ ఎన్నికల సందర్భంగా రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలోని మానాల ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ మహేష్ బి గితే పరిశీలించారు. వాహన తనిఖీలు చేసిన నమోదు రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. చెక్ పోస్ట్ వద్ద తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించడంతో పాటు, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరిస్తూ ఎన్నికలకు సహకరించాలని కోరారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. పోలీసు సిబ్బంది ఎస్పీ వెంట ఉన్నారు.

# పంచాయితీ ఎలక్షన్ లో డ్యూటీ పడ్డ ఉద్యోగ-ఉపాధ్యాయులకు రెండు రోజులు సెలవులు మంజూరు చేయాలి

**- ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్,టిజిటిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు.**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 09 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ (టిజి.టిటిఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెలలో నిర్వహిస్తున్న పంచాయితీ ఎలక్షన్ లు మూడు విడతలలలో జరుగుతుందని చెప్పారు.ఈ మూడు విడతలలో ఎలక్షన్ డ్యూటీ పడ్డ ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉందని అన్నారు.మొదటి విడత ఎలక్షన్ 10,11 తేదీలలో ఎలక్షన్ డ్యూటీ చేసి వెంటనే 12 తారీకున పాఠశాల విధులకు హాజరై తిరిగి రెండో విడత ఎలక్షన్ డ్యూటీ 13,14 తేదీలలో చేసి మరునాడు 15 తారీఖున పాఠశాల విధులకు హాజరై వెంటనే మూడో విడత ఎలక్షన్ డ్యూటీ 16,17 తేదీలలో పాల్గొనడం అంటే విరామం లేకుండా నిర్విరామంగా డ్యూటీ చేస్తున్నారని అన్నారు.కంటిన్యూ గా త్రీ ఫేజ్ ఎలక్షన్ అది కూడా రోజు విడిచి రోజు ఉండడం వలన ఎలక్షన్ డ్యూటీ చేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి లోనయ్యి



అలసిపోయే అవకాశం ఉందని అన్నారు.ఎలక్షన్ డ్యూటీ చేస్తున్న ఉద్యోగ ఉపాద్యాయులు 12,15 తేదీలలో మళ్లీ పాఠశాల విధులకు హాజరవ్వడమంటే ఆరోగ్య సమస్యలు కొని తెచ్చుకోవడమేనని అన్నారు.ఎలక్షన్ డ్యూటీ అంటేనే ఒత్తిడితో కూడుకుందని అందులో మూడు ఫేజ్ లలో డ్యూటీ పడ్డ వారి పరిస్థితి వర్ణనాతీతం అని అన్నారు.మూడు ఫేజ్ లలో ఎలక్షన్ డ్యూటీ పడ్డ ఉద్యోగ ఉపాధ్యాయులకు రెండు రోజులు అనగా 12,15 తారీకులలో సెలవు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ (టిజిటిటిఎఫ్)రాష్ట్ర శాఖ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామని ఈ డిమాండ్ న్యాయమైన డిమాండ్ అని చెప్పుకొచ్చారు.

# మొదటి ఫేజ్ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఇబ్బందులు తలెత్తవద్దు

**- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**
**- ఎన్నికల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**
**- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, ఎన్నికల పరిశీలకులు**

మేకార్తి దినపత్రిక , డిసెంబర్ - 09 సిరిసిల్ల: జిల్లా ప్రతినిధి

మొదటి ఫేజ్ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు.

మొదటి ఫేజ్ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, అబ్జర్వర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా ఎన్నికల వ్యయ, సాధారణ పరిశీలకులు రాజ్ కుమార్, రవి కుమార్ తో కలిసి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, జిల్లాల వారిగా మొదటి ఫేజ్ లో భాగంగా సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలు, ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల వివరాలను ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సామగ్రి పంపిణీ కొరకు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల సామగ్రి పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించాలని అన్నారు. ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీగా పూర్తిచేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, రెండు వందల మీటర్ల పరిధిలో అనధికార వ్యక్తులు ఉండకుండా చూడాలన్నారు. ఉప సర్పంచ్ ఎన్నికలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తిచేయాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో ఐదు



మండలాల్లో 76 గ్రామ పంచాయతీ స్థానాలు, 521 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. సూక్ష్మ పరిశీలకులు, పిఓ, ఓపిఓ, ఇతర అధికారులను అవసరానికి అదనంగా నియమించుకోవడంతో పాటు, వారికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించామని వివరించారు. సరిపడినంత పోలింగ్ సామగ్రి అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ఎన్నికల సామగ్రి పంపిణీకి పటిష్ట ఏర్పాట్లు చేశామని తెలిపారు. జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, పకడ్బందిగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గ్రామ పంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు రవి కుమార్ మాట్లాడుతూ, మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు. ఇప్పటికే దాదాపు ఓటరు స్లిప్ ల పంపిణీని పూర్తి చేశామని అన్నారు.జిల్లా మహేష్ బి గీతే మాట్లాడుతూ, మొదటి దశ గ్రామ పంచాయితీ ఎన్నికలకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, జడ్పీ డిప్యూటీ సీఈఓ గీత, నోడల్ అధికారులు శేషాద్రి, లక్ష్మీరాజం, డీపీఓ షరీఫుద్దిన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్

**- రెండేళ్ల పాలనలో విద్యార్థుల హామీల అమలు ఒక్కటేది?**
**- మెస్సీ తో ఆట కాదు హాస్టళ్లు సందర్శన చేయు సీఎం**
**- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి**
**- ఘనంగా ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా 4వ మహాసభలు,పట్టణంలో విద్యార్థి ప్రదర్శన ర్యాలీ**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 09 సిరిసిల్ల జిల్లా: ప్రతినిధి




భారతదేశానికి స్వాతంత్ర్యం కావాలని ఏర్పడి విద్యార్థులను చైతన్యం చేసి పోరాడిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని, దేశంలో 90 సంవత్సరాలుగా విద్యార్థుల సమస్యల కోసం పోరాటాలు నిర్వహిస్తున్న చరిత్ర ఏఐఎస్ఎఫ్ కు ఉందని. మోడీ ప్రభుత్వం మతం పేరుతో రాజకీయం చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని, రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనలో విద్యార్థులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయలేదని, అందాల పోటీలకు ఉన్న నిధులు ,మెస్సీ తో ఫుట్ బాల్ ఆటపై ఉన్న శ్రద్ధ ,వాటికి ఉన్న నిధులు విద్యార్థులకు ఎందుకు లేవని,రేవంత్ రెడ్డి మెస్సీ తో ఫుట్ బాల్ ఆట కాదు విద్యార్థుల హాస్టళ్లను సందర్శించి నిధులు కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈరోజు ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా 4వ మహాసభ సందర్భంగా పట్టణంలో బస్టాండ్ చౌరస్తా నుండి వస్త్ర వ్యాపార సంఘం భవన్ వరకు విద్యార్థి ప్రదర్శన ర్యాలీ నిర్వహించి అనంతరం ఏఐఎస్ఎఫ్ జెండాను జిల్లా అధ్యక్షుడు రాకేష్ ఆవిష్కరించారు సంఘం భవనంలో జిల్లా మహాసభ కుర్ర రాకేష్ అధ్యక్షతన జరిగింది ఈ మహాసభకు రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల పాలనలో విద్యార్థులను విస్మరించిందని దేశంలో విద్య ప్రవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయికరణ చేయడానికి కుట్ర చేస్తుందని నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యారంగ మొత్తం నిర్వీర్యం చేస్తున్నారని, పాఠ్యాంశాల్లో మతపరమైన అంశాలను చేస్తూ చరిత్రను తొలగించే ప్రయత్నం చేయడాన్నీ విద్యార్థులు తిప్పి కొట్టాలని, కరీంనగర్ ఎంపీ కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలంగాణ విభజన హామీల ప్రకారం తెలంగాణకి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కి రావలసిన కేటాయింపులను తీసుకురావడంలో విఫలం చెందారని, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చి రెండేళ్ల పాలన ప్రజా విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తూన్నారని, రెండేళ్ల పాలనలో విద్యార్థులకు ఇచ్చిన ఒక హామీ కూడా ఎందుకు అమలు చేయలేదని, విద్యార్థినిలకు ఎలక్ట్రిక్ స్కూటీలు, విద్యార్థి ఇంటింటికి ఉచిత ఇంటర్నెట్, 5 లక్షల విద్య భరోసా కార్డు, మండలానికి ఇంటర్నేషనల్ పాఠశాల, యూనివర్సిటీ విద్యార్థులకు స్కాలర్షిప్ లు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఏకకాలంలో విడుదల చేస్తామన్న హామీలు ఎందుకు అమలు చేయలేదని, రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్న గురుకులాలు సంక్షేమా హాస్టళ్లు సమస్యలకు నిలయంగా మారి విద్యార్థులు అనారోగ్య బారిన పడుతున్న ప్రభుత్వంలో చలనం లేదని, రేవంత్ రెడ్డికి అందాల పోటీలకు , మెస్సితో ఫుట్ బాల్ ఆటకు నిధులు, ఆటపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల సంక్షేమంపై విద్యార్థి చదువులకు నిధుల కేటాయింపు పై లేదని,రాష్ట్రంలో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించి విద్య శాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని,ప్రభుత్వం వెంటనే ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేనిపక్షంలో మంత్రులను ఎమ్మెల్యేలను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని మణికంఠ రెడ్డి హెచ్చరించారు.ఈ మహాసభలో మాజీ విద్యార్థి నాయకుడు జిల్లా ఏఐఎస్ఎఫ్ నిర్మాణ బాధ్యుడు మంద సుదర్శన్ ,ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కడారి రాములు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కండె విజేత,ఏఐఎస్ఎఫ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి కుర్ర రాకేష్,మంద అనిల్, జిల్లా ఆఫీస్ బేరర్స్ పెండల అధిత్య, ముద్రకోల శశి కుమార్, బండారి చందు,బండి ప్రణయ్, వంశీ, శ్రీహరి, శివసాయి విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టుకున్న జిల్లా టాస్కోర్స్ బోయినపల్లి పోలీసులు

**- 1,33,000/- రూపాయల విలువ గల మద్యం, ఒక కార్ సీజ్**
**- ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు**
**- పంచాయతీ ఎన్నికల సందర్భంగా అక్రమ మద్యం, డబ్బు రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవు**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 09 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



ఈసందర్భంగా బోయినపల్లి ఎస్.ఐ రమాకాంత్ మాట్లాడుతూ...స్థంభంపల్లి గ్రామానికి చెందిన సంతోష్ మరియు సుమన్ అనే ఇద్దరు వ్యక్తులు సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో వేములవాడ పట్టణ పరిధిలోని నాంధికామాన్ వద్ద గల వైన్స్ నుండి మద్యం కొనుగోలు చేసి స్థంభంపల్లి గ్రామానికి తరలిస్తున్నారన్న సమాచారం మేరకు జిల్లా టాస్కోర్స్ బృందం మరియు బోయినపల్లి పోలీసులు దాడులు నిర్వహించాగా వారి వద్ద 1,33,000/- రూపాయల 253 లీటర్ల మద్యం లభించింది,ఎన్నికల నియవళి ఉల్లగించిన నేపథ్యంలో అట్టి మద్యం,వారు తరలిస్తున్న కార్( టాటా సీజ్ చేసి వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని బోయినపల్లి ఎస్.ఐ రమాకాంత్ తెలిపారు.సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం, డబ్బు రవాణాకు పాల్పడితే నియమావళి ప్రకారం చర్యలు తప్పవి ఈసందర్భంగా ఎస్.ఐ హెచ్చరించారు.

## రాజన్న హుండీ ఆదాయం రూ 1 కోటి 29 లక్షల 27 వేల 470 ( 1,29,27,470)



మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 9, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి:

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలోని శ్రీ భీమేశ్వరాలయం నందు 14 రోజుల హుండీ ఆదాయం వివరములు ఈ క్రింద తెలియజేయనైనది.హుండీ ఆదాయం రూ. 1 కోటి 29 లక్షల 27 వేల 470 ( 1,29,27,470) బంగారం, వెండి మిశ్రమ బంగారం : 60 గ్రాములు 500 మిల్లి గ్రాములు మిశ్రమ వెండి : 3 కిలోల 800 గ్రాములు హుండీ లెక్కింపులో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీమతి ఎల్. రమాదేవి ఏసీ కార్యాలయ పరిశీలకులు శ్రీ రాజమౌళి , ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.ఎస్పీఎఫ్ మరియు హెూమ్ గార్డ్ సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూశారు మరియు ఆలయ సిబ్బంది తో పాటు శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి వారు హుండీ వెంపకము లో పాల్గొన్నారు.

## ఏసీబీ వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఇంచార్జి కలెక్టర్



మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 09 సిరిసిల్ల జిల్లా టౌన్ రిపోర్టర్

అవినీతి నిరోధక శాఖ వారోత్సవాల సందర్భంగా రూపొందించిన పోస్టర్లను సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఏసీబీ సీఐ పున్నంచందర్, కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి, పర్యవేక్షకులు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో అద్భుతమైన క్రీడాపాలసీ తీసుకొచ్చాం: మంత్రి వాకిటి శ్రీహరి

“క్రీడాకారులూ.. మేమంతా మీపైనే ఆశలు పెట్టుకున్నాం. ఆటనే దైవంగా భావించి ఆడండి. ప్రపంచం మీ వైపు చూస్తోంది” అని తెలంగాణ క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అద్భుతమైన క్రీడా పాలసీ తీసుకువచ్చిందన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ -2047లో ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ ప్యానెల్ డిస్కషన్లో వాకిటి శ్రీహరి, మంత్రి అజారుద్దీన్లతో పాటు, క్రీడాకారులు పీవీ సింధు, గుత్తా జ్వాల, గోపీచంద్, అంబటి రాయుడు, అనిల్ కుంబ్లే పాల్గొన్నారు. క్రీడాకారుల విజయానికి అనేక అంశాలు దోహదం చేస్తాయని పీవీ సింధు అన్నారు. మౌలిక వసతులు, కోచ్లు చాలా కీలకమని చెప్పారు. ప్రతి దశలోనూ క్రీడాకారులకు ప్రోత్సాహం అవసరమన్నారు.

# కనక దుర్గా కాళీ మాతా ఆలయంలో నిర్వహణ కమిటీ అవక తవకలు..

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 09

మియాపూర్ డివిజన్ పరిధిలోని బస్ బాడీ వద్ద గల కనక దుర్గా కాళీ మాతా ఆలయంలో నిర్వహణ కమిటీ సభ్యులు చైర్మన్ లు ఏక చత్రాది పత్యం చేస్తున్న తీరు గర్హనీయం అని ఆలయ కమిటీ సభ్యులు జనరల్ సెక్రటరీ సంతోష్ రెడ్డి, శ్రావణ్ నాయుడు, గోపాల్ లు సోమవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. హెచ్. సి.యూ లో కనక దుర్గ అమ్మ వారి విగ్రహంను తీసుకొని వచ్చి జ్ఞానేంద్ర సరస్వతి , భార్య, మాణిక్ రావు తోడై క్రింది కట్ట చెరువు మియాపూర్ లో స్థలంలో ఈ కనకదుర్గ ఆలయాన్ని స్థాపించి స్వయంగా సొంత డబ్బులతో ఆలయాన్ని అభివృద్ధి చేసారు, 2015 లో మాతాజీ మరణించడంతో డాక్టర్ 2019లో ఆలయ కమిటీ రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. ఇప్పుడు కనకదుర్గ ఆలయంలో రాచమల్ల కృష్ణ గౌడ్ ,ఏకాంత గౌడ్, మేం పాత వారమని లోకల్ వాళ్ళమని సందీప్ పూజారి నీ పూజలు చేయకుండా పూజారి పై అక్రమకేసులు పెట్టించి ఆ పూజారిని పూజలు చేయనీయకుండా స్టే తెచ్చి పూజలు చేయనీయకుండా బయటికి వెళ్ళగొట్టి వేరే పూజారి నియమించి అక్కడికి వచ్చిన భక్తుల దగ్గర నుంచి విరాళాలను వారే తీసుకుంటూ ఆలయానికి వచ్చిన భక్తులు ఇచ్చిన బియ్యాన్ని కూడా బయట అమ్ముతున్నారని భక్తులు డొనేట్ చేసిన వస్తువులకు కూడా వారి పేరున శిలాఫలకాల వేయించుకున్నారు అని తెలిపారు. ఆలయం లో సందీప్ పూజారి పై అక్రమకేసులు పెట్టి వెళ్లగొట్టేసి అమ్మ వారి నగలను, అబరణాలను అమ్మవారి బంగారు పుస్తెల తాడు, కాళ్ళ పట్టీలు మాయం చేసారు అని ఆరోపించారు. సందీప్ పంతులు ఉన్నప్పుడు ఉన్న అమ్మ వారి నగలు ఇప్పుడు లేవు ఏమైంది అని



అడుగుతే లేవు అని సమాధానం చెపుతున్నరు మొత్తం 25 లక్షల రూపాయల స్కాం జరిగింది అని, ఆలయానికి మాత్రం ఏమీ అభివృద్ధి చేసింది లేదు ఇప్పుడు ఆలయం నిర్వహణలో , అక్రమాలు,అవకతవకలు జరుగుతున్నాయని ఆలయ విరాళాలు, జమ ఖర్చులు, ప్రతీ నెల ఒక కమిటీ సర్వ సభ్య సమావేశం ను కూడా నిర్వహించకుండా పైగా ఎవరికి వారే కమిటీ సభ్యుల మైన మాకు సమాచారం లేకుండా కమిటీ సభ్యుల నియామకం పేరుతో దౌర్జన్యం గా మా పై తప్పుడు కేసులు పెట్టి రాజకీయ అండతో భయ భ్రాంతులకు గురి చేస్తూ విపరీతమైన ఒత్తిడి చేస్తున్నారని, ఆలయ అర్చకులు సందీప్ మాట్లాడుతూ ఆలయంలో అమ్మ వారికి సాంప్రదాయ పూజలు నిర్వహిస్తారు కానీ మా పై క్షుద్ర పూజలు చేస్తున్నాము అని దుష్ప్రచారం చేస్తూ వస్తున్నారని వారి చర్యల తో మాకు ప్రాణహాని ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 కార్యక్రమం రాష్ట్ర అభివృద్ధి దిశగా మరో అడుగు.....డా .సత్యం శ్రీరంగం






మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 09

“ గ్లోబల్ స్థాయిలో తెలంగాణ రాష్టాన్ని హైదరాబాద్ నగరాన్ని నిలిపిన ఘనత ముఖ్యమంత్రి కి దక్కుతుంది – టీపీసీసీ అధికార ప్రతినిధి, నేరేడ్కో తెలంగాణ ఉపాధ్యక్షులు డా .సత్యం శ్రీరంగం “ “ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 కార్యక్రమం రాష్ట్ర అభివృద్ధి దిశగా మరో చారిత్రాత్మక అడుగుగా నిలిచింది – టీపీసీసీ అధికార ప్రతినిధి, నేరేడ్కో తెలంగాణ ఉపాధ్యక్షులు డా .సత్యం శ్రీరంగం “ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 కార్యక్రమం రాష్ట్ర అభివృద్ధి దిశగా మరో చారిత్రాత్మక అడుగుగా నిలిచింది. తెలంగాణ రైసింగ్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్లోబల్ సమ్మిట్ ప్రారంభించారు. ఈ సమ్మిట్‌కు మొత్తం 44 దేశాల నుండి 154 మంది అంతర్జాతీయ ప్రతినిధులు హాజరవడంతో తెలంగాణ గ్లోబల్ స్థాయిలో మరింత గుర్తింపు పొందుతోంది. ఈ సందర్భంగా వ్యాపారవేత్త డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ “ ఈ మహత్తర అంతర్జాతీయ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం దక్కడం నాకు గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు అత్యంత శ్రద్ధగా, అత్యున్నత స్థాయి ప్రమాణాలతో నిర్వహించబడటం ప్రశంసనీయం. ఈ సమ్మిట్ తెలంగాణ భవిష్యత్ ప్రగతికి ఓ శక్తివంతమైన వేదికగా నిలుస్తుంది ” అని తెలిపారు. ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్‌లో జరుగుతున్న ఈ సమ్మిట్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇన్నోవేటర్లు, పెట్టుబడిదారులు, విధాన నిర్ణేతలు మరియు వ్యాపారవేత్తలను ఒకే వేదికపైకి తీసుకువస్తోంది అన్నారు. రాష్ట్రం ప్రకటించిన “ తెలంగాణ రైజింగ్ విజన్ 2047 ” లక్ష్యాలను సాకారం చేయడానికి ఈ కార్యక్రమం కీలకమైన పాత్ర పోషించనుందని, ఈ సమ్మిట్ కు పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులతో పాటు సినీ ప్రముఖులు, వివిధ సంస్థల ప్రతినిధులు, తెలంగాణ నేరేడ్కో అధ్యక్షులు మేక విజయ్ సాయి, శ్రీధర్ రెడ్డి, చలపతి రావు, డా.సత్యం శ్రీరంగం, సునీల్ చంద్రారెడ్డి, కృష్ణ రెడ్డి, మోడీ బిల్డర్ అశోక్, తెలంగాణ నేరేడ్కో ఎగ్జిక్యూటివ్ కమిటీ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీగిరిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పొట్ట శ్యామల రాజు గెలిపించండి

**– మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 09

గ్రామ అభివృద్ధి ప్రజాసేవ లక్ష్యంగా మీ ముందుకు వచ్చాను ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారం చేస్తానని శ్యామల రాజు అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం శ్రీగిరి పల్లి గ్రామంలో ఈరోజు పొట్ట శ్యామల రాజు ఇంటింటా ప్రచార కార్యక్రమంలో చేపట్టారు. ప్రచారంలో భాగంగా సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ ఫామ్ హౌస్ కి పరిమితమై గజ్వేల్ అభివృద్ధిని పట్టించుకోని గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ మనకు అవసరమా అని మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. శ్రీగిరి పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ఎమ్మెల్యేగా పోటీ చేసి



ఓడిపోయిన కూడా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీరుస్తున్నానని తెలిపారు. గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలిచి ప్రతిపక్ష హోదాలో ఉండి కూడా కేసీఆర్ ఫామ్ హౌస్ నుండి బయటకు రాకుండా గజ్వేల్ ప్రాంత ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఉంటున్నాడని ఇటువంటి ఎమ్మెల్యే మనకు అవసరమా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు గ్రామ సర్పంచులు గా ఎన్నికైతే రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు తెచ్చి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. శ్రీగిరిపల్లి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పొట్ట శ్యామల రాజును భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ సీనియర్ నాయకులు సిమ్మిరెడ్డి కుమార్ నరసింహులు, వెంకట్ కృష్ణ, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం సర్పంచ్ అభ్యర్థి మైసని కళ్యాణి ప్రశాంత్ గారిని గెలిపించండి

**– గ్రామ అభివృద్ధి కోసం ఉంగరం గుర్తు ఓటెయ్యండి**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 09



గజ్వేల్ మండలంలోని బయ్యారం గ్రామపంచాయతీ అభ్యర్థి మైసని కళ్యాణి ప్రశాంతు ను ఉంగరం గుర్తుకు ఓటు వేసి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మైసనీ కళ్యాణి గ్రామ అభివృద్ధి కోసం పాటు పడతానని అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి పనులు చూసి ఓటేయాలని అలాగే బయ్యారం గ్రామపంచాయతీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మైసని కళ్యాణి ప్రశాంత ను అధిక మెజారిటీ గెలిపించాలని కోరారు.

# మొదటి విడత ఎన్నికలకు సర్వం సిద్ధం

**– నేడు 5 గంటలకు ప్రచారం ముగింపు**

**– గజ్వేల్ నియోజకవర్గంలో అన్ని మండలాలు పర్యటించిన జిల్లా కలెక్టర్ హైమావతి**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 09





గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఓటింగ్ ఈనెల 11వ తేదీన ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు నిర్వహించనున్నందున ఎన్నికల నిబంధనల మేరకు మొదటి విడత ఎన్నికలు జరగనున్న గజ్వేల్, మర్కుక్, ములుగు, జగదేవపూర్, వర్గల్, రాయపోల్, దౌలతాబాద్ మండలాలలోని గ్రామాలలో నేడు 9 వ తేదీన సాయంత్రం 5:00 గంటల వరకు మాత్రమే ఎన్నికల ప్రచారానికి అనుమతి ఉన్నదని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కే.హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత మండలాల పరిధిలోని గ్రామాలలో నేడు 9 వ తేదీన సాయంత్రం 5:00 గంటల తర్వాత ఎలాంటి ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎన్నికల నిబంధనలను అనుసరించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అలాగే ఎన్నికల నిబంధనల మేరకు మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న జిల్లాలోని 7 మండలాల గ్రామాల పరిధిలోగల మద్యం దుకాణాలను కూడా 9వ తేదీ సాయంత్రం 5:00 గంటల నుండి 11 వ తేదీన ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తయ్య వరకు మూసివేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో ఆదేశించారు.

# గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**– ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి**

**– సర్పంచ్ అభ్యర్థి టెంకంపేట ఎల్లమ్మ రాములు**



మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 09

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం గొల్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా టెంకంపేట ఎల్లమ్మ రాములు సోమవారం నాడు గొల్లపల్లి, ఉదయపూర్ గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి టెంకంపేట ఎల్లమ్మ రాములు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఉంగరం గుర్తు పై ఓటు వేయాలని, గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని, నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యల పట్ల అనుభవం, పనిచేసే తత్వం, సమాజసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. గొల్లపల్లి, ఉదయపూర్ గ్రామ సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే గ్రామంలో ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేస్తానని, గ్రామానికి ప్రభుత్వం నుండి వచ్చే నిధులు గ్రామస్తుల సమక్షంలో చర్చించి ఏ పనులకు కేటాయించాలో నిర్ణయం తీసుకుంటానని గ్రామ ప్రజలకు హామీ ఇస్తున్నానని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. గొల్లపల్లి, ఉదయపూర్ గ్రామస్తులు అందరూ ముఖ్యంగా యువత మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తు పై వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు.

# గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**- సర్పంచి అభ్యర్థి బ్యాగరి యాదగిరి**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 09



సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం లోని ముచ్చర్ల గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి సోమవారం నాడు గత ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి అన్ని విధాల అభివృద్ధి చేశామన్నారు.మరొక సారి అవకాశం ఇస్తే గ్రామాన్ని ఇంకా ఎక్కువగా అభివృద్ధి చేసి చూపిస్తా నని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కాబట్టి గ్రామానికి అవసరమైన నిధులు మంజూరు చేయించి గ్రామాభివృద్ధికి కృషి చేస్తామన్నారు.తనను మరొక సారి గెలిపిస్తే గ్రామంలో అంతర్గత రోడ్లు, డ్రైనేజ్, వీధి దీపాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు.అదేవిధంగా 6నెలలకు ఒక సారి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సర్పంచి అభ్యర్థి బ్యాగరి యాదగిరి తెలిపారు.గ్రామాలలో పెన్షన్ రానివారికి పెన్షన్ ఇప్పించడం లాంటి అంశాలపై దృష్టి సారిస్తా అన్నారు.కావున ముచ్చర్ల గ్రామ ప్రజలు,విద్యావంతులు,యువకులు బ్యాటు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

# మా ఇంటి ఓటు అమ్మబడదు అంబేద్కర్ ఆశయాన్ని ప్రతిబింబించిన యువకుడి వినూత్న నిరసన

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 09

ఎన్నికల పర్వం నడుస్తున్న వేళ, ఓటు హక్కు విక్రయంపై విస్తృత చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఓ యువకుడు వినూత్న నిరసనతో ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ఓటు విలువను, రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ ఆశయాన్ని చాటిచెబుతూ ఇంటి గేటుకే ప్రత్యేకంగా ఫ్లెక్సీ ఏర్పాటు చేసి స్ఫూర్తిగా నిలిచాడు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం, తిరుమలకుంట గ్రామానికి చెందిన గడ్డం పుల్లారావు - లక్ష్మి దంపతుల తనయుడు గడ్డం సతీష్ గౌడ్ ఈ వినూత్న నిరసనను చేపట్టారు. సాధారణంగా ప్రజలు తమ ఇంటి గేట్లపై శుభకార్యాల వివరాలు, దుకాణం బోర్డులు పెట్టడం చూస్తుంటాం. కానీ సతీష్ గౌడ్ ఏకంగా తమ ఇంటి ప్రధాన గేటుకు మా ఇంటి ఓటు అమ్మబడదు అనే సందేశంతో కూడిన ఫ్లెక్సీ బోర్డును ఏర్పాటు చేశారు.

## అంబేద్కర్ ఆశయమే లక్ష్యం

ఈ ఫ్లెక్సీలో కేవలం నిరసన సందేశం మాత్రమే కాకుండా, డా.బి.ఆర్. అంబేద్కర్ ఆశయాన్ని ప్రతిబింబిస్తూ, ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలిపే స్పష్టమైన సందేశాన్ని కూడా ముద్రించారు. ఓటు హక్కు ద్వారానే మనం పాలకులమవుతాము. దానిని తెలివిగా ఉపయోగించాలి. ఓటు అమ్ముకుంటే, మన భవిష్యత్తును మనమే నాశనం చేసుకున్నట్లు అవుతుంది. మంచి నాయకుడిని ఎంచుకోవాల్సిన బాధ్యత మన అందరిది

## ప్రజలకు స్పష్టమైన సందేశం

ప్రతి ఓటరు తమ ఓటు హక్కును విలువైనదిగా భావించి, స్వార్థ ప్రయోజనాల కోసం దాన్ని అమ్ముకోవడాన్ని నివారించాలనేదే తన ముఖ్య ఉద్దేశమని సతీష్ గౌడ్ తెలియజేశారు. ఒక్క ఓటు అమ్మకానికి దారితీసినా, అది మొత్తం సమాజ భవిష్యత్తుకు నష్టమని ఆయన ప్రజలకు స్పష్టంగా చెప్పదలచుకున్నారు.తాజాగా ఈ వినూత్న సంఘటన తిరుమలకుంట గ్రామంలోనే కాక, పరిసర ప్రాంతాల్లోనూ మంచి స్పందన తెస్తోంది. సతీష్ గౌడ్ యొక్క ఈ ఆలోచనను పలువురు ప్రశంసిస్తున్నారు.




# కేశవరం గ్రామం సంగీత్ ఫంక్షన్ హాల్ లో అయ్యప్ప 18 వ మహా పడిపూజ

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 09



ఉప్పెన జగదీశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా 18 వ పడిపూజ వారి కుటుంబ సభ్యులతో మరియు బంధువులతో అయ్యప్ప స్వామి భక్తులందరినీ చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుంచి అయ్యప్ప స్వామి ఆహ్వానించి ఘనంగా పెద్ద ఎత్తున అయ్యప్ప పూజ నిర్వహించడం జరిగింది అయ్యప్ప పూజలో సంతోషముగా పూజా కార్యక్రమం అయ్యప్ప స్వామి అభిషేకం కన్నుల పండుగగా సంతోషంగా జరుపుకున్నారు తన సంతోషం భక్తులందరి తో ఇంత మంచి కార్యక్రమం జరుపుకున్నాను అయ్యప్ప మహా పడిపూజ జరుపుకోవడం నా జన్మ ధన్యమైందని సంతోషంగా ఉందని చెప్పినారు స్వామి వారి దీవెనలు అందుకున్నా న్నని సంతోషంగా వ్యక్తపరిచారు.

# శ్రీ గిరిపల్లి బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గిర్క కల్పన బాలస్వామి..

**- గ్రామ అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యం ... గిర్కా కల్పనా బాలస్వామి...**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 09



సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం శ్రీ గిరిపల్లి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గిర్క కల్పన బాలస్వామి నిలబడ్డారు. సందర్భంగా కల్పన బాలస్వామి మాట్లాడుతూ నేను బి ఆర్ ఎస్ పార్టీ నుంచీ నిలబడ్డాను నా గుర్తు ఉంగరం గుర్తు గ్రామ ప్రజలందరూ ఉంగరం గుర్తుపై ఓటు ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని, నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. అందరికీ అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యల పట్ల అనుభవం, పనిచేసే తత్వం, సమాజసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. ఈసారి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శవంతమైన గ్రామముగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తున్నానని తెలిపారు. మాకు, మా వార్డ్ మెంబర్ లందరికీ మీ అమూల్యమైన ఓటు వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు. అనంతరం శ్రీ గిరిపల్లి మాజీ సర్పంచ్ చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ గిర్కా కల్పన బాలస్వామి మంచి మనిషి అని గ్రామం మీద ప్రేమ ఉన్న వ్యక్తి అని, చిన్న, పెద్ద అని తేడా లేకుండా అందర్నీ కలుపుకొని పోయే వ్యకి అని అన్నారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై స్పందించే నాయకుడని, గ్రామ అభివృద్ధికి పాటుపడే వ్యక్తి, సమాజం పట్ల, ప్రజల పట్ల అవగాహన, అనుభవం ఉన్న వ్యక్తి అని, అతనిని గ్రామ ప్రజలందరూ భారీ మెజారిటీతో గెలిపించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ అభ్యర్థులు, శ్రీ గిరిపల్లి గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# పనిచేసే అభ్యర్థికి పట్టం కట్టండి

**- సిపిఐ పార్టీ ఇన్చార్జి శివలింగ కృష్ణ**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 09



గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ మండలం దౌలాపురం లో సిపిఐ పార్టీ కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కుకునూరు కృష్ణను ఉంగరం గుర్తుపై ఓటేసిభారీ మెజార్టీతో గెలిపించాలని సిపిఐ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం కార్యదర్శి శివలింగ కృష్ణ దౌలాపూర్ గ్రామ ప్రజలను కోరాడు దౌలాపూర్ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలతో సిపిఐ పార్టీ కార్యకర్తలతో కలిసి డోర్ టు డోర్ ప్రచారం చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు సర్గం రాజేష్ నాయకులు మొట్ట శీను వెంకట చారి జగదేవపూర్ మండలం కార్యదర్శి తందూరి నరసింహారెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు మహిళలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# బిజెపి బలపరిచిన అభ్యర్థి రామరాజు

**- సంగారెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రాజా మల్లారెడ్డి**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 09

హత్నూర మండల పరిధిలోని చందాపూర్ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రాజ మల్లారెడ్డి అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తూ గ్రామస్తులకు దగ్గరయ్యారు. జిల్లాలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి రామరాజును గెలిపించవలసిందిగా గ్రామస్తులను కోరారు. అయితే ఆయన గతంలో గ్రామానికి అనేక రకాల సేవలు అందించారు. పాఠశాల పిల్లలకు ఉచిత బ్యాగు, పుస్తకాల పంపిణీ, చెరువుకట్టకు ఇరువైపులా ఉన్న ముళ్లపదలను తొలగించారు. స్వాతంత్ర దినోత్సవం రోజు పిల్లలకు క్రీడలను ఆడించి బహుమతులను అందించారు. చందాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గ్రామంలోని యువత, మహిళలకు స్థానిక పరిశ్రమలలో ఉద్యోగలు ఇప్పించారు. గ్రామంలోని విద్యార్థులకు పాఠశాలకు వెళ్లేందుకు ఆటోను ఏర్పాటు చేశారు. గ్రామంలో ఎవరైనా ఆడపడుచుల పెళ్లి జరిగితే వారికి ఉచిత పుస్తెమెట్టలు ఇవ్వడం జరిగింది. గ్రామంలో ఎవరికైనా ఆరోగ్యరీత్యా సమస్యలు ఎదురైతే వారికి ఆర్థికంగా ఆదుకున్నారు. అందుకనే రాజు మల్ల రెడ్డి తను చేసిన సేవలను గుర్తించి గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరగాలంటే బిజెపి బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని ఆయన పత్రికాముకంగా గ్రామ ప్రజలకు తెలిపారు.




# అభివృద్ధి కోసం కత్తెర గుర్తుకు ఓటెయ్యండి

**- ముంద్రాతి లక్ష్మీ కొండయ్యను భారీ మెజారిటీతో గెలిపించండి**
**- గ్రామ అభివృద్ధి కోసం నిస్వార్థంగా సేవ చేస్తా**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 09



గజ్వేల్ మండలంలోని కొడకండ్ల గ్రామంలో గ్రామ అభివృద్ధి కోసం కత్తెర గుర్తుకు ఓటు వేసి ముంద్రాతి లక్ష్మి కొండయ్యను గెలిపించాలని అన్నారు. గ్రామం అభివృద్ధి జరగాలంటే రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అన్ని గ్రామాలకు అభివృద్ధి కోసం నిధులు సమకూర్చుందని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ముంద్రాతి లక్ష్మీ కొండయ్యను కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మదాడి మహేందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, వెంకన్న రెడ్డి మాజీ ఎం పి టి సి అంజయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడకండ్ల నర్సింలు, మ్యకల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అందించే పథకాలే అభ్యర్థుల విజయానికి పునాదులు : ఎమ్మెల్యే జారే

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 09

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో ఈ నెల 14వ తేదీన జరగనున్న స్థానిక ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయాన్ని లక్ష్యంగా పెట్టుకుని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మండల వ్యాప్తంగా వివిధ గ్రామపంచాయతీలను సందర్శించారు. ప్రతి గ్రామంలో జరిగిన ప్రత్యేక సమావేశాలలో ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు ఎన్నికలలో విజయం కోసం అనుసరించాల్సిన ముఖ్యమైన వ్యూహాలను వివరించారు. గ్రామీణాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, రెండు లక్షల రైతు రుణమాఫీ, ఇందిరమ్మ



ఇండ్లు, 200 యూనిట్ల గృహ వినియోగ ఉచిత విద్యుత్, వ్యవసాయ ఉచిత విద్యుత్, మహిళలకు ఫ్రీ బస్ సర్వీస్, సెంటర్ లైటింగ్ వ్యవస్థ, సీసీ రోడ్లు, సిసి డ్రైనేజీలు, బిటి రహదారులు, పంట పొలాలకు గ్రావెల్ రోడ్లు, నియోజకవర్గ వ్యాప్తంగా హైమాస్ట్ లైటింగ్ వ్యవస్థ, విద్యా ప్రమాణాల మెరుగుదలకు మౌలిక వసతుల కల్పన, సన్న బియ్యం, ఆరోగ్యశ్రీ 5 లక్షల నుంచి 10 లక్షల కు పెంపు, వైద్యరంగంపై ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం ఉచిత వైద్యం, చెరువుల పునరుద్ధరణ వంటి సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రతి ఇంటికి చేరేలా కార్యకర్తలు తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ అందించే పథకాలను అభ్యర్థులు విజయానికి పునాదులుగా మార్చుకోవాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆ రెండు కోణాల వెనుక కథేంటి?

హరీశ్‌కల్యాణ్ హీరోగా రూపొందుతున్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'దాషమకాన్'. ప్రీతి ముకుందన్ కథానాయిక. వనీత్ వరప్రసాద్ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న ఈ సినిమా టైటిల్ ప్రోమోను మేకర్స్ విడుదల చేశారు. హీరోను చంపేందుకు వెంబడిస్తున్న హంతకులు% వారి ఆట కట్టించిన హీరోను ఈ ప్రోమోలో చూడొచ్చు. హీరో పాత్ర ఇందులో భిన్నంగా ఉంటుందని, రెండు కోణాల్లో పాత్ర సాగుతుందని, ఆ షేడ్స్ వెనకున్న కథ ఆసక్తికరంగా ఉంటుందని మేకర్స్ చెప్పారు. తెలుగు, తమిళ భాషల్లో రూపొందుతున్న ఈ చిత్రంలో సత్యరాజ్, సునీల్ కీలక పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: కార్తీక్ అశోకన్, సంగీతం: బ్రిట్టో మైకేల్.

# మొదలైన స్పిరిట్



పానిండియా నంబర్‌వన్ స్టార్ ప్రభాస్, సందీప్‌రెడ్డి వంగా కాంబినేషన్‌లో రూపొందనున్న 'స్పిరిట్' సినిమా ఎప్పుడెప్పుడు సెట్స్‌కి వెళుతుందా?! అని అభిమానులంతా ఇన్నాళ్లూ ఆసక్తిగా ఎదురుచూశారు. ఎట్టకేలకు వారి ఎదురు చూపులు ఫలించాయి. 'స్పిరిట్' సినిమా ప్రారంభోత్సవాన్ని ఆదివారం లాంఛనంగా నిర్వహించారు. అగ్ర హీరో చిరంజీవి ప్రత్యేక అతిథిగా హాజరై క్లాప్ కొట్టడంతో ఈ సినిమా తొలి షెడ్యూల్ మొదలైంది. పాన్ వరల్డ్ యాక్షన్ థ్రిల్లర్‌గా భారీ స్థాయిలో సందీప్‌రెడ్డి వంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నారని, హాలీవుడ్ స్థాయి కథ, కథనాలతో, భారీ యాక్షన్ సన్నివేశాలతో అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా అవుతుందని మేకర్స్ చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా తొమ్మిది భాషల్లో పాన్ వరల్డ్ సినిమాగా తెరకెక్కనున్న ఈ చిత్రంలో 'యానిమల్'ఫేం త్రిప్తి డిమ్రీ కథానాయిక. వివేక్ ఒబెరాయ్, ప్రకాశ్‌రాజ్, సీనియర్ నటి కాంచన కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని టి.సిరీస్ ఫిల్మ్స్, భద్రకాళి పిక్చర్స్ పతాకాలపై భూషణ్‌కుమార్, ప్రణయ్‌రెడ్డి వంగా, క్రిషన్ కుమార్ నిర్మిస్తున్నారు. రెబల్ సాబ్.. రొమాంటిక్ రెబల్ సాబ్.. ఇదిలావుంటే.. సంక్రాంతికి రాబోతున్న ప్రభాస్ 'ది రాజాసాబ్' సినిమాకు సంబంధించిన తొలి గీతాన్ని ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో మేకర్స్ విడుదల చేశారు. 'రెబల్ సాబ్.. రెబల్ సాబ్.. రొమాంటిక్ రెబల్ సాబ్..' అంటూ సాగే ఈ పాట పక్కా మాస్ తరహాలో సాగింది. చాలారోజుల తర్వాత వింటేజ్ ప్రభాస్ ఈ పాటలో కనిపించాడని అభిమానులు సంబరపడిపోతున్నారు. ప్రభాస్ అభిమానులు పండగ చేసుకునేలా అదిరిపోయే బీట్‌తో తమన్ ఈ పాటను స్వరపరిచారు. పండక్కి మీరంతా కాలర్ ఎగరేసుకునేలా సినిమా వచ్చిందని, ప్రభాస్‌ని డైరెక్ట్ చేయడంతో తాను టాప్ డైరెక్టర్‌ని అయ్యానని, 12ఏండ్ల తర్వాత ప్రభాస్ ఇలాంటి పాటను మీకోసం చేశారని అభిమానుల్ని ఉద్దేశించి దర్శకుడు మారుతి అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నిర్మాత టీజీ విశ్వప్రసాద్, ఎస్‌కేఎన్ కూడా మాట్లాడారు.



# డబ్బు ఒక్కటే ప్రామాణికం కాదు

'సినిమా అనేది ప్రజల సమస్యలను పెంచకూడదు. వినోదాన్ని మాత్రమే పంచాలి.' అంటున్నారు బాలీవుడ్ నటి హ్యూమా ఖురేషి. ఇటీవల ఓ ప్రెస్‌మీట్‌లో ఆమె నేటి సినిమాల గురించి ఆసక్తికరంగా మాట్లాడారు. 'స్క్రిప్ట్ ఎంచుకునే విషయంలో నేను కొన్ని విలువలకు కట్టుబడి ఉంటా. సినిమా ప్రజల్లో ద్వేషాన్ని పెంచేలా ఉండకూడదని భావిస్తాను. కథల ఎంపికల విషయంలో డబ్బు ఒక్కటే ప్రామాణికం కాదు. నా ఎంపికలన్నీ విలువలతో కూడుకున్నవే.' అని తెలిపారామె. గ్యాంగ్స్ ఆఫ్ వాసేపూర్, మహారాణి, హీరా మండి చిత్రాల్లో ప్రయోగాత్మక పాత్రలతో మెప్పించిన హ్యూమా.. రీసెంట్‌గా రిలీజైన 'ఢిల్లీ క్రైమ్' వెబ్‌సిరీస్ సీజన్ 3లో కీలక పాత్ర పోషించింది. ప్రస్తుతం ఆమె నిర్మాతగానూ కొనసాగుతున్నది.

# గోదారి గట్టుపైన స్వరాలు

యువనటుడు సుమంత్ ప్రభాస్ హీరోగా రూపొందుతున్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'గోదారి గట్టుపైన'. నిధి ప్రదీప్ కథానాయిక. జగపతిబాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. సుభాష్ చంద్ర దర్శకుడు. అభినవ్‌రావు నిర్మాత. ప్రస్తుతం సినిమా నిర్మాణ దశలో ఉంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ సినిమాలోని తొలిపాటను మేకర్స్ ఆదివారం విడుదల చేశారు. 'చూడు.. చూడు..' అంటూ సాగే ఈ పాటను దినేష్ కాకర్ల రాయగా, నాగవంశీకృష్ణ స్వరపరిచారు. హరిచరణ్ ఆలపించారు. ప్రేమలో ఉన్న అందమైన, చురుకైన అమ్మాయిని కవితాత్మకంగా వర్ణిస్తూ ఈ పాట సాగింది. సుమంత్ ప్రభాస్ డాన్స్ మూమెంట్స్, నిధి ప్రదీప్ యాటిట్యూడ్ ఈ పాటకు హైలైట్స్. రాజీవ్ కనకాల, లైలా, దేవి ప్రసాద్, సుదర్శన్, తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సాయిసంతోష్, నిర్మాణం: రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్.





# నాగచైతన్య వృషకర్మ

బ్లాక్‌బస్టర్ 'తండేల్' తర్వాత అక్కినేని నాగచైతన్య నటిస్తున్న భారీ చిత్రానికి 'వృషకర్మ' అనే పేరును ఖరారు చేశారు. 'విరూపాక్ష'ఫేం కార్తీక్ దండు దర్శకత్వంలో మైథలాజికల్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని బీవీఎస్ఎన్ ప్రసాద్‌తో కలిసి అగ్ర దర్శకుడు సుకుమార్ నిర్మిస్తున్నారు. ఆదివారం నాగచైతన్య పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సినిమా టైటిల్‌ను, ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. సూపర్‌స్టార్ మహేశ్‌బాబు తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ఈ టైటిల్‌నీ, ఫస్ట్‌లుక్‌ను లాంచ్ చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. చేత రాడ్‌ని పట్టుకొని ఉద్రేకంగా కనిపిస్తున్న నాగచైతన్యను ఈ పోస్టర్‌లో చూడొచ్చు. ఆయన చుట్టూ ఆవరించి ఉన్న దుమ్ము, పొగ ఓ పవర్‌ఫుల్ యాక్షన్ వాతావరణాన్ని సూచిస్తున్నది. పోస్టర్‌లో కనిపిస్తున్న పురాతన భవనాలు, ప్రకాశవంతమైన బంగారు కాంతితో కూడిన ఆకాశం సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. చరిత్ర, పౌరాణిక అంశాల మేలుకలయికగా రూపొందుతున్న ఈ చిత్రం అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని మేకర్స్ చెబుతున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో 'లాపతా లేడీస్' ఫేం స్పర్శ్ శ్రీవాస్తవ విలన్‌గా కనిపించనున్నారు. ఈ చిత్రానికి కెమెరా: రాగుల్ డి.హెరియన్, సంగీతం: అజనీష్ బి.లోక్‌నాథ్, సమర్పణ: బాపినీడు, నిర్మాణం: శ్రీవెంకటేశ్వర సినీచిత్ర, సుకుమార్ రైటింగ్స్.



## ధనుష్ అమరకావ్యం

సినిమా నిర్మాణమే ఏడాది పడుతున్న ఈ రోజుల్లో.. ఒక స్టార్ హీరో నటించిన మూడు సినిమాలు ఒకే ఏడాదిలో విడుదలవ్వడం చిన్న విషయం కాదు. కానీ కోలీవుడ్ అగ్ర హీరో ధనుష్ ఈ ఫీట్‌ని సాధించారు. ఈ ఏడాది ఇప్పటికే కుబేర, ఇడ్లీకొట్టు సినిమాలతో ప్రేక్షకుల్ని పలకరించిన ఆయన.. ఈ నెల 28న 'అమరకావ్యం' చిత్రంతో ముచ్చటగా మూడోసారి రాబోతున్నారు. బాలీవుడ్‌లో ధనుష్ నటించిన పానిండియా ప్రేమకథ 'తేరే ఇష్క్ మేన్' తెలుగులో 'అమరకావ్యం'గా రానుంది. కృతి సనన్ కథానాయిక. ఆనంద్ ఎల్. రాయ్ దర్శకుడు. హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. ఏఆర్.రెహమాన్ సంగీత దర్శకుడు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com

రిపోర్టర్లు కావలెను
నమస్తే ఇందూర్
దిన ప్రతికలో తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారిగా విలేకర్లు కావలెను.
స్టాఫ్ రిపోర్టర్లు, నియోజక వర్గల వారిగా
ఆర్సీ ఇంచార్జీలు,
మండలాల వారిగా విలేకర్లు కావలేను.
కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై
అవగాహన తెలుగు భాషపై
ప్రవీణ్యం, అనుభవం కలిగిన అభ్యర్థులు
ఈ క్రింది నెంబర్‌లకు సంప్రదించగలరు.
అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
కొత్తవారికి అవకాశం కలదు.
సంప్రదించాల్సిన ఫోన్
9492234299

TGTEL/25/A1412

# నమస్తే ఇందూర్

తెలుగు దిన పత్రిక NAMASTE INDUR

| తెలంగాణ కామారెడ్డి Telangana kamareddy | సంపుటి:01 Volume:01 | సంచిక: 125 Issue: 125 | మంగళవారం డిసెంబర్ 09 2025 Tuesday December 09 2025 | పేజీలు : 8 page's: 8 | వెల.రూ. 4.00 Rs:4/- |
|---|---|---|---|---|---|

## నిబంధనలు ప్రజలను వేధించడానికి కాదు:

## ఇండిగో సంక్షోభంపై మోదీ




- ఇండిగో సంక్షోభంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. వ్యవస్థలను మెరుగుపర్చేందుకే నిబంధనలని, ప్రజలను వేధించడానికి కాదని ఆయన స్పష్టం చేశారు.
- ఈ విషయాన్ని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఎన్డీయే పక్ష సమావేశంలో మోదీ మాట్లాడారని వెల్లడించారు.
- సామాన్య పౌరుల్ని ఇబ్బందిపెట్టే చట్టం, నిబంధన ఉండకూడదని, చట్టాలు ప్రజలపై భారంగా పరిణమించకూడదని ప్రధాని మోదీ స్పష్టంగా చెప్పారని కేంద్ర మంత్రి తెలిపారు.

2 లో

## ఎన్నికల సంస్కరణలపై మూడు ప్రశ్నలు సంధించిన రాహుల్‌గాంధీ



ఎన్నికల సంస్కరణల పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్‌సభలో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దేశంలోని ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసేందుకే భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్‌ను వాడుకుంటోందన్నారు. సీఈసీని కాపాడేందుకు ఏకంగా చట్టాలనే మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకం ప్రకారమే తప్పు చేసినా శిక్ష అనుభవించకుండా తప్పించుకునే అవకాశాన్ని ఈసీ కి కల్పించారన్నారు. ఓట్ల చోరీకి సంబంధించి తమ వద్ద అనేక ఆధారాలు ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల సంస్కరణలపై కేంద్రానికి మూడు ప్రశ్నలు వేశారు. పేజి 2లో

## ఫ్యూచర్ సిటీలో త్వరలోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ: మంత్రి శ్రీధర్‌బాబు



2 లో

## తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ వచ్చేసింది



2 లో

## భవానీ దీక్షలకు భారీగా ఏర్పాట్లు



- రెండో రోజు పెట్టుబడుల వెల్లువ
- ఫుడ్ ప్రాసెసింగ్ డేటాసెంటర్లు
- ఫార్మా సెక్టార్ క్లీన్ ఎనర్జీ లో భారీ ప్రాజెక్టులు
- సిఎం కార్యాలయం వెల్లడి

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో రెండో రోజు వివిధ కంపెనీల ప్రతినిధులు తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. వారితో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు, ఉద్యోగాలు పెంపునకు వచ్చిన భారీ ప్రాజెక్టులు ఎంతో ఉపయోగపడనున్నాయని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా ఫుడ్ ప్రాసెసింగ్, డేటా సెంటర్లు, ఔషధ రంగం, క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్ వంటి విభాగాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగాలు రానున్నాయి. ఈ మేరకు ముఖ్యమం÷-తరి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఇన్‌ఫ్రాకీడిసి పార్క్‌ు 150 ఎకరాల్లో 1గిగావాట్ సామర్థ్యం గల భారీ డేటా పార్క్ అభివృద్ధి చేపట్టేందుకు రూ. 70 వేల కోట్ల పెట్టుబడులతో ముందుకొచ్చింది. జెసీకేఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ రూ.9 వేల కోట్ల పెట్టుబడితో పెద్ద స్థాయి డేటా సెంటర్ల నిర్మాణం చేపడుతోంది. దీంతో సుమారు 2 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ఏజీపీ గ్రూప్ మొత్తం రూ.6,750 కోట్ల పెట్టుబడితో 1గిగావాట్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. బయోలాజికల్ ఈ లిమిటెడ్ (బీఈ) టీకాలు, పరిశోధన-అభివృద్ధి, తయారీ సేవల విస్తరణలో భాగంగా రూ.3,500 కోట్ల కొత్త పెట్టుబడి ప్రకటించింది. గత పెట్టుబడితో కలిపి మొత్తం రూ.4 వేల కోట్లు అవుతుంది. 3 వేలకు పైగా ఉద్యోగాలు రాబోతున్నాయి.

2లో

## ఆసియాకు ఇన్నోవేషన్ క్యాపిటల్‌గా తెలంగాణ



మిగతాది 2లో

- తెలంగాణ ఎకానమీ ప్రస్తుతం దాదాపు %వి%185 బిలియన్ల వరకు ఉంది.
- 3 ట్రిలియన్ డాలర్లు చేరుకోవడానికి 22 ఏళ్లలో 16 రెట్లు పెరగాల్సిన అవసరం ఉంది.
- ఇంతటి స్థాయిలో వృద్ధి చెందడం దేశ ఎకానమీ చరిత్రలో లేని లక్ష్యమని పేర్కొన్నారు.

## డిసెంబరు 9.. రాష్ట్ర ఏర్పాటుకు తొలి అడుగుపడిన రోజు: కేటీఆర్



హైదరాబాద్: తుది దశ తెలంగాణ ఉద్యమ ఫలితంగా రాష్ట్ర ఏర్పాటుకు తొలి అడుగుపడిన రోజు డిసెంబర్ 9 విజయ్ దివస్ అని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. విజయ్ దివస్ సందర్భంగా ఆయన ఎక్స్‌లో.. కేసీఆర్ దీక్ష విరమించిన ఫోటోలు పంచుకున్నారు. సబ్బండ వర్గాల పోరాటం, అమరుల త్యాగం, కేసీఆర్ నిరవధిక నిరాహార దీక్షతో దిల్లీ పీఠం వణికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించి నేటికి 16 ఏళ్లు అని తెలిపారు. నవంబర్ 29న దీక్షా దివస్ లేకుంటే డిసెంబర్ 9 విజయ్ దివస్ లేదన్న ఆయన.. డిసెంబర్ 9 లేకుంటే జూన్ 2 లేదని అన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: అనిత



అమరావతి: అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హోంశాఖ మంత్రి అని అన్నారు. బాధితులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అన్ని విధాలా న్యాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. సచివాలయంలో హోం మంత్రి అనితను అగ్రిగోల్డ్ బాధితులు కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిరాశపడి ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడొద్దని సూచించారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికీ తప్పకుండా న్యాయం చేస్తామన్నారు.

## అమెరికాలో కొనసాగుతున్న మంత్రి లోకేశ్ పర్యటన..

## ప్రముఖ కంపెనీల సీఈవోలతో భేటీ

- లోకేశ్ అమెరికా పర్యటన లక్ష్యం: ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా మంత్రి నారా లోకేశ్ అమెరికాలో వివిధ సంస్థల ప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహించారు.
- ఐటీ మౌలిక సదుపాయాలకు మద్దతు: ఆయన ఐటీ మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వాలని కోరారు.



2లో

## పాస్‌పోర్ట్ కార్యాలయాల తరహాలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు: మంత్రి అనగాని



మిగతాది 2లో

## పరకామణి చోరీ కేసు.. హైకోర్టుకు సీఐడీ అదనపు నివేదిక



మిగతాది 2లో

# సంపాదకీయం

## : ప్రవాస టిబెటన్ల కవిత్వ ప్రతిఘటన

తల్లి గర్భం నుండి బయటకు రావడమే మొదటి వలస. ఇక ఆ తర్వాత జీవితంలో ఏదో ఒక రూపంలో వలస అనుభవంలోకి వస్తూనే ఉంటుంది. అయితే అన్ని వలసలూ ఒకటి కావు. కొన్ని కోరి తెచ్చుకున్నవి అయితే, మరికొన్ని నెట్టబడ్డ వలసలు...

తల్లి గర్భం నుండి బయటకు రావడమే మొదటి వలస. ఇక ఆ తర్వాత జీవితంలో ఏదో ఒక రూపంలో వలస అనుభవంలోకి వస్తూనే ఉంటుంది. అయితే అన్ని వలసలూ ఒకటి కావు. కొన్ని కోరి తెచ్చుకున్నవి అయితే, మరికొన్ని నెట్టబడ్డ వలసలు. రెండింటిలోనూ ఇబ్బందులున్నా, కోరి తెచ్చుకున్నాక భరించడం తప్ప మొర పెట్టుకునేందుకు ఆస్కారం లేదు. కానీ నెట్టబడ్డ వలసల్లో మొర పెట్టుకునేందుకు కూడా చాలనన్ని ఇబ్బందులు అడుగడుగునా ఎదురవుతూనే ఉంటాయి. ఇలాంటి సంఘర్షణామయ జీవితాలు మాతృభూమితో ఆ ప్రవాసుల బంధాన్ని మరింత బలపడేట్టు చేస్తాయి. ఎప్పటికైనా తిరిగి వెళ్ళే అవకాశం కోసం ఎదురుచూస్తూనే వారు జీవితాలను ఖర్చు పెట్టేస్తారు.

భారతదేశానికీ చైనాకూ మధ్యనున్న టిబెట్ 1950 దాకా పూర్తి స్వతంత్ర దేశం. 1950 నుండి టిబెట్‌ను చైనా ఆక్రమించింది. చైనా అణచివేతను భరించలేక 1959లో దలైలామా టిబెట్‌ని వదిలి భారత దేశం వచ్చి హిమాలయాల దిగువన ఉన్న ధర్మశాలలో తలదాచుకున్నారు. దలైలామాతో బాటు, వేలమంది టిబెట్ వాసులు దేశం నుండి పారిపోయి ప్రపంచంలో అనేకచోట్ల ప్రవాసంలో బతుకుతున్నారు. అధిక సంఖ్యలో భారతదేశంలోనే శరణార్థులుగా గడుపుతున్నారు. ధర్మశాలలో టిబెటన్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా టిబెట్ ప్రభుత్వాన్ని స్థాపించి దలైలామా నడిపిస్తున్నారు. తనతోబాటు టిబెట్ నుండి బయటకు వచ్చిన వారి బాగోగులను, చదువు సంధ్యలను ఆయనే చూసుకుంటున్నారు. ఇప్పుడు దలైలామా తొమ్మిది పదుల వయసుకు చేరుకున్నారు. తన తరువాత ఎలా అన్నది ఆయనకే కాదు, ఆయన మీద ఆధారపడి ప్రవాసం గడుపుతున్న టిబెట్ వాసులకు, వారికి ఆశ్రయమిచ్చిన భారతదేశానికీ ప్రశ్నార్థకమే! మరోపక్క చైనా ఇదే పరిణామం కోసం ఎదురుచూస్తున్నది. అటు చైనా ఇటు భారతదేశం, ఈ రెండు బలీయమైన దేశాల మధ్య టిబెట్ భవిష్యత్తు ఆధారపడి ఉంది.

టిబెట్ వాసులంటే టిబెట్‌లో ఉన్నవారే గాక, టిబెట్‌లోనే పుట్టి ప్రవాసంలో జీవితాలను గడుపుతున్నవారు, ప్రవాసంలో పుట్టి ప్రవాసంలోనే పెరుగుతున్నవారు కూడా. వారి హృదయాలు తెలియని మాతృభూమి కోసం తహతహలాడుతుండగానే, వారు తెలియని దేశాలలో జీవితాన్ని నిర్మించుకునే సవాలును ఎదుర్కొంటున్నారు. మతం ద్వారా పురాణాల ద్వారా మాత్రమే తెలిసిన భూమికి తిరిగి పోవాలని కోరుకుంటున్నారు. కానీ మాతృభూమిలోని పరిస్థితులు వారిని ఆపుతున్నాయి. అహింసను బోధించే బౌద్ధ సిద్ధాంతాలకు కట్టుబడి, ఆధ్యాత్మిక తండ్రిగా భావించే దలైలామా కోరికకు బద్ధులై, వారు క్రూరత్వాన్ని ఆశ్రయించటం లేదు. అందుకు బదులుగా కవిత్వాన్ని ఆశ్రయిస్తున్నారు.

టిబెటన్ల ప్రవాస అనుభవానికి స్పందనగా దలైలామా 'ఎప్పుడూ వదులుకోవద్దు' అంటూ ఇచ్చిన కవితా సందేశం ఇది: "ఏం జరిగినా/ హృదయాభివృద్ధిని ఎప్పుడూ వదులుకోవద్దు/ కరుణతో ఉండండి/ మీ స్నేహితులతో మాత్రమే కాదు/ అందరితో కరుణతో ఉండండి/ మీ హృదయంలో ప్రపంచంలో/ శాంతి కోసం పని చేయండి/ హృదయాభివృద్ధిని ఎప్పుడూ వదులుకోవద్దు/ మీ చుట్టూ ఏం జరుగుతున్నా సరే'.

టిబెటన్ ప్రవాసులకు కవిత్వం ఒక రకమైన సృజనాత్మక ప్రతిఘటన. రాజకీయ అణచివేతను ఎదుర్కొంటూ, తమ గుర్తింపును కాపాడుకోవడానికి కవిత్వం వారికి ఒక సాధనం. ప్రవాస టిబెటన్ల నుంచి మూడు తరాలుగా మాతృదేశ విముక్తి కోసం అనేక విధాల కవిత్వం వస్తూనే ఉంది. వారిలో ప్రముఖంగా రాస్తున్న వారు వందమంది కంటే ఎక్కువగానే ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు ఈ కవిత్వంతో ప్రభావితమవుతున్నారు, దానిలో వ్యక్తీకరించబడిన వేదనలో పాలుపంచుకుంటున్నారు. టిబెట్ సమకాలీన కవిత్వంలో టెన్జిన్ సుండు, భుచుంగ్ డుమ్రా సోనమ్ లాంటి కవులు, తమ కవితలలో బౌద్ధ తాత్త్వికతను జోడించి, ప్రవాసం, ఆశ, నిరసన వంటి భావాలను వ్యక్తీకరిస్తున్నారు. ఈ కవిత్వం కేవలం మతపరమైన ఉపదేశాలను మాత్రమే ప్రతిబింబించడం లేదు, జీవన పోరాటాన్ని ఎదుర్కోవడంలో ఒక మానసిక సాధనంగా కవిత్వం ఉపయోగపడుతున్నది. తమ వ్యాసాలు, కథలు, కవితలు, వెలుగు చూడడానికి ఒక ప్రచురణ సంస్థని వెబ్‌సైట్లని, వారికి వారే నెలకొల్పుకున్నారు.

"తెల్లని గులకరాళ్ళను ఏరుకో/ విచిత్ర వింత ఆకుల్నీ/ వంపుల్ని చుట్టూ కొండల్ని గుర్తుంచుకో/ నీకు అవసరం కావొచ్చు/ మళ్ళీ ఇంటికి రావడానికి," అని బహిష్కరించబడిన ప్రముఖ కవి రచయిత, టెన్జిన్ సుండూ అశపడుతూనే ఉంటాడు. "నేను టిబెటన్‌ని/ కానీ టిబెట్‌కు చెందినవాడిని కాదు/ ఎప్పుడూ అక్కడకు వెళ్లలేదు/ అయినా నేను కలలు కంటూనే ఉంటాను/ అక్కడే చనిపోదామని" అంటాడు.

"నా వెదురు వేణువు ధ్వని/ గాఢంగా ఉన్నపుడు/ ఆహ్వానం లేకుండా/ పక్షులు నా చుట్టూ తిరిగాయి/ ఇప్పుడు ఈ విరిగిన వేణువు నిస్సార ధ్వని/ సముద్రకాకుల దృష్టినైనా ఆకర్షించడం లేదు" అని వాపోతాడు దివంగత కవి న్గోడుప్ పాల్జోర్. టిబెట్, హిందీ, సంస్కృతం, పాలీ, థాయ్, ఇంగ్లీష్ భాషలలో నిష్ణాతుడైన న్గోడుప్ పాల్జోర్ హవాయి విశ్వవిద్యాలయంలో పనిచేసేవాడు.

## గ్లోబల్ కంపెనీలకు డెస్టినేషన్ హబ్‌గా భారత్:

ఫ్యూచర్‌సిటీలో నిర్వహించిన తెలంగాణ గ్లోబల్ రైజింగ్ సమిట్‌లో ఆయన ప్రసంగించారు. "సెల్‌ఫోన్ల ఉత్పత్తిలో భారత్ ప్రస్తుతం రెండో స్థానంలో ఉంది. గత దశాబ్దకాలంగా భారత్‌లో ఎన్‌హెచ్‌ల నిర్మాణం 70శాతం పెరిగింది. పదేళ్ల క్రితం 240కి.మీ ఉన్న మెట్రో రైల్ నెట్‌వర్క్ ఇప్పుడు 1013 కి.మీకి పెరిగింది" అని పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనకు రెండేళ్లు పూర్తయిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఉత్పత్తి, నిర్మాణ రంగాల్లో అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచామన్నారు. "అనేక విభాగాల్లో తెలంగాణ దూసుకెళ్తోంది. మౌలిక వసతుల కల్పనలో మనమే ముందున్నాం. వచ్చే పదేళ్లపాటు త్వరగా అభివృద్ధి చెందాలనే దిశగా చర్యలు చేపడుతున్నాం. దేశంలోనే తొలిసారిగా ఏఐ విలేజ్ నిర్మిస్తున్నాం. స్పష్టమైన లక్ష్యంతో.. ధైర్యంగా, వేగంగా అడుగులు వేస్తున్నాం. క్వాంటమ్ టెక్నాలజీ అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నాం. మాకు విజన్ ఉంది. తగిన ప్రణాళిక ఉంది" అని శ్రీధర్‌బాబు అన్నారు.

## నిర్ణీత లక్ష్యాలతో తెలంగాణ ముందుకెళ్తోంది: గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

సదస్సు ప్రాంగణంలో తెలంగాణ తల్లి డిజిటల్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినీనటుడు నాగార్జున తదితర ప్రముఖులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగిస్తూ.. మహిళా రైతులను పలు విధాలుగా ప్రోత్సహిస్తున్నామన్నారు. " బస్సుల నిర్వహణ కూడా మహిళా సంఘాలకు ఇచ్చాం. వికసిత్ భారత్ దిశగా వేగంగా తెలంగాణ అడుగులు వేస్తోంది. మాది.. స్థిరమైన, పారదర్శక ప్రభుత్వం. ఆవిష్కరణల్లో అన్ని రాష్ట్రాలకంటే ముందున్నాం, విమానాశ్రయాలు, రైల్వేలు, రోడ్ల విస్తరణ దిశగా చర్యలు తీసుకుంటున్నాం. అన్ని రంగాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నాం" అని గవర్నర్ పేర్కొన్నారు.

వికసిత్ భారత్ లక్ష్యం దిశగా తెలంగాణ: కైలాస్ సత్యార్థి

## పాస్‌పోర్ట్ కార్యాలయాల తరహాలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు: మంత్రి అనగాని

మొదటి పేజీ తరువాయి

అమరావతి: 'జీరో ఎర్రర్ రెవన్యూ వ్యవస్థ' ఏర్పాటు దిశగా ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోందని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సచివాలయంలో రెవెన్యూశాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించి.. కీలక సూచనలు చేసినట్లు తెలిపారు. స్టాంప్ రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా ఈ ఏడాది రూ.10,169 కోట్ల ఆదాయం ఆర్జించడమే లక్ష్యమని సీఎం చెప్పారని మంత్రి తెలిపారు. అవినీతి, అక్రమాలకు తావులేకుండా పాస్‌పోర్టు కార్యాలయాల తరహాలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు తీసుకురావాలని సీఎం ఆదేశించారన్నారు. వెబ్ ల్యాండ్‌లో ఏ మార్పు జరిగినా.. అది ఆన్‌లైన్‌లో శాశ్వతంగా నిక్షిప్తమయ్యే వ్యవస్థ తీసుకొస్తున్నట్లు తెలిపారు.

గత పాలకులు చేసిన తప్పుల వల్లే రెవెన్యూ సమస్యలు కొనసాగుతున్నాయని విమర్శించారు. " గత పాలకులు చేసిన అస్తవ్యస్తవిధానాలు ఇప్పుడిప్పుడే ఓ కొలిక్కి వస్తున్నాయి. మొత్తం 7,600 గ్రామాల్లో పకడ్బందీగా రీ సర్వే పూర్తి చేశాం. జేసీలు లేని జిల్లాలకు వెంటనే జేసీలను నియమించాలని సీఎం ఆదేశించారు. 26 జిల్లాల్లోనూ రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోసమే జేసీలు పనిచేయాలని సీఎం స్పష్టం చేశారు. భూ సమస్యలన్నింటికీ ఇక జేసీలదే బాధ్యత చెప్పారు" అని అనగాని వెల్లడించారు. 22ఏ, ఫ్రీ హోల్డ్ సమస్యలు పరిష్కారానికి చిత్తశుద్ధితో ఉన్నామని అనగాని పేర్కొన్నారు. భూ వివాద రహిత ఆంధ్రప్రదేశ్‌ని తీర్చిదిద్దేందుకు ప్రతి బుధవారం కలెక్టర్లు, జేసీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తామన్నారు. పెండింగ్ సమస్యల పరిష్కారంపై గురువారం మంత్రి వర్గ ఉపసంఘం భేటీకానున్నట్లు తెలిపారు.

## పరకామణి చోరీ కేసు.. హైకోర్టుకు సీఐడీ అదనపు నివేదిక

మొదటి పేజీ తరువాయి

తిరుమల: పరకామణి చోరీ కేసులో లోక్ అదాలత్ వద్ద రాజీ వ్యవహారంపై హైకోర్టుకు సీఐడీ అదనపు నివేదిక ఇచ్చింది. నిందితుడు రవికుమార్ విదేశీ కరెన్సీని చోరీ చేస్తూ అడ్డంగా దొరికిన కేసును లోక్ అదాలత్ వద్ద రాజీ చేయడంపై హైకోర్టుకు అదనపు నివేదిక సమర్పించింది. అయితే, దీనికి సంబంధించిన మరో 2 సెట్లను సీల్డ్ కవర్‌లో రిజిస్ట్రార్‌కు సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. ఈ నివేదిక ఆధారంగా లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవడం చట్టబద్ధత అవునా, కాదా? అని హైకోర్టు తేల్చనుంది. ఇందుకోసం తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసింది.

## ఆసియాకు ఇన్నోవేషన్ క్యాపిటల్‌గా తెలంగాణ

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: దేశ ఎకానమీ చరిత్రలో లేని అత్యంత భారీ లక్ష్యాన్ని 2047 కోసం నిర్దేశించుకున్నామని, తెలంగాణను ఇన్నోవేషన్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ఉన్నట్లు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో భాగంగా రెండో రోజు 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ లక్ష్యం కోసం మూలధనం, ఉత్పాదకత పెంపు అంశంపై సెషన్ నిర్వహించారు. దీనిలో భట్టి విక్రమార్కతో పాటు విజన్ డాక్యుమెంట్‌లో కీలకపాత్ర పోషించిన ప్రొఫెసర్ ప్రసన్న తాంత్రి, ఐఎస్‌బీ ఫ్యాకల్టీ ఆదిత్య, పారిశ్రామికవేత్త పరశురాం పాక, ఐఏఎస్ అధికారి కృష్ణభాస్కర్ పాల్గొన్నారు.

తెలంగాణ రైజింగ్ 2047 కేవలం డాక్యుమెంట్ కాదు, భవిష్యత్ కోసం తాము చేస్తున్న ప్రతిజ్ఞ అని ఉపముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ ఎకానమీ ప్రస్తుతం దాదాపు 185 బిలియన్ డాలర్ల వరకు ఉందని చెప్పారు. త్రీ ట్రిలియన్ డాలర్లు చేరుకునేందుకు 22 ఏళ్లలో 16 రెట్లు పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గుజరాత్, కర్ణాటక సహా దేశంలోని ఏ రాష్ట్రం కూడా అంత స్థాయిలో వృద్ధి చెందలేదని, దేశ ఎకానమీ చరిత్రలో లేని లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు పేర్కొన్నారు. కేవలం కష్టపడితేనే, మరిన్ని రోడ్లు.. భవనాలు కడితే మాత్రమే లక్ష్యాన్ని చేరుకోలేమని.. ఎకానమీ ప్రాథమిక సూత్రాలను మార్చాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. క్యాపిటల్, ఇన్నోవేషన్ కలిపి ఉత్పాదకత పెంచడం ద్వారా మాత్రమే ఇది సాధ్యమని పేర్కొన్నారు. డీప్ టెక్, ఏఐ, క్యాంటమ్ కంప్యూటింగ్‌లు ఇప్పుడు కీలక పాత్ర పోషిస్తున్న తరుణంలో తెలంగాణను ఆసియాకు ఇన్నోవేషన్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. క్యూర్, ప్యూర్, రేర్‌తో ప్రాంతాల వారీ ప్రణాళికతో విజన్ డాక్యుమెంట్ వస్తోందని చెప్పారు.

## ఫ్యూచర్ సిటీలో త్వరలోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ: మంత్రి శ్రీధర్‌బాబు


మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: భారీగా ఉద్యోగాలు వచ్చేలా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. నెట్ జీరో కార్బన్ సిటీగా అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో నిర్వహించిన సెషన్‌లో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌కు నాలుగో న్యూక్లియస్ (కేంద్రం)గా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తామన్నారు. " 13,500 ఎకరాల్లో గ్రీన్ సిటీగా అభివృద్ధి చేస్తాం. ఫ్యూచర్ సిటీని మెట్రో రైలుతో అనుసంధానిస్తాం. జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులకు అనుగుణంగా తీర్చిదిద్దుతాం. జోన్లవారీగా విభజించి ప్రతి జోన్‌ను విభిన్నంగా తీర్చిదిద్దుతాం. ఏఐ సిటీ, హెల్త్ సిటీ, ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్ట్, స్పోర్ట్స్ హబ్, ఎడ్యుకేషన్ జోన్, ఎకో టూరిజం హబ్ ఉంటాయి. ఫ్యూచర్ సిటీలో వర్సిటీల ఏర్పాటుకు పలు సంస్థలు ముందుకొచ్చాయి. త్వరలోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రారంభిస్తాం. జూపార్క్ ఏర్పాటుకు వంతారాతో ఇప్పటికే ఒప్పందం జరిగింది. 400 ఎకరాల్లో డేటా సెంటర్ సిటీ నిర్మాణం జరుగుతుంది" అని శ్రీధర్‌బాబు వివరించారు.

## తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ వచ్చేసింది

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. వచ్చే ఏడాది మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు ఎస్ఎస్‌సీ బోర్డు షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 14న ఫస్ట్ లాంగ్వేజ్, 18న సెకెండ్ లాంగ్వేజ్, 23న ఇంగ్లీష్, 28న గణితం, ఏప్రిల్ 2న ఫిజిక్స్, ఏప్రిల్ 7న బయాలజీ, ఏప్రిల్ 13న సోషల్ స్టీడీస్ పరీక్షలు జరగనున్నాయి. ఏప్రిల్ 15న ఒకేషనల్ కోర్సు పేపర్-1 భాషా పీరీక్ష, ఏప్రిల్ 16న ఒకేషనల్ కోర్సు పేపర్-2 భాషా పరీక్ష జరగనుంది.



The SSC Public Examinations, March 2026 are scheduled as detailed below. All DEOs and Heads of Institutions are requested to ensure that the schedule is communicated to every Class X student and to take all necessary steps for the smooth conduct of the examinations.

| DATE & DAY | SUBJECT & PAPER WITH CODE | TIMINGS |
|---|---|---|
| 14-03-2026 Saturday | First Language -(Group-A) (01T&02T, 01A&02A, 01K&02K, 01U&02U, 01H & 02H and 01M&02M) | 9:30 AM to 12:30 PM |
| | First Language Part-I (Composite Course) 03T, 03U | 9:30 AM to 12:50 PM |
| | First Language Part-II(Composite Course) ( 04 S, 05 & 08H) | |
| 18-03-2026 Wednesday | Second Language (09H, 09T & 09U) | 9:30 AM to 12:30 PM |
| 23-03-2026 Monday | Third Language (English) ( 13E & 14E) | 9:30 AM to 12:30 PM |
| 28-03-2026 Saturday | Mathematics (15E&16E, 15T&16T, 15A&16A,15K&16K,15U&16U 15H&16H and 15M&16M) | 9:30 AM to 12:30 PM |
| 02-04-2026 Thursday | Science Part-I -Physical Science (19E, 19T, 19A, 19K, 19U,19H & 19M) | 9:30 AM to 11.00 AM |
| 07-04-2026 Tuesday | Science Part-II -Biological Science (20 E ,20 T,20 A ,20 K,20 U, 20 H,20 M) | 9:30 AM to 11.00 AM |
| 13-04-2026 Monday | Social Studies (21E&22E, 21T&22T, 21A&22A, 21K&22K, 21U&22U, 21H&22H and 21M&22M) | 9:30 AM to 12:30 PM |
| 15-04-2026 Wednesday | OSSC Main Language Paper-I (Sanskrit & Arabic) -(23 & 25) | 9:30 AM to 12:30 PM |
| | SSC Vocational Course (Theory) (31 to 93) | 9:30 AM to 11:30 AM |
| 16-04-2026 Thursday | OSSC Main Language Paper-II (Sanskrit & Arabic) (24 & 26) | 9:30 AM to 12:30 PM |

NOTE:
1. Part-B (Objective Paper) must be answered only in the permitted time : (i) last 30 minutes for all subjects except English and Science; (ii) last 15 minutes for Physical Science and Biological Science; (iii) along with Part-A for English.
2. All Academic Course subjects/papers shall be common to both SSC Academic Course candidates and OSSC Course candidates.
3. The SSC Public Examinations, March-2026, shall be conducted strictly in accordance with the above time-table, notwithstanding any declaration of Public Holiday or General Holiday by the Government in respect of any of the scheduled dates.
4. The performance of candidates who answer a wrong Question Paper or wrong combination will be cancelled. Candidates must ensure that they receive and answer only the correct and authorized Question Paper for which the Examination Fee has been paid and printed on Hall Ticket.
5. The performance of a candidate shall be cancelled if the candidate appears at any Examination Centre other than the Centre allotted by this office.

DIRECTOR

To
All Print /Electronic Media with a request to publish as a NEWS item .
All Heads of High Schools in the State
Copy to All DEOs /RJDSE ( Warangal /Hyderabad) in the State
Copy Submitted to the Principal Secretary Education for favour of info
Copy Submitted to the Director of School Education for favour of info.

## భవానీ దీక్షలకు భారీగా ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి

ఫెర్టిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.2 వేల కోట్ల పెట్టుబడితో తెలంగాణలో అధునాతన ఆహారం?వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయనుంది. దీంతో 800 పైగా ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. స్థిర వ్యవసాయానికి అవసరమైన పోషకాలు, బయో ఉత్ప్రేరకాలు తయారీకి రూ.200 కోట్ల పెట్టుబడి ప్రతిపాదించారు.వింటేజ్ కాఫీ అండ్ బెవరేజెస్ లిమిటెడ్ ఫ్రీజ్?డ్రైడ్ కాఫీ ఎ÷-లాంట్ స్థాపనకు రూ.1,100 కోట్ల పెట్టుబడితో యూనిట్ ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా వెయ్యి మంది వరకు ఉద్యోగావకాశాలు లబించనున్నాయి. రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ రూ.1,500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయబోయే యూనిట్ ద్వారా వెయ్యి మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఎలక్ట్రానిక్ తయారీ సేవల విస్తరణలో కేన్స్ టెక్నాలజీ ఇండియా లిమిటెడ్ రూ.1,000 కోట్లకు పైగా పెట్టుబడి ప్రతిపాదించింది.ఆర్సీసీటీ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మూడు విడతల్లో రూ.2,500 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 1,600 కి పైగా ఉద్యోగాలు లభించనున్నాయి. పర్వ్యూ గ్రూప్ 50 మెగావాట్ల సామర్థ్యం గల గ్లోబల్ కెపాసిటీ, ఏఐ ఆధారిత డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. దీని ద్వారా 3 వేల మందికి ఉపాధి వచ్చే అవకాశం ఉంది.అరబిందో ఫార్మా రూ.2 వేల కోట్లతో విస్తరణ చేపట్టి 3వేలకి పైగా ఉద్యోగాలు సృష్టించనున్నారు.హెటెరో సంస్థ మందుల తయారీ యూనిట్ల విస్తరణకు రూ.1,800 కోట్ల పెట్టుబడి ప్రకటించింది. దీంతో 9వేలకి పైగా ప్రత్యక్ష?పరోక్ష ఉద్యోగాలు సృష్టించనున్నారు.గ్రాన్యూల్స్ ఇండియా రూ.1,200 కోట్ల పెట్టుబడితో 2,500?3 వేల మందికి ఉపాధి కల్పించనుంది. భారత్ బయోటెక్ రూ.1,000 కోట్ల పెట్టుబడితో పరిశోధన, అభివృద్ధి, తయారీ సేవల కోసం ఆధునిక కేంద్రం ఏర్పాటు చేస్తోంది. దీంతో 200లకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ఆహార పానీయాల తయారీ విస్తరణలో కేజేఎస్ ఇండియా రూ.650 కోట్ల పెట్టుబడికి ముందుకొచ్చింది. ఈ యూనిట్ ద్వారా 1,551 మందికి ఉపాధి దొరకనుంది. గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ రాష్ట్రంలో పాల ఉత్పత్తి విస్తరణకు రూ.150 కోట్ల పెట్టుబడితో 5 లక్షల లీటర్ల సామర్థ్యం గల యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ యూనిట్ ద్వారా 300 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఆక్వెలాన్నెక్సస్ లిమిటెడ్ తెలంగాణలో క్లీన్ ఎనర్జీ ఆధారంగా 50 మెగావాట్ల నెట్ జీరో ఉద్గారాల డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. పర్యాటక రంగంలో రూ.7,045 కోట్ల భారీ పెట్టుబడులు రానున్నాయి ప్రత్యక్షంగా 10 వేల మందికి,పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి లభించనుంది. ఫుడ్ లింక్ ఎఫ్అండ్‌బీ హోల్డింగ్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ ? రూ.3,000 కోట్లు పెట్టుబడులతో ముందుకొచ్చింది. డ్రీమ్‌వాలీ గోల్ఫ్ అండ్ రిసార్ట్స్ ? రూ.1,000 కోట్లతో నిర్మించనున్నారు. సారస్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1,000 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. అట్మాస్ఫియర్ కోర్ హోటల్స్ (మాల్దీవులు) రూ.800 కోట్లు, కేఈఐ గ్రూప్ (కామినేని గ్రూప్) ? రూ.200 కోట్లు, పోలిన్ గ్రూప్ (టర్కీ), మల్టీవర్స్ హోటల్స్ రూ.300 కోట్లు, ఫ్లుడ్రా ఇండియా (స్పెయిన్) ? రూ.300 కోట్లు, శ్రీ హవిషా హాస్పిటాలిటీ అండ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ? రూ.300 కోట్లు, రిధిరా గ్రూప్ ? రూ.120 కోట్లు, సలామ్ నమస్తే దోసా హట్ (ఆస్ట్రేలియా), విశాఖ రిక్రియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ? రూ.25 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిల్మ్ అండ్ యానిమేషన్ ఐఫా ఉత్సవం, ఏథెన్స్ ఈవెంట్ల భాగస్వామ్యం ద్వారా రాష్ట్రానికి రూ.550?600 కోట్ల ఆర్థిక లాభం చేకూరనుంది. టిడబ్ల్యూఐ గ్రూప్ ప్రపంచంలోనే తొలి ప్లగ్-ఇన్ హైబ్రిడ్ మోటార్‌బైక్ తయారీ కేంద్రం తెలంగాణలో ఏర్పాటు. రూ.1,100 కోట్లు పెట్టుబడితో 500 మందికి ఉద్యోగాల కల్పన అవకాశాలు రానున్నాయి. మహీంద్రా అండ్ మహీంద్ర జహీరాబాద్ యూనిట్ విస్తరణకు నాలుగేళ్లలో రూ.500 కోట్లకు పైగా పెట్టుబడికి ముందుకొచ్చింది. ఇండియా ఎక్స్ ట్రీమ్ అడ్వెంచర్20 ఎకరాల్లో ఎక్స్ ట్రీమ్ స్పోర్ట్స్, అడ్వెంచర్, ఈ-స్పోర్ట్స్ అరేనా. మొత్తంగా రూ.500 కోట్లు పెట్టుబడి పెట్టింది. బయోవరంటిష్యూ ఇంజినీరింగ్, రెజెనరేటివ్ మెడిసిన్, సెల్?జీన్ థెరపీకి ప్రత్యేక కేంద్రం రూ. 250 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. జ్యూరిక్ ఇన్సూరెన్స్ ఇండియాలో తొలి గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (ఉఅఅ) కోసం హైదరాబాద్‌ను ఎంపిక చేసుకుంది. మూడేండ్లలో దశలవారీగా విస్తరించనున్నారు. కెనడియన్ ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ తమ తొలి భారతీయ సంస్థను హైదరాబాద్‌లో స్థాపించ నున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌ను గ్లోబల్ ఇంజినీరింగ్ సైబర్ హబ్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పేర్కొంది.

మాక్సిమస్ (అమెరికా) గ్లోబల్ పబ్లిక్ సెక్టార్ టెక్నాలజీ?ఆపరేషన్స్ హబ్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నారు. జీఎంఆర్ స్పోర్ట్స్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ లో భాగంగా శాటిలైట్ స్పోర్ట్స్ సిటీ అభివృద్ధి చేయనున్నారు. అనలాగ్ ఏఐ (అలెక్స్ కిప్‌మాన్) హైదరాబాద్‌లో గ్లోబల్ పరిశోధన?ప్రోటోటైపింగ్ ల్యాబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. ఆల్ట్ మిన్ బ్యాటరీ ముడి పదార్థాల తయారీ కేంద్రం ప్రతిపాదించారు. అజయ్ దేవగన్ ఫిల్మ్ స్టూడియోలో స్టూడియోలు, వీఎఫ్ ఎక్స్, వర్క్ షాప్‌లు వంటి ఫిల్మ్ ఎకోసిస్టమ్‌నుపీపీపీ మోడల్‌లో అభివృద్ధి చేయనున్నారు. దీంతో యువతకు ఉపాధి అవకావాలు పెరగనున్నాయి. తెలంగాణ,యూఏఈ,ఆఫ్రికా పెట్టుబడి భాగస్వామ్యాల కోసం చర్చించారు. బహుళరంగ పెట్టుబడి డెస్క్ ఏర్పాటుకు ఎంఓయూ చేసుకునేందుకు పరిశీలించారు.

బ్లాక్‌స్టోన్ ఆసియా డేటా సెంటర్లు, లాజిస్టిక్స్ పార్కులు, కమర్షియల్ స్పేస్‌లలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపారు. సత్వ గ్రూప్ సమగ్ర పట్టణ అభివృద్ధి, స్టూడెంట్?సీనియర్ లివింగ్ ప్రాజెక్టులపై చర్చించారు.బ్రిగేడ్ గ్రూప్ సమగ్ర టౌన్‌షిప్ ప్రతిపాదనపై చర్చ. ఫ్యూచర్ సిటీలో ల్యాండ్ అలాట్మెంట్‌పై ప్రభుత్వం ఆసక్తి కనబరిచింది.సుమధుర గ్రూప్ కొత్త టౌన్‌షిప్, మధ్యతరగతి నివాస సముదాయాల ప్రతిపాదించారు. విజ్జీ హోల్డింగ్స్ మల్టీ ఒమిక్స్, డిజిటల్ ట్విన్, ప్రిసిషన్ హెల్త్ పరిశోధన కోసం ఆధునిక కేంద్రం ప్రతిపాదించారు. రపంచ స్థాయి క్రీడా ఈవెంట్లు ఫిఫా ఏఐఎఫ్ఎఫ్ ఫుట్‌బాల్ అకాడమీ టాలెంట్ అభివృద్ధికి ప్రపంచ స్థాయి అకాడమీ హైదరాబాద్‌లో స్థాపించనున్నారు. తెలంగాణను గ్లోబల్ హాకి హబ్ గా మార్చేందుకు హాకీ మహిళల వరల్డ్ కప్ క్వాలి÷యైర్2026 ను 8 దేశాలు పాల్గొనే అంతర్జాతీయ పోటీని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించనున్నారు. 18 దేశాలు పాల్గొనే ఏషియారోయింగ్ ఛాంపియన్‌షిప్ 2026 నిర్వహించనున్నారు.హైదరాబాద్ ఇంటర్నేషనల్ చెస్ ఫెస్టివల్ 2026 ప్రపంచంలోనే అతిపెద్ద చెస్ ఉత్సవం కానుంది.

## నిబంధనలు ప్రజలను వేధించడానికి కాదు:

మొదటి పేజీ తరువాయి

ఇండిగో సంక్షోభంపై ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. వ్యవస్థలను మెరుగుపర్చేందుకే నిబంధనలని.. ప్రజలను వేధించడానికి కాదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఎన్డీయే పక్ష సమావేశంలో ఆయన మాట్లాడారని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు .

"ప్రభుత్వం వల్ల ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూసుకోవాలి. నియమనిబంధనలు మంచివే. అయితే వ్యవస్థను మెరుగుపర్చేందుకు వాటిని రూపొందించాలి. అవి ప్రజలను వేధించకూడదు" అని ప్రధాని మాటలను కేంద్ర మంత్రి గుర్తుచేసుకున్నారు. "సామాన్య పౌరుల్ని ఇబ్బందిపెట్టే చట్టం, నిబంధన ఉండకూడదని ప్రధాని మోదీ స్పష్టంగా చెప్పారు. చట్టాలు ప్రజలపై భారంగా పరిణమించకూడదు" అని వెల్లడించారు. వారం రోజులకు పైగా దేశీయ విమానయాన సంస్థ ఇండిగో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. దాంతో రోజుకు వందల సంఖ్యలో సర్వీసులు రద్దు, ఆలస్యమవుతున్నాయి. దాంతో ప్రయాణికులు విమానాశ్రయాల్లోనే పడిగాపులు కాస్తూ ఇబ్బందిపడుతోన్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. సమస్య పరిష్కారం దిశగా ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ.. ఇప్పటికీ అంతరాయాలు కొనసాగుతున్నాయి.

ఇండిగో సంక్షోభం.. దేశవ్యాప్తంగా విమానాశ్రయాల్లో తనిఖీలు

ఈ పరిణామాలను కేంద్రం ఇప్పటికే సీరియస్‌గా తీసుకుంది. దీనిపై విచారణ కమిటీని వేసింది. ఇక ఈ అవాంతరాలకు ప్రధానంగా ఐదు అంశాలు కారణమని ఇండిగో ప్రాథమికంగా వెల్లడించింది. స్వల్ప సాంకేతిక లోపాలు, విమానాల షెడ్యూళ్లను మార్చడం, ప్రతికూల వాతావరణ పరిస్థితులు, విమానయాన వ్యవస్థలో పెరిగిన రద్దీ దీనికి కారణం అని తెలిపింది. కొత్తగా అమల్లోకి వచ్చిన 'ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ ఫేజ్ %××%' (%ఖీణుూ ాష్ట్రువ ××%) రోస్టరింగ్ నియమాలు కూడా ఒక కారణంగా పేర్కొంది. ఇప్పటికే ఈ కొత్త నియమాలను కేంద్రం తాత్కాలికంగా పక్కనపెట్టిన సంగతి తెలిసిందే.

# గోదావరిఖనిలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన సంబరాలు

**– మంథేన వెంకటేష్,సుతారి లక్ష్మన్ బాబు ఆధ్వర్యంలో ఉత్సాహభరిత వేడుకలు**

**నమస్తే ఇందూర్ కరీంనగర్ డిసెంబర్ 09**

అఖిల భారత కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ జన్మదినాన్ని గోదావరిఖనిలో కాంగ్రెస్ నేతలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంథేన వెంకటేష్ ఆధ్వర్యంలో రమేశ్‌నగర్ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో జన్మదిన కేక్ కట్ చేసి, అనంతరం సోనియా చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు పాల్గొన్నారు. సోనియా గాంధీ తెలంగాణ ప్రజల చిరకాల డిమాండ్ అయిన రాష్ట్ర ఏర్పాటుకు తీసుకున్న ధైర్య నిర్ణయాన్ని ఇద్దరూ స్మరించుకున్నారు. 60 ఏళ్ల తెలంగాణ ఉద్యమాన్ని అర్థం చేసుకుని, ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా రాష్ట్రాన్ని ప్రకటించిన అరుదైన నాయకత్వం సోనియాదేనని వ్యాఖ్యానించారు. మాట ఇచ్చినపుడు నిలబెట్టుకునే నేతగా ప్రజల్లో అపార విశ్వాసం పొందారని అన్నారు.దేశ ప్రధానిగా అవకాశం ఉన్నప్పటికీ పదవిని త్యాగం చేసి, డాక్టర్ మన్మోహన్ సింగ్ కు ప్రధాన మంత్రి పదవిని ఇచ్చిన మహానాయకత్వం ఆమెదేనని తెలిపారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం పనిచేస్తూ ప్రజాస్వామ్య బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకురాలని ప్రశంసించారు. సోనియా గాంధీ ఆయురారోగ్యాలతో జీవించాలని, ఆమె ఆశయాలు నెరవేరాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ



ప్రజాభిమానంతో దేశ ప్రధానిగా అవతరించాలి అనేది తమ మనసులోని అభిలాష అని తెలిపారు.గత రెండేళ్లుగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మేనిఫెస్టో అమలులో సీఎం రేవంత్ రెడ్డి, ఎన్నికల మేనిఫెస్టో చైర్మన్ శ్రీధర్ బాబు, మంత్రివర్గం చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో అభివృద్ధి, ప్రజాసేవలో ముందంజలో ఉన్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ నాయకత్వం ప్రశంసనీయం అని తెలిపారు.కార్యక్రమంలో వీరబోయిన రవియాదవ్, తాళ్లపల్లి నారాయణ, ఖలీం, అనిల్, శ్రీధర్‌తో పాటు అనేక మంది కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐలాపూర్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రామకృష్ణ గెలుపుకై ప్రచార నిర్వహించిన : కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు

**నమస్తే ఇందూర్ జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం డిసెంబర్ 9**



జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రామకృష్ణని గెలిపించాలని ప్రచారం నిర్వహించిన కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఐలాపూర్ గ్రామ అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థి రామకృష్ణ లేడీ పర్స్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు

## హుజూరాబాద్‌లో సోనియా గాంధీ జన్మదినోత్సవ వేడుకలు

**నమస్తే ఇందూర్ హుజురాబాద్ డిసెంబర్ 09**



హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఓడితేల ప్రాణవ్ బాబు ఆదేశాల మేరకు,హుజురాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టౌన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు మేకల తిరుపతి, హనుమాన్ దేవస్థాన ఛైర్మన్ కొలిపాక శంకర్, మహిళ టౌన్ అధ్యక్షురాలు పుష్పలత, మండల మహిళ అధ్యక్షురాలు రాధ, మార్కెట్ డైరెక్టర్లు, మైనార్టీ కాంగ్రెస్ ప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేకల తిరుపతి మాట్లాడుతూ.సోనియా గాంధీ త్యాగానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చే గౌరవం అపారం. తెలంగాణను అందించి ప్రజల మనసుల్లో నిలిచిపోయిన మహానాయకురాలిగా చిరస్థాయిగా గుర్తింప పొందారని తెలిపారు.

# స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులకు,కాంగ్రెస్ అభ్యర్థులకు

**నమస్తే ఇందూర్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసెంబర్ 9**

షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ మద్దతు



షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ ఆధ్వర్యంలో కొత్తగూడెం అంబేద్కర్ భవనంలో పత్రిక సమావేశం జరిగింది.ఈ సమావేశంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్,పాల్గొని మాట్లాడారు.స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సిపిఐ పార్టీ సర్పంచు వార్డు సభ్యుల అభ్యర్థుల గెలుపుకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ వార్డు సభ్యుల అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని మద్దతు ప్రకటించారు.ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల స్థానిక రిజర్వేషన్ సమస్య ప్రభుత్వం చూస్తాం,చేస్తాం అనే దశలో ఉన్నందున అదే నమ్మకంతో మద్దతు తెలుపుతూ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని వెల్లడించారు.సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల సమస్యలపై ప్రతి సందర్భంలో స్పందిస్తూ అండగా నిలబడుతున్న కూనంనేనికి సిపిఐ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని అన్నారు.ఏ పార్టీ కూడా ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు జరుగుతున్న అన్యాయంపై స్పందించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల అభివృద్ధిపై స్పందించని పార్టీలన్నీ వివక్షత చూపినట్టేనని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ గోడ రమేష్, సింగరేణి రిటైర్డ్ జి ఎం.ఏ ఆనందరావు,టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్,ఎస్సీ రిజర్వేషన్ పెంపు సాధన సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మోదుగ జోగారావు,షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ ఎనగంటి కృపాకర్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చిలుముల గోపి కిరణ్,తెలంగాణ తొలి దశ ఉద్యమ నాయకులు మ్యాచెస్ ఇండికపల్లి శంకర్,సాంబశివ కిరణ కండె రాములు,ప్రవీణ్ కుమార్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్టానికి వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలి : ఎస్ఎఫ్ఐ

**నమస్తే ఇందూర్: కమలాపూర్**



ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట ఎస్ఎఫ్ఐ నాయకులు ఈరోజు నిరసన చేపట్టారు. హనుమకొండ జిల్లా ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియామకం ఇంకా లేకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, ఇంకా రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ హేమంత్, కమలాపూర్ మండల అధ్యక్షుడు వినయ్, కార్యదర్శి అరుణ్ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో దారా రోహిణి గెలుపునకు కదలిరండి

**– టీడీపీ, సీపీఐ (ఎం), బీఆర్ఎస్ ఉమ్మడి అభ్యర్థి దారా రోహిణికి టీడీపీ సంపూర్ణ మద్దతు**

**– సర్పంచ్‌తో పాటు 14 వార్డుల అభ్యర్థులను గెలిపించాలని కట్రం స్వామి దొర పిలుపు**

**నమస్తే ఇందూర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 9**

స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఉమ్మడి సర్పంచ్ అభ్యర్థి దారా రోహిణి, విజయం కోసం పార్టీలకతీతంగా కృషి చేయాలని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ కట్రం స్వామి దొర, పిలుపునిచ్చారు. దమ్మపేట సర్పంచ్ అభ్యర్థి దారా రోహిణి,తో పాటు 14 వార్డుల అభ్యర్థులను సైతం భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.మంగళవారం నాడు దమ్మపేటలో దివంగత నాయకులు నాయుడు చెన్నారావు, నివాసంలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా కట్రం స్వామి దొర, మాట్లాడుతూ, టీడీపీ, సీపీఐ (ఎం), బీఆర్ఎస్‌లు బలపరిచిన దారా రోహిణి, అభ్యర్థిత్వానికి టీడీపీ తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు.“టీడీపీ, సీపీఐ (ఎం), బీఆర్ఎస్‌లు ఉమ్మడిగా బలపరిచిన మన అభ్యర్థి దారా రోహిణి,కి ‘ఉంగరం’ గుర్తుపై ఓటు వేయాలి. ఆమెను అత్యధిక మెజారిటీతో గెలిపించడం మనందరి సామూహిక



బాధ్యత అని. ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్తలు, నాయకులు ఈ విజయం కోసం అంకితభావంతో పనిచేయాలనీ. దమ్మపేట గ్రామ పంచాయతీలో సర్పంచ్ రోహిణి,తో పాటు 14 వార్డుల అభ్యర్థులను కూడా గెలిపించి, ఈ గ్రామాన్ని ఆదర్శంగా నిలబెట్టాలి అని స్వామి దొర, స్పష్టం చేశారు.ఈ సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఎండీ వలీపాషా, నాయకులు నాయుడు వీరస్వామి, నాయుడు బాబురావు, నార్లపాటి శ్రీను, పొదిలి కృష్ణ, డొక్కా ప్రకాశ్, వల్లూరి వెంకటేష్, ఉయ్యాల లక్ష్మీ నారాయణ, సున్నం శ్రీను, భవాని కృష్ణ, రజినీ లక్ష్మీ నారాయణ,తదితరులు పాల్గొన్నారు. ప్రతి ఓటరును కలిసి, ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు.

## గ్రామాల అభివృద్ధికి బీజేపీనే భరోసా

**– రంజిత్ కుమార్ పిలుపు**

**నమస్తే ఇందూర్: వరంగల్**



వరంగల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు కనుకుంట రంజిత్ కుమార్, తెలంగాణలో జరుగుతున్న సర్పంచ్%-%వార్డు సభ్యుల ఎన్నికల్లో బీజేపీ మద్దతుతో పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. రంజిత్ కుమార్ మాట్లాడుతూ “మన గ్రామాలు ముందుకు రావాలంటే, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు గ్రామాలకు చేరాలంటే బీజేపీ అభ్యర్థులకు ఓటేయాలి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో గ్రామాలు వేగంగా మారుతున్నాయి. ఈ అభివృద్ధి కొనసాగాలంటే మీ ఓటు చాలా విలువైనది” అని తెలిపారు. గ్రామాల భవిష్యత్తు బాగుండాలంటే ప్రజలు ఆలోచించి ఓటేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణా రాష్టాన్ని ప్రకటించిన తెలంగాణ ప్రజల ఆరాధ్యులు,మహోన్నత నేత సోనియా గాంధీ

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**నమస్తే ఇందూర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 9**

కొత్వాల ఆధ్వర్యంలో సోనియా జన్మదిన వేడుకలు 4 కోట్ల తెలంగాణ ప్రజల 60 సంవత్సరాల చిరకాల ఆకాంక్ష అయిన తెలంగాణా రాష్ట్రాన్ని ప్రకటించిన కాంగ్రెస్ అగ్ర నేత సోనియాగాంధీ, తెలంగాణా ప్రజల ఆరాధ్యులు అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. యూపీఏ మాజీ చైర్మన్,ఏఐసీసీ అగ్ర నేత సోనియాగాంధీ జన్మదినం



సందర్భంగా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కార్యక్రమాలు నిర్వహించారు.పాల్వంచ అయ్యప్ప నగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు బర్త్ డే కేక్ ను కట్ చేసి సోనియాగాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ యూపీఏ చైర్మన్ గా ప్రధాని పదవి చేపట్టే అవకాశం ఉన్నప్పటికీ పదవిని త్యాగం చేసి మన్మోహన్ సింగ్ ను ప్రధానిని చేసిన త్యాగశీలి సోనియాగాంధీ,అని కొనియాడారు.సోనియా కుమారుడు రాహుల్ గాంధీ, ప్రధాని అయ్యే వరకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ జాలె జానకి రెడ్డి మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్ కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతి వర్ధన్ కలగట్ల నాగిరెడ్డి,చాంద్ పాషా డిస్ నాగేశ్వరరావు సందు ప్రభాకర్ సోమ వెంకట రెడ్డి ఆడెపు చిన్న వెంకట రామయ్య మార్గం అంకయ్య అజ్మీర జగదీష్ ఇట్టబోయిన రాజశేఖర్ ఆడెపు దయాకర్ శీలం పవన్ తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ జిల్లా కోర్టు కు ఆర్మూర్లో మంజూరు చేయాలని వినతి పత్రం

**– ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడుం న్యాయవాది జక్కుల శ్రీధర్**

**ఆర్మూర్, నమస్తే ఇందూర్ డిసెంబర్ (09)**



హైకోర్టు జడ్జ్ విజయసేన్ రెడ్డి ని ఈరోజు హైకోర్టు హైదరాబాద్ లో అడిషనల్ జిల్లా కోర్టు కు ఆర్మూర్ లో మంజూరు చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.సానుక లంగా స్పంది%శీ%చారు. ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కుల శ్రీధర్, సెక్రెటరీ జెస్సు అనిల్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ముద్దుల, గంగారాం,కృష్ణ పండిత్.ప్రమోద కుమార్, రెడ్డి,మురళి, పొడిటి శంకర్,ప్రవీణ్, మోహన్ పాల్గొన్నారు.

# మూడు లక్షలు పట్టివేత..

**గంభరావుపేట డిసెంబర్ 09 నమస్తే ఇందూర్**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం స్థానిక ఎన్నికల కోడ్ లో భాగంగా మండలంలోని జిల్లా సరిహద్దు ప్రాంతమైన పెద్దమ్మ స్టేజి చెక్ పోస్ట్ వద్ద మంగళవారం రోజు మూడు లక్షల రూపాయలు సీజ్ చేసినట్టు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు




# మడికొండ ఎస్ఐ తరగతి గదిలో ఉపాధ్యాయుడిగా

**నమస్తే ఇందూర్, మడికొండ:**
మడికొండ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ పెగడ రాజ్‌కుమార్ ఈ రోజు ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులను కలుసుకున్నారు. విధి నిర్వహణలో తీరిక లేకున్నా, విద్యార్థులతో మమేకమై సామాజిక శాస్త్రంలోని "ఆహార భద్రత" పాఠ్యాంశాన్ని బోధించారు. పోలీసు అధికారి నేరుగా పాఠం చెబుతుండటంతో విద్యార్థులు ఉత్సాహంగా, శ్రద్ధగా వినిపించారు. పాఠశాల వాతావరణం సందడిగా మారగా, ఎస్ఐ రాజ్‌కుమార్ యొక్క వినూత్న సేవాభావాన్ని ఉపాధ్యాయులు అభినందించారు.




# గ్రామ ప్రజలు ఆశీర్వదించండి...

# అభివృద్ధి చేస్తా

**స్వతంత్ర సర్పంచి అభ్యర్థి కే .సాయిదుర్గా అనిల్**




**దంతాలపల్లి నమస్తే ఇందూర్ :**
14న జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో దంతాలపల్లి మండలంలోని కుమ్మరి కుంట్ల గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కారు పోతుల సాయి దుర్గా అనిల్ అన్నారు. కుమ్మరి కుంట్ల గ్రామంలో నాయకుల తో కలిసి మంగళవారం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తనను గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. గ్రామంలో ఎవరికి ఆపద వచ్చిన కష్టం వచ్చినా ఆదుకుంటానన్నారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చిల్ల వీరేష్, సంధ్య, జంపన్న,మంగి సంపత్, పద్మ, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మరియాపురం అభివృద్ధికి అర్పితే అనువైన నాయకత్వం

**- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**నమస్తే ఇందూర్: గీసుగొండ**
మరియాపురం గ్రామపరిధిలో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తిరుమల్ రెడ్డి అర్పితని విజయం సాధింపజేయాలని, అలాగే వార్డు సభ్యులుగా కౌడగాని శిరీష, తుమ్మ జాన్ భాస్కర్, అడ్డాల దశరథ్, బిట్ల శివప్రసాద్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లు, సైడ్ కాలువలు, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాల పంపిణీ, గ్రామ పంచాయతీని తిరిగి జాతీయ ఉత్తమ గ్రామంగా నిలిపే చర్యలు, స్మశాన వాటికకు సిసి రోడ్డు%–%నీటి సదుపాయం%–%లైటింగ్, వీధి దీపాల పునరుద్ధరణ, మహిళా సాధికారికం, ఓపెన్ జిమ్, క్రీడల ప్రోత్సాహం వంటి అభివృద్ధి పనులకు అర్పిత కుటుంబం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఈ అభివృద్ధి ధోరణి కొనసాగాలంటే అర్పిత%–%దిలీప్ రెడ్డికి ఓటు అవసరమని పేర్కొన్నారు. సర్పంచ్ అభ్యర్థి అర్పిత దిలీప్ రెడ్డి మాట్లాడుతూ "గ్రామ ప్రజల సేవే నా ధర్మం. నీతి, నిజాయితీతో మరియాపురం అభివృద్ధికి నన్ను అంకితం చేసుకుంటాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ రావుల శ్రీనివాస్ రెడ్డి, సహా ఇంచార్జ్ ల్యాదల్లి సంపత్, గ్రామ ఎన్నికల ఇంచార్జ్ పోలెపాక సుమన్, మాజీ ఎంపీటీసీ గొర్రెకుంట, మరియాపురం గ్రామస్తులు పాల్గొన్నారు.



# సోనియా జన్మదిన వేడుకలు మహిళా కాంగ్రెస్ సందడి

**- వెన్నెం రజిత రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు**

**నమస్తే ఇందూర్ కరీంనగర్,డిసెంబర్ 09**
నగరంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు హర్షాతిరేకంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్ర సాధనకు బాటలు వేసిన నాయకురాలు సోనియాకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ మహిళా కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెన్నెం రజిత రెడ్డి ఆధ్వర్యంలో మార్కెట్‌రోడ్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. సోనియా దీర్ఘాయుష్షు, ప్రజాహిత కార్యక్రమాలు కొనసాగాలని వేడుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలతో కలిసి జయంతి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సోనియా గాంధీ నిర్ణయాలే తెలంగాణకు ప్రత్యేక రాష్ట్రం రూపుదిద్దేలా చేశాయని, ఆమె తీసుకున్న దిశానిర్దేశాల వల్ల కోట్లాది ప్రజల జీవితం మారిందని పేర్కొన్నారు. పేదల సంక్షేమం, మహిళల సాధికారత కోసం ప్రవేశపెట్టిన పథకాలు దేశవ్యాప్తంగా మంచి ఫలితాలు ఇచ్చాయని గుర్తుచేశారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, సీనియర్ నేతలు ఆకారపు భాస్కర్ రెడ్డి, గన్ను మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. నగర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై జయంతి వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చారు.



# జగిత్యాల నియోజకవర్గ కేంద్రంలో జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా విజయ్ దివాస్ వేడుకలు.

**నమస్తే ఇందూర్ / జగిత్యాల డిసెంబర్ 09**
డిసెంబర్ 9 విజయ్ దివస్ సందర్భంగా కొత్త బస్టాండ్ చౌరస్తాలో గల తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, గులాబీ బెలూన్లు గాలిలోకి వదిలి, తాసిల్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బిఆర్ఎస్ నాయకులతో కలిసి పండ్లు పంపిణీ చేసిన జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమ సారధి కేసీఆర్ స్వరాష్ట్రం కోసం 11 రోజుల ఆమరణ దీక్ష చేపట్టి ఢిల్లీ మెడలు వంచి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన వెలువడింది తెలంగాణ ప్రజల ఆకాంక్ష సహకారానికి తొలి అడుగుపడ్డ చారిత్రకమైన రోజు డిసెంబర్ 9 అని అన్నారు తెలంగాణ తల్లిని మార్చిన దుర్మార్గుడు రేవంత్ రెడ్డి.కాంగ్రెస్ పెట్టిన విగ్రహం కాంగ్రెస్ పార్టీ తల్లే.బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే గాంధీ భవన్ కు సకాల మర్యాదలతో గాంధీ భవన్ కు సాగనంపుతాం.రాష్ట్రం ఏర్పాటు వల్లనే ఇవాళ పిసిసి, సీఎం అవకాశం వచ్చాయి. తెలంగాణ ను వ్యతిరేకించిన వ్యక్తే సీఎం కావడం రాష్ట్ర దురదృష్టం. ఆరు గ్యారంటీ లలో అబద్దాలు తప్ప అమలు అయ్యింది ఏది లేదు. ఆసరా పెంపు లేదు, మహిళా లక్ష్మి, స్కూటీ లు, మంచి రోజులు పూర్తయినా తులం బంగారం ఊసేలేదు. విద్యా వైద్యం పేదలకు అందేలా కృషి చేసిన మహానేత మాజీ సిఎం కేసీఆర్ . ఉద్యమంతో రాష్ట్ర సాధనకు తొలి అడుగు పడిన రోజు డిసెంబర్ 9. కేసీఆర్ వల్లనే రాష్ట్ర సాధన సాధ్యం అయ్యింది.తెలంగాణ వచ్చుడో కేసీఆర్ చచ్చుడో అనే పట్టుదలతో దీక్షను ప్రారంభించారు. నవంబర్ 29 న ఆమరణ దీక్ష ప్రారంభించి, డిసెంబర్ 9 ప్రకటన తో ముగించారు.బలి దేవత అన్న వ్యక్తే, అదే పార్టీలో చేరి, సీఎం అయ్యక బలి దేవత కే భజన చేస్తున్నాడు.తన ఊపిరి ఆగిన సరె, నాలుగు కోట్ల ప్రజలు స్వేచ్ఛ వాయువులతో ఊపిరి పీల్చుకోవాలని తన ప్రాణాలను సైతం లెక్క చెయ్యకుండా దీక్ష పునినా వ్యక్తి కేసీఆర్ .కేసీఆర్ ఉద్యమ పటిమ, అమరుల త్యాగ ఫలం, విద్యార్థి, నిరుద్యోగ, యువత సబ్బండ వర్గాల సమిష్టి కృషితోనే తెలంగాణ రాష్ట్రం కళ సాకరం అయింది.ఏనాటికైనా తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ శ్రీరామ రక్షా. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ సమిండ్ల శ్రీనివాస్ శివ కేసరి బాబు శ్రీరాముల సత్య నారాయణ శ్రీధర్ రెడ్డి మహేందర్ మండల మరియు పట్టణ అధ్యక్షుడు ఏలేటి అనిల్ కుమార్ ఆనంద్ రావు తుమ్మ గంగాధర్ తేలు రాజు జగిత్యాల ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావుపట్టణ ఉప అధ్యక్షుడు వొళ్ళెం మల్లేశం %దీ=ా % సీనియర్ నాయకులు శీలం ప్రవీణ్ కమలాకర్ రావు చింతల గంగాధర్ వెంకటేశ్వర రావు దయాల మల్లారెడ్డి కొరుగంటి రాము వనమాల నిరంజన్ బోగ గంగాధర్ నక్క గంగాధర్ రాగుల రాజు సాగి సత్యం రావు మల్లేశం విజయ రామ రావు ముసిపట్ల లక్ష్మీ నారాయణ ఎల్లా రాజన్న కిషోర్ నాదేం శంకర్ రవి గంగారం మల్లేశం గంగారెడ్డి సాంబారి గంగాధర్ జలంధర్ రిజ్వాన్ గంగ రావు శ్రీనివాస్ గౌడ్ గంగిపెల్లి వేణుమాధవ్ పెండం గంగాధర్ ప్రశాంత్ రావు లక్ష్మణ్ రావు సాగర్ రావు సందకరి సురేష్ గాజుల శ్రీను తోట మహేష్ బాలే చందు లింగన్న భాస్కర్ నాయక్ సుమన్ మోహన్ నీలి ప్రతాప్ ప్రణయ్ అరవింద్ బత్తిని లింగన్న పోచమల్లు రాజేష్ నారపాక రవీందర్ చేనే తిరుపతి యోహాన్ వెంకట్ నవదీప్ రమేష్ జూనెడ్ జవీద్ చరణ్ వేణు శరత్ లోకేష్ మణి ఇమ్రాన్ రఫీక్ మహిళ నాయకులు అనురాధ లత కవిత సత్తెమ్మ సరిత బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు నాయకులు యువకులు మహిళలు నాయకులు యువకులు మహిళలు తదితరులు రైతులు నాయకులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# నందిగామలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నమస్తే ఇందూర్ న్యూస్ నందిగామ**
ప్రధానమంత్రి ఆవాస యోజన 2.0 ప్రారంభం పేదవాడి సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వ అంకితభావం కేంద్ర%–%రాష్ట్ర ప్రభుత్వాల కలయికతో లబ్ధిదారులకు భారీ ప్రయోజనం నందిగామ పట్టణం పాత బస్టాండ్ సెంటర్ బాబు జగజీవన్ రామ్ భవనంలో ప్రధానమంత్రి ఆవాస యోజన 2.0 ఘనమైన ప్రారంభోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్యఅతిథిగా హాజరై అధికార యంత్రాంగం మరియు కూటమి నేతలతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ం పేదవారికి గృహ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా 1,50,000 రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 1,00,000 రూపాయలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులనుంచి 27,000 రూపాయలు %×నూా% కింద 12,000 రూపాయలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ కానున్నట్లు వివరించారు అదేవిధంగా అర్బన్ లోకల్ బాడీ (%ఖూదీ%) ప్రాంతాల్లో 2,50,000 మరియు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (%ఖణూా%) ప్రాంతాల్లో 2,89,000 వరకు ప్రయోజనాలు అందనున్నాయని తెలిపారు కూటమి ప్రభుత్వం పేదవాడి సంక్షేమానికి కట్టుబడి ఉందని కూడు%–%గూడు%–%గుడ్డ అనే నినాదంతో సామాన్యుడి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించిన నటసార్వభౌమ నందమూరి తారకరామారావు వారసత్వాన్ని ప్రభుత్వం కొనసాగిస్తున్నదని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అప్పుల భారంలో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో అభివృద్ధి%–%సంక్షేమం అనే రెండు కళ్ల సిద్ధాంతంతో ముందుకు సాగుతున్నామని సౌమ్య తెలిపారు ఈ సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ అలాగే సంబంధిత శాఖ మంత్రివర్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ప్రధానమంత్రి ఆవాస యోజన 2.0 ప్రారంభంతో నందిగామ ప్రాంతంలో పేదల గృహాల కల మరింత చేరువైందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెటింగ్ కమిటీల ఉపాధ్యక్షులు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోటా వీరబాబు మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు వివిధ హోదాల డైరెక్టర్లు నీటి సంఘం అధ్యక్షులు వివిధ హోదాల కూటమి నేతలు అధికార యంత్రాంగం లబ్ధిదారులు పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు పార్టీ సానుభూతిపరులు పెద్ద ఎత్తున ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# నందిగామ లో హెల్మెట్ పై ఏసీపీ ఆధ్వర్యంలో అవగాహన

**నమస్తే ఇందూర్ న్యూస్ నందిగామ**
నందిగామ పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్ ధరించండి ఇంటికి క్షేమంగా వెళ్ళండి అని హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏసీపీ తిలక్ సీఐ వైవిల్ నాయుడు పాల్గొన్నారు నందిగామ ఏసిపి తిలక్ సీఐ వైవిఎల్ నాయుడు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదం జరిగిన సమయంలో ప్రాణ నష్టం జరగకుండా ఉంటుందని దీన్ని గ్రహించి ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.ఏసీపీ తిలక్ మాట్లాడుతూ హెల్మెట్ లేని సమయంలో ప్రమాదం జరిగితే ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు చిన్నపాటి నిర్లక్ష్యం కారణంగా విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని, అర్జెంటు అవసరం కూడిన ప్రయాణంలో ఖచ్చితంగా మనతో హెల్మెట ద్విచక్ర వాహనం ముందు ఉన్న వారిపై వెనక కూర్చున్న వారిపై ఉండడం ద్వారా అనుకోని ప్రమాదాల నుంచి మనం తప్పించుకునే అవకాశాలు 100% ఉంటాయని కాబట్టి విధిగా హెల్మెట్లు ధరించాలంటూ నందిగామ హైవే లో వై జంక్షన్ దగ్గర కార్యక్రమం నిర్వహించారు వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణం చేసే వారికి గులాబీలు ఇచ్చి ఇలాగే కొనసాగాలని అందరికీ ఆదర్శంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో నందిగామ ట్రాఫిక్ పోలీసులు ఎస్ఐ నరేష్ సిబ్బంది పాల్గొన్నారు



# మచ్చాపూర్ అభివృద్ధికి మమత హామీ

**– సేవే లక్ష్యంగా సర్పంచ్ అభ్యర్థి వేల్పుల మమత**

**నమస్తే ఇందూర్: గీసుగొండ**
మచ్చాపూర్ గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న వేల్పుల మమత, ప్రజల అభివృద్ధి ఆశయాలను కేంద్రీకరించిన ప్రణాళికలను గ్రామస్తుల ముందుంచారు. "మీ ఆశ%ొ% మా శ్వాస" అనే నినాదంతో సాగుతున్న తన ప్రచారంలో, గ్రామంలోని ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకురావడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. మమత మాట్లాడుతూ 15 ఏళ్లుగా తమ కుటుంబం ప్రజల సేవలో ఉన్నదని, ఇక ముందు కూడా అదే శ్రద్ధతో గ్రామ సమస్యలను ఎదుర్కొంటామని తెలిపారు. ముదిరాజ్ వాడలో మురుగునీటి నిల్వ సమస్య, డ్రైనేజీ పునరుద్ధరణ, వీధి దీపాల మరమ్మత్తు, గ్రామ శుభ్రతు ఇవన్నీ ప్రాధాన్యతగా తీసుకుంటానని చెప్పారు. కోతుల, కుక్కల బెడదకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. రాంపూర్ పల్లె చెరువు మత్తడి ఎత్తు పెరగడంతో మచ్చాపూర్ రైతుల 40 ఎకరాల భూములు మునిగిపోతున్నాయని, దీనికి పరిష్కారంగా మత్తడి ఎత్తు తగ్గించే చర్యలు తీసుకుంటానని తెలిపారు. జనన, మరణ, వివాహ ధృవీకరణ పత్రాలను 7 రోజుల్లో అందించేలా గ్రామ వ్యవస్థను బలపరుస్తానని చెప్పారు. అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, కొత్త మరుగుదొడ్లు, మహిళా సమాఖ్య భవనం నిర్మాణయి ఇవన్నీ ప్రాధాన్యంగా చేపడతానని తెలిపారు. కొత్తగా కొనుగోలు చేసిన బొడ్రాయి స్థలంలో గార్డెన్ ఏర్పాటు చేయడం, హనుమాన్, నాగేంద్రస్వామి, కాటమయ్య, పోచమ్మ, పెద్దమ్మ, ఎల్లమ్మ ఆలయాల వద్ద సోలార్ లైట్లు ఏర్పాటు చేయడం, రజకుల ఆరాధ్యదైవం



మడేలయ్య దేవాలయ నిర్మాణానికి కృషి చేయడం కూడా తన ప్రణాళికలో భాగమని చెప్పారు. హిందూ, ముస్లిం, దళిత స్మశాన వాటికల అభివృద్ధి, యువతకు వృత్తి శిక్షణ కేంద్రాల ఏర్పాటు, గ్రామంలో చిన్న గ్రంథాలయం ప్రారంభం, ఆస్తి%-%కుటుంబ వివాదాల పరిష్కారం కోసం పెద్దల కమిటీ ఏర్పాటు వంటి కీలక అంశాలను వివరించారు. ఇల్లు లేని పేదలకు 308 సర్వే నంబర్‌లో పట్టాలు మంజూరు చేయాలని గ్రామసభలో తీర్మానం చేయిస్తానని చెప్పారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి సేవలను అందిస్తామని తెలిపారు. దసరా రోజున పాలపిట్ట దర్శనం, బొడ్రాయి ఉత్సవాలు, జమ్మి పూజ వంటి సంప్రదాయాలను మళ్లీ ప్రారంభిస్తామని చెప్పారు. మచ్చాపూర్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి కార్యాలయం, మంత్రి కొండా సురేఖ సహకారంతో ప్రత్యేక నిధులు తీసుకురావడంపై కృషి చేస్తానని మమత వెల్లడించారు. చివరిగా, "పదవి లేకున్నా మా కుటుంబం ప్రజల మధ్యే ఉంటుంది%ొ% మీ సేవలో నిలబడేందుకు నాకు మరో అవకాశం ఇవ్వండి" అంటూ ఎస్ఎల్.నం%-%1 ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామస్థులను కోరారు.

# చిన్నమల్లారెడ్డి లో కాంగ్రెస్ నాయకుల ఇంటింట ప్రచారం..

**(నమస్తే ఇందూర్) కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 09:**
కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి నీలం లక్ష్మీ రాజు కు మద్దతు గా మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ గా నీలం లక్ష్మీ రాజు ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను వివరించారు.



కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిని సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామం మరింతగా అభివృద్ధి చెందుతుందని వివరించారు. ఈ కార్యక్రమం లో డిసిసి లీగల్ సెల్ జిల్లా ప్రెసిడెంట్ దేవరాజ్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గోనె శ్రీనివాస్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ పంపరీ లక్ష్మణ్,జనరల్ సెక్రటరీ కిరణ్,మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ, రాజాగౌడ్, మాజీ సర్పంచ్ రామాగౌడ్, మాజీ కౌన్సిలర్ చాట్ల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ సర్పంచ్ గా తాటిపర్తి రాజవ్వ ఏకగ్రీవం

**నమస్తే ఇందూర్ జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం డిసెంబర్ 9**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి రాజవ్వ ఏకగ్రీవంగా ఎన్నికైనారు





కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ తాటిపర్తి శైలేందర్ రెడ్డి మాతృమూర్తి రాజవ్వ ఏకగ్రీవంతో కొండాపూర్ గ్రామంలో ప్రజలు సంబరాలు జరుపుకున్నారు అలాగే పెగడపల్లి మండలం రావులపల్లె సర్పంచ్ గా అమీర్ శెట్టి లక్ష్మీనారాయణ ( మల్లారెడ్డి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మండలంలోని రాజరాం పల్లి సర్పంచ్ గా ఇస్లావత్ రమేష్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అలాగే బీర్పూర్ మండలం దోనూరు గ్రామపంచాయతీ సర్పంచ్ గా దాసరి పురుషోత్తం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు వీరి పైన నామినేషన్ వేసిన వారు స్వచ్ఛందంగా తప్పుకోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు తెలియజేశారు

# గీసుకొండలో సంచలన నిర్ణయం ఇల్లు లేని ప్రతి కుటుంబానికి రూ.3 లక్షల గృహసహాయం

**– అల్లం బాలకిషోర్ రెడ్డి**

**నమస్తే ఇందూర్, గీసుకొండ:**
గీసుకొండ మండల ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తున్న అల్లం బాలకిషోర్ రెడ్డి మరో మహత్తర సేవా కార్యక్రమాన్ని ప్రకటించారు. మండలంలోని ఇల్లు లేని పేద కుటుంబాల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన, వారి కష్టాలు చూస్తూ మనసుకు తాకినట్లు



వెల్లడించారు. "వర్షం పడితే కాగితపు పైకప్పు కింద వణికే కుటుంబాలు%ొ% వారి బాధ నాకు నిద్రపట్టనివ్వలేదు. వారికి గౌరవంగా జీవించే ఓ ఇంటిని అందించటం నా మొదటి కర్తవ్యం" అని ఆయన భావోద్వేగంగా తెలిపారు. అల్లం బాలకిషోర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గీసుకొండ మండల పరిధిలోని ప్రతి ఇల్లు లేని కుటుంబానికి రూ.3 లక్షల గృహసహాయం దశలవారీగా అందజేయనున్నట్లు ప్రకటించారు. ఇందుకోసం ప్రత్యేక బృందం గ్రామాల వారీగా ఇంటింటికీ వెళ్లి, పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులను గుర్తించనుంది. అభివృద్ధి పనులు మాత్రమే కాదు, మానవీయతే తన సేవా కార్యక్రమాల పునాది అని బాలకిషోర్ రెడ్డి స్పష్టం చేశారు. "పదవులు కాదు%ొ% ప్రజల నమ్మకమే నాకు బలం. గీసుకొండలో ఎవరూ ఇల్లు లేకుండా ఉండకూడదు," అని ఆయన తెలిపారు. అల్లం బాలకిషోర్ రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రాంతీయులు అభినందిస్తూ,"ఇది మాట కాదు%ొ% నిజమైన సేవ" అని ప్రశంసిస్తున్నారు.

# ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో బిఆర్ఎస్ నాయకులు పండ్ల పంపిణీ

**– బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్**

**ఆర్మూర్, నమస్తే ఇందూర్ డిసెంబర్ (09)**
బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్ర నాయకులు రాజేశ్వర్ రెడ్డి



సూచలనతో ఈ రోజున విజయ్ దివాస్ సందర్భంగా పూజ నరెంధర్ బిఆర్ఎస్ పార్టీ ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు పూజ నరేందర్ ఆధ్వర్యంలో ఆర్మూర్ పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి ఈ సందర్భంగా పూజ నరేందర్ మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ సాధన కోసం ఎంతో కృషిచేసి తెలంగాణ వచ్చుడు కేసీఆర్ సచ్చుడు అనే నిదానంతో ఢిల్లీ పీఠని గడగడ లాడించి చిన్న దినమే డిసెంబర్ 9, చరిత్రలో ఎన్నో తేదీలు ఉంటాయి కానీ తెలంగాణ తలరాతను మార్చిన చరిత్ర డిసెంబర్ 9, నాడు డిసెంబర్ 9 నా వేసిన విత్తనమే నేడు మనం అనుభవిస్తున్న స్వరాష్ట్ర ఫలం, ఎందరో మేధావులు విద్యార్థి అమరవీరుల త్యాగఫలమే నేటి తెలంగాణ, ఆర్మూర్ పట్టణ ప్రజలకు యావత్ తెలంగాణ ప్రజలందరికీ ఇట్టి సందర్భంగా విజయ దివాస్ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మాలిక్ బాబా,మైనారిటీ నాయకులు మాజీ కో ఆప్షన్ మెంబర్ అజీమ్, లతీఫ్, అహ్మద్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ తోనే నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్

**దంతాలపల్లి నమస్తే ఇందూర్ :**
బిఆర్ఎస్ తోనే నిజమైన సమగ్ర అభివృద్ధి సాధ్యం. గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు దుబ్బాకుల



సునీత వెంకన్న, గెలిపించి అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని సూచించారు. ప్రతి కార్యకర్త క్రమశిక్షణ అంకిత భావంతో పనిచేస్తూ పార్టీ గెలుపుని లక్ష్యంగా పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. దంతాలపల్లి మండల కేంద్రంతో పాటు కుమ్మరి కుంట్ల, రేపోని, రామంజపురం గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థుల గెలుపును ఉద్దేశించి మంగళవారం మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ పాలనలో అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రభావం మరోసారి గ్రామాల్లో స్పష్టంగా కనిపిస్తున్నదని కేసీఆర్ హాయ్ అంకె మళ్లీ ఓటర్లు మొగ్గు చూపుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి దుబ్బాకల సునీత వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ధర్మారపు వేణు, రైతు సమన్య సమితి మండల కోఆర్డినేటర్ వల్లద్రి మల్లారెడ్డి,

# తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఆర్ అండ్ బి అధికారులు..

**(నమస్తే ఇందూర్) కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 09:**
కలెక్టరేట్ లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం ఆర్ అండ్ బి అధికారులు ఆవిష్కరించారు. 12 అడుగుల ఎత్తులో విగ్రహం, బేస్‌మెంట్ 4 అడుగులు, విగ్రహం కింద ఉండే 2



అడుగుల పీఠం తో కలిపి మొత్తం 18 అడుగుల ఎత్తు కలిగిన తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించిన ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ జన్మదిన వేడుకలు..

**గంభీరావుపేట డిసెంబర్ 09 నమస్తే ఇందూర్**
గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ స్థూపం వద్ద మంగళవారం రోజున మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గాండ్ల బాలలక్ష్మి, మల్యాల రాజ్వీర్, సోషల్ మీడియా కన్వీనర్ గౌరీ శంకర్, బంగ్లా రాజు గౌడ్, గోపగారి లక్ష్మీనారాయణ గౌడ్, వేషాల వెంకటి, లక్కం నాంపల్లి, గుడి కాడి బాలయ్య, శంకర్, చందు గౌడ్, సంతోష్ తో పాటు పలువు నాయకులు పాల్గొన్నారు.

# కెసిఆర్ దీక్ష వలన సాధించిన తెలంగాణ..

**(నమస్తే ఇందూర్) నిజామాబాద్ జిల్లా భీంగల్ డిసెంబర్ 09:**
భీంగల్ మండల కేంద్రంలో మాజీ మంత్రి బాల్కొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి తెలంగాణ కోసం ఆనాడు తెలంగాణ ముద్దుబిడ్డ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు ప్రాణానికి తెగించి ఆనాడు నిరాహార దీక్ష తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలకి లెక్కచేయకుండా దీక్ష చేయడం వలన కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ ఇవ్వగా తప్పలేదు తెలంగాణ



సాధన కోసం ఉద్యోగస్తులు ఉపాధ్యాయులు యువకులు అనేక సంఘాలు కులాలు కలిసి పోరాటం చేస్తే తెలంగాణ సాధించినమని ఈరోజు భీంగల్ మండల కేంద్రంలో బాల్కొండ శాసనసభ్యుడు వేముల ప్రశాంత్ రెడ్డి చెప్పడం జరిగింది . ఆనాడు ఆంధ్ర పాలకులు మన రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన తెలంగాణ రాష్ట్రం అవసరం లేదని పదేపదే అధిష్టానం కి చెబుతూ కాంగ్రెస్ నాయకులు వాళ్ళ స్వార్థానికి రాష్ట్రం అవసరం లేదని తేల్చి చెప్పిన తెలంగాణ ఉద్యమం తన భుజాల ఏసుకొని కెసిఆర్ బలమైన నాయకుడు కృషితోనే తెలంగాణ రాష్ట్రం సాధించినామని చెప్పారు గడిచిన 10 సంవత్సరాల కెసిఆర్ పాలనలో కరెంట్ విషయం గానీ వ్యవసాయ రైతులకు యూరియా గానీ ఎప్పుడు ఏ కొరత లేకుండా అందజేయడం జరిగిందని ఇవ్వాలా కరెంట్ విషయాన్ని వ్యవసాయ రైతులకు యూరియా విషయం గానీ పెన్షన్ విషయం గానీ కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలకి పాల్పడుతుందని ఆరోపించారు ఇప్పుడున్న సర్పంచ్ ఎలక్షన్లో ప్రజలు ఆలోచించి టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని వేముల ప్రశాంత్ రెడ్డి కోరారు.

# మొదటి దశ పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి..

**(నమస్తే ఇందూర్) కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 09:**
గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మొదటి దశలో ఎన్నికలు జరిగే మండలాల పోలింగ్ సిబ్బంది తుది ర్యాండమైజేషన్ ప్రక్రియను మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్



ఆశిష్ సాంగ్వాన్ జనరల్ అబ్జర్వర్ సత్యనారాయణ రెడ్డి సమక్షంలో నిర్వహించారు. ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. 157 గ్రామ పంచాయతీలు , 1444 వార్డులలో ఎన్నికల గురించి అవసరమైన 1457 టీంలు ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న గ్రామ పంచాయతీలకు సంబంధించి ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుమోహన్,సిపిఓ డిపిఓ ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# జాతీయస్థాయి కరాటే పోటీల్లో స్వర్ణం సాధించిన సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థి

**నమస్తే ఇందూర్ భద్రాది కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 9 ..**



చుంచుపల్లి మండలం, ధన్బాద్ గ్రామపంచాయతీలో గల సెయింట్ జోసెఫ్ హై స్కూల్ నందు 4వ తరగతి సిహెచ్ చదువుతున్న సిహెచ్ జైదీప్ ఈనెల 7న వర్తక సంఘ భవనం ఖమ్మం జిల్లా 30 %ష్ట్ర% నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీల్లో మాస్టర్ సిహెచ జయదీప్ కరాటే ఈవెంట్ లో స్వర్ణం సాధించాడు ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ విద్యార్థి అభినందించారు అంతేకాకుండా రాబోయే రోజుల్లో జాతీయస్థాయి పోటీల్లో మరెన్నో పథకాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు

# 10 మండలాల్లో నిషేధాజ్ఞలు అమలు మద్యం దుకాణాలు మూసివేత..

**(నమస్తే ఇందూర్) కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 09:**
కామారెడ్డి జిల్లాలో ఈనెల 11 వ తేదీన (గురువారం) జరగనున్న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల ప్రచారంపై అధికారులు కీలక ఆదేశాలు జారీ చేశారు. తొలి విడత ఎన్నికలు జరిగే 10 మండలాల పరిధిలో నేటి సాయంత్రం 5:00 గంటల (17:00 గంటలు వరకు మాత్రమే అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముగించాలని స్పష్టం చేశారు. ఆ తర్వాత బహిరంగ ప్రచారానికి అనుమతి ఉండదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికల దశలు 1, 2, 3, ఎన్నికల ప్రచార ముగింపు సమయాల ప్రకటన రాష్ట్ర గ్రామ పంచాయతీ ఎన్నికల దశలు-1, 2, మరియు 3, లకు సంబంధించి ఎన్నికల ప్రచారం ముగిసే తేదీలు, సమయాలు క్రింది విధంగా నిర్ణయించబడినవి:

1. దశ ఎన్నికల ప్రచారం 09.12.2025 సాయంత్రం 5.00 గంటలకు ముగియవలసి ఉంటుంది.
2. దశ ఎన్నికల ప్రచారం 12.12.2025 సాయంత్రం 5.00 గంటలకు ముగియవలసి ఉంటుంది.
3. దశ ఎన్నికల ప్రచారం 15.12.2025 సాయంత్రం 5.00 గంటలకు ముగియవలసి ఉంటుంది.

పోలింగ్ తేదీలకు 48 గంటల ముందు అమల్లోకి వచ్చే 'నిశ్శబ్ద కాలం నిబంధనల ప్రకారం, పై తేదీల తర్వాత ఎటువంటి విధమైన ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదు. ఉల్లంఘన జరిగిన పక్షంలో ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తీసుకోబడును.?నిషేధాజ్ఞల అమలు: ఎన్నికల సజావుగా నిర్వహణ కోసం ఇప్పటికే 10 మండలాల్లో నిషేధాజ్ఞలు ఈరోజు సాయంత్రం 5 గంటల నుండిఅమలులోకి వస్తాయి. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నిషేధం.?మద్యం దుకాణాలు బంద్: ఈరోజు సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ మరియు ఓట్ల లెక్కింపు ముగిసే వరకు ఈ ప్రాంతాలలో అన్ని మద్యం దుకాణాలను మూసివేయాలని అధికారులు ఆదేశించారు.
?పోలింగ్ వివరాలు: పోలింగ్ డిసెంబర్ 11వ తేదీ, గురువారం ఉదయం 7:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహించబడుతుంది ?ఓట్ల లెక్కింపు: పోలింగ్ ముగిసిన అనంతరం, అదే రోజు (డిసెంబర్ 11న) సాయంత్రం ఓట్ల లెక్కింపు ఫలితాల వెల్లడి జరుగుతుంది.

# అమ్రాబాద్ లో నాలుగు వార్డులు బిజెపి ఏకగ్రీవం

**నమస్తే ఇందూర్, అమ్రాబాద్ మండల రిపోర్టర్ జి.సరిత**




అమ్రాబాద్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎలక్షన్లో నాలుగు వార్డులు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థులు 1.చిగుర్ల నాగమ్మ గారు 2.ఎలిజాల శిరీష గారు 3.రాట్లావత్ మహేష్ నాయక్ గారు 4.టేకులపల్లి రజిత యాదవ్ గారు
ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా బిజెపి నాయకులు శాలువాతో వారిని సత్కరించి స్వీట్లు పంచి బాణసంచా కాలుస్తూ ఆనందోత్సవంలో పాల్గొన్నారు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు గారు జిల్లా నాయకులు గోలి రాజుగారు అమ్రాబాద్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ గారు సీనియర్ నాయకులు నోముల చంద్రయ్య గౌడ్ నోముల శంకర్ గౌడ్ గారు నోముల పరమేష్ గౌడ్ జబ్బు కృష్ణ యాదవ్ భోగరాజు శంకర్ నోముల రాజు గౌడ్ ఎర్ర గిన్నెల నోముల రమేష్ గౌడ్ నోముల శంకర్ గౌడ్ వెంకటేష్ చారి శ్రీనివాసాచారి బట్టి పరమేష్ టేకులపల్లి మల్లేష్ యాదవ్ కుంభం అరుణ్ గౌడ్ నోముల రాములు గౌడ్ సురకారపు భరత్ వెంకన్న తోపాటు వివిధ పార్టీల నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు బిజెపి అభిమానులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు

# స్థానిక ఎన్నికల్లో బరిలోకి దిగిన బంజారా ఆడబిడ్డ

**- దశాబ్ద కాలం నుంచి వార్డు మెంబర్**

**నమస్తే ఇందూర్, అమ్రాబాద్ మండల రిపోర్టర్ జి.సరిత**



నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట ( బ్రహ్మగిరి ) గ్రామ పంచాయతీ నుండి మనకు తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పాటు అయినప్పటినుంచి ఇప్పటి వరకు అంటే దశాబ్ద కాలం నుంచి వార్డు మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన రామావత్ సుశీల ఈ సారి స్థానిక ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగాలని అనుకుంది. కాని తనకు రాజకీయ జీవితాన్ని ఇచ్చిన %దీ=వా% పార్టీ మీద ఉన్న అభిమానం తో మరియు కటకం మహేష్ మాజీ ఉప సర్పంచ్ మరియు ఎడ్ల శేఖర్, తిమ్మన్న ( %దీ=వా% సీనియర్ నాయకులు ) మాట కాదనకుండా మళ్లీ %దీ=వా% పార్టీ తరుపున 9 వ వార్డు మెంబర్ అభ్యర్థి గా ఆఖరి రోజు నామినేషన్ వేసి దోమలపెంట ( బ్రహ్మగిరి ) మాజీ ఉప సర్పంచ్ కటకం మహేష్ ఆధ్వర్యంలో ఎలక్షన్ రిటర్న్ అధికారులు అయిన తిరుపతయ్య, శివ శంకర్ కు తన నామినేషన్ పత్రాలను అందజేశారు. తనకు పదవి ముఖ్యం కాదని గ్రామ సంక్షేమమే ముఖ్యమని పదవి ఉన్నా లేకున్నా గ్రామ సేవకురాలినై ఉంటానని చెప్పారు

# రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లర్లను అరెస్టు చేయాలి

**- బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**

**నమస్తే ఇందూర్ కరీంనగర్ డిసెంబర్ 09**
చొప్పదండి మరియు మానకొండూరులోని కొందరు రైస్ మిల్లర్లు క్వింటాల్కు 5 కేజీల తరుగు దాన్యం ఇస్తూ 41 కి బదులు 43 కేజీల బ్యాగు తూకం వేస్తున్నప్పటికీ లారీకి పది క్వింటాళ్లు అదనంగా డిమాండ్ చేస్తూ ధాన్యం దిగుమతి చేసుకోవడం లేదని జిల్లా కలెక్టర్ తక్షణం స్పందించి సదరు రైస్ మిల్లులను బ్లాక్లిస్టు చేయడంతో పాటు మిల్లర్ల గోదాములలోని బ్యాగులను తనిఖీ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.బిజెపి చొప్పదండి పట్టణ అధ్యక్షుడు చిల్లా శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ మేరకు చొప్పదండి తాసిల్దార్ కార్యాలయంలో బీజేపీ నాయకులతో కలసి చొప్పదండి మాజీ ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సివిల్ సప్లైస్ అధికారులు రైస్ మిల్లర్ల తో కుమ్మక్కవడం వల్లనే రైస్ మిల్లర్లు రైతులను , కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఖాతారు చేయడం లేదని జిల్లాలో అదనపు తూకం వేస్తూ తరుగు పేరుతో దోపిడీ చేస్తున్న ఏ ఒక్క రైస్ మిల్లర్ పై సివిల్ సప్లై అధికారులు చర్య తీసుకున్న దాఖలా లేకపోవడమే ఎందుకు నిదర్శనమని కృష్ణారెడ్డి ఆరోపించారు. గత పది రోజులుగా చెప్పదండి మండలం నుంచి కొన్ని రైస్ మిల్లులకు వెళ్తున్న ధాన్యంపై రైస్



మిల్లర్లు తరచూ పేజీలు పెడుతున్న అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఇటీవల రైతులు ధర్నా చేసినప్పటికి అధికారులు ఎందుకు చోద్యం చూస్తున్నారో జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఇప్పటికైనా రైస్ మిల్లర్ల దోపిడీ అరికట్టకపోతే రైతుల ప్రత్యక్ష ఆందోళనలు ఎదుర్కోవాల్సి ఉంటుందని సింగిరెడ్డి కృష్ణారెడ్డి హెచ్చరించారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, బిజెపి మాజీ మండల అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ గౌడ్, చల్లా అనూష్ పటేల్, గుండేటి శివ, వడ్లూరి సుధాకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు

# కేసీఆర్ ఆమరణ దీక్షే తెలంగాణకు ప్రాణం పోసింది

**- 60 ఏళ్ల కల సాకారమైన డిసెంబర్ 9ను హనుమకొండలో ఘనంగా జరుపుకున్న బీఆర్ఎస్**

**నమస్తే ఇందూర్: హనుమకొండ,**
2009లో 11 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన (డిసెంబర్ 9) రప్పించిన బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)ను 'పుట్టిన నేల కోసం 14 ఏళ్లు అలుపెరగని పోరాట యోధుడు'గా కొనియాడుతూ హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం 'విజయ్ దివస్'ను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉదయం అంతా నివాళులు %-% సాయంత్రం భావోద్వేగ సభ అంబేద్కర్ సర్కిల్‌లో డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి, ఏకశిలా పార్క్‌లో ప్రొఫెసర్ జయశంకర్ సర్ విగ్రహానికి, బాలసముద్రం పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి, అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆకాశంలో బెలూన్లు ఎగరవేసి, టపాసులు పేల్చి, బైక్ ర్యాలీ నిర్వహించారు. సాయంత్రం జిల్లా కార్యాలయంలో జరిగిన బహిరంగా సమావేశంలో వ్యాసరచన పోటీల్లో గెలిచిన 10 మంది విద్యార్థులను, తెలంగాణ ఉద్యమంలో 'గాంధీ టు గాంధీ' పాదయాత్ర చేసిన డాక్టర్లు నాగేంద్రబాబు, శ్రీధర్ రాజు, జగదీష్వర్ ప్రసాద్, మోహన్ రావు, మధుకర్‌లను శాలువా-మెమొంటోలతో



సత్కరించారు. "ఒక్క రక్తపు బొట్టు పడకుండా తెలంగాణ తెచ్చిన ఏకైక నాయకుడు కేసీఆర్" సమావేశంలో దాస్యం వినయ్ భాస్కర్, సిరికొండ మధుసూదనాచారి, దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ - "14 ఏళ్లు పదవులు త్యాగం చేసి, 11 రోజుల ఆమరణ దీక్షతో తెలంగాణ తెచ్చిన మహానేత కేసీఆర్ ఒక్కడే" - "గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని నడిపి, 25 లక్షల మందితో వరంగల్‌లో దేశ చరిత్రలోనే అతిపెద్ద సభ పెట్టిన ఘనత కేసీఆర్‌దే" - "జయశంకర్ సర్ కలను నిజం చేసిన ఏకైక నాయకుడు కేసీఆర్" - "10 ఏళ్ల పాలనలో నీళ్లు-నిధులు-నియామకాలు తెచ్చి తెలంగాణను దేశంలో నంబర్-1 చేశారు" అని కొనియాడారు."రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అప్పులు పెరిగాయి, ఆదాయం పడిపోయింది, 420 హామీలు, 6 గ్యారంటీలు అమలు కాలేదు, పేదల ఇళ్లు కూల్చివేతలు, హైడ్రా బెదిరింపులు మినహా ఏమీ లేవు" అని నేతలు మండిపడ్డారు. చివర్లో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ తెలంగాణ పోరాట గీతాలు, గద్దర్-అందెశ్రీ పాటలు ఆలపించి భావోద్వేగాన్ని నింపారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా మొదటి విడత ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేయాలి..

**-రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

**(నమస్తే ఇందూర్) కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 09:**
2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు-2025 సందర్భంగా ఈ నెల 11వ తేదీన జరగనున్న మొదటి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఎన్నికల సంఘం కమిషన్ సభ్యులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, సాధారణ, వ్యయ పరిశీలకులు, జిల్లా పంచాయతీ అధికారులతో ఎన్నికల నిర్వహణ, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు తీసుకోవలసిన చర్యలు, ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నిక, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఓటర్ల ప్రభావిత



అంశాలను అరికట్టడంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి విడతలో రాష్ట్రంలోని 3 వేల 834 గ్రామపంచాయతీ సర్పంచ్, 27 వేల 628 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఇందు కొరకు 37 వేల 562 పోలింగ్ కేంద్రాలలో 56 లక్షల 19 వేల 430 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. సర్పంచ్ స్థానానికి 12 వేల 960 మంది, వార్డు సభ్యుల స్థానానికి 65 వేల 455 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని తెలిపారు. పంచాయతీ ఎన్నికలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ సమయాలలో జాగ్రత్తలు వహించాలని, ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ , జిల్లా ఎస్పీ , సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నిర్వహించడానికి పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికలు నిర్వహించే అధికారులకు పోలింగ్, ఇతర పోలింగ్ అధికారులకు శిక్షణ అందించి పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని, ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలలో సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. ఆయా మండల కేంద్రాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో కౌంటర్లు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు, పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నిక సజావుగా జరిగేలా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ మొదటి విడత ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి, అభివృద్ధి చేసి చూపిస్తా: మాలోత్ అలీ బాబు

**- ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని గాండ్లగూడెం గ్రామస్తులకు విజ్ఞప్తి**

**అశ్వారావుపేట, డిసెంబర్ 9 (నమస్తే ఇందూర్):**
అశ్వారావుపేట మండలంలోని గాండ్లగూడెం పంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాలోత్ అలీ బాబు పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ అభివృద్ధిపై పలు కీలక హామీలు ఇస్తూ, తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.మాలోత్ అలీ బాబు మాట్లాడుతూ, "ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా" అని బలంగా చెప్పారు. గాండ్లగూడెం గ్రామ పంచాయతీ అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేస్తానని మాటిచ్చారు. కేవలం ఎన్నికల హామీలు ఇవ్వడం కాకుండా, గ్రామస్థాయిలో నిజమైన మార్పును తీసుకురావడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సమగ్రాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టకుండా పారదర్శకంగా పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి నిర్ణయంలోనూ గ్రామ ప్రజల భాగస్వామ్యాన్ని తీసుకుంటానని తెలిపారు.ఈ నేపథ్యంలో, గ్రామస్తులు తమ ఓటు హక్కు వినియోగించుకుని, తమకు కేటాయించిన 'ఉంగరం' గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మాలోత్ అలీ బాబు విజ్ఞప్తి చేశారు.



# ఘనంగా విజయ్ దివాస్ వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో సంబరాలు

నమస్తే ఇందూర్

డిసెంబర్ 9 చరిత్రలో నిలిచిపోయే రోజుఎందుకంటే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలక మలుపు తిరిగిన ఈరోజు డిసెంబర్ 9వ తేదీని 'విజయ్ దివాస్'గా ఘనంగా నిర్వహించుకోవాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు వేములవాడ పట్టణంలోని బిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా సినియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,నిమ్మశెట్టి విజయ్,రామతీర్థపు రాజు లు మాట్లాడుతూ కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గి, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజే డిసెంబర్ 9 అని నాయకులు గుర్తుచేశారు.ఆరోజున తెలంగాణ ప్రజలు రోడ్లపైకి వచ్చి బాణసంచాలు కాల్చుతూ సంబరాలు జరుపుకున్నారనీ తెలియజేశారు.కేసీఆర్ 11 రోజుల దీక్ష ఫలించిన డిసెంబర్ 9ని విజయం సాధించిన రోజుగా.. ఆందుకే 'విజయ్ దివాస్' పేరుతో పండుగలా జరుపుకున్నామని అన్నారు.ఆయన 2009. డిసెంబర్ 9 రోజే 60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షకు కేసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష వలన ఒక రూపం వచ్చిందని నాయకులు పునాద్ఘాటించారు అంతటి ఘనమైన చారిత్రక ఘట్టాన్ని మరోసారి స్మరించుకుంటూ, ఆనాడు కెసిఆర్ తెలంగాణ కోసం చేసిన త్యాగాన్ని గుర్తుచేస్తూ, ప్రత్యేక రాష్ట్ర ప్రకటన సిద్ధించిన రోజును విజయ సూచికగా భావిస్తూ పింకు బెలూన్ లు గాలిలో ఏగరేశారు.తదనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ రాజ్యంగంలో ఆర్టికల్ 3ని పోందుపర్చడం వలనే పార్లమెంట్ లో బిల్లు ఆమోదించి నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆయనను స్మరిస్తూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించమన్నారు రాజన్న భక్తులకు,యాచకులకు పండ్లు పంపిణీ కూడా చేశారు నాయకులు మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ దీక్ష, తెలంగాణ పోరాటం, విద్యార్థుల త్యాగాలను ప్రజలకు, భవిష్యత్ తరాలకు గుర్తుచేయాలనీ పిలుపునిచ్చారు.2001లో టిఆర్ఎస్ ఏర్పాటు చేసి డిప్యూటీ స్పీకర్ పదవికి,ఎమ్మెల్యే పదవికి కెసిఆర్ రాజీనామా చేశారు.2004 లో టిఆర్ఎస్తో కాంగ్రెస్ పోత్తు పెట్టుకోనీ ఆటూ కేంద్రంలో,ఇటూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు కానీ తెలంగాణ ఎక్కడిదన్నా కాంగ్రెస్ నాయకులు అవహేళన చేస్తే రెండు కేంద్ర మంత్రి పదవులకు,ఆరుగురు టిఆర్ఎస్ మంత్రులు రాజీనామా చేసి కరింనగర్ ఎంపికి రాజీనామా చేసి కెసిఆర్ కదనరంగంలోకి దూకి మళ్లి గెలిచి తెలంగాణ ప్రజల ఆకాంక్షను దేశప్రజలకు చాటిన నాయకుడు కెసిఆర్ ని గుర్తు చేశారు.ఆలాగే 2008,2010,2012లో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలతో రాజీనామా చేసి తెలంగాణ భావజాలాన్ని కేంద్ర ప్రభుత్వానికి,ఢీల్లి నాయకుడికి ఆర్ధమయ్యలే పదవి త్యాగాలతో రాజకీయ ఉద్యమ పంథా కలిగిన కెసిఆర్ నాయకత్వం అన్నారు.కెసిఆర్ ఆమరణ దిక్ష నేపథ్యంలో తెలంగాణ ప్రకటన ఆలస్యం కావడం వలన శ్రీకాంతాచారి,కానిస్టేబుల్ క్రిష్టయ్యలతో పాటు 1200ల మంది ప్రాణ త్యాగాలు చేశారని గుర్తు చేశారు.వారి చావులకు కారణం కాంగ్రెస్ పార్టీయే కారణమని విమర్శించారు.నాడు సీమాంధ్రకు చెందిన కోద్ది మంది ఎమ్మెల్యేలు ఉత్తుత్తి రాజీనామాలకు తలోగ్గి డిసెంబర్ 23న తెలంగాణ ప్రకటనను వెనక్కు తిసుకున్నది కూడా నాటి కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు.నాడు స్వరాష్ట్రం కోసం ఉస్మానియా విధ్యార్థులు,తెలంగాణ ఉద్యోగులు,సకల జనులు బంద్ లను,రోడ్లపై వంటవార్పు,మానవహారాలు చేసి తెలంగాణను నిర్బంధించి ఉద్యమ కార్యాచరణ చేపట్టి జెఏసిగా కెసిఆర్ ఏర్పాటు చేసి కెసిఆర్,కోదండరామ్ నాయకత్వంలో ఉద్యోగులు పెన్ డౌన్ చేసి 42రోజులు సకలజనుల సమ్మె చేసి,తెలంగాణలో పాలనను స్థంబింపచేసి తదనంతరం తెలంగాణను సాధించుకున్నామనీ ఆన్నారు.నాయకులు మాజీ ఎంపీటీసీ వెల్మ బాల్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్, గన్నమనేని రామా రావు,



ముద్రకోల వెంకన్న, గోలి మహేష్, జోగిని శంకర్, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కమలాకర్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం,బాలయ్య గౌడ్,వెంగల శ్రీకాంత్ గౌడ్,వాసాల శ్రీనివాస్, నీరటి మల్లేశం,పులి రవి,సత్యనారాయణ రెడ్డి, అంజత్ పాషా,మంత సందీప్,ఆంజీ,కమలాకర్,రఫిక్,బోజ్జ రమేష్,రాధకిషన్,రాకేష్,షాహిద్,ఆసద్,( కాంతి,వకిల్ పాషా,మహేందర్ యాదవ్,సంతోష్,గౌస్ బాబా,ప్రకాష్,దాసు,ఖలీల్,సాయికృష్ణ,ప ఒదుల శ్రీనివాస్, వెంకట సాయి గౌడ్,మేడిపల్లి రాజు,కాసర్ల శ్రీనివాస్,కనపర్తి సుధాకర్తదితరులు పాల్గొన్నారు.

# దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్

- రెండేళ్ల పాలనలో విద్యార్థుల హామీల అమలు ఒక్కటేది?
- మెస్సీ తో ఆట కాదు హాస్టళ్లు సందర్శన చేయు సీఎం
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి
- ఘనంగా ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా 4వ మహాసభలు,పట్టణంలో విద్యార్థి ప్రదర్శన ర్యాలీ..

నమస్తే ఇందూర్

భారతదేశానికి స్వాతంత్ర్యం కావాలని ఏర్పడి విద్యార్థులను చైతన్యం చేసి పోరాడిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని, దేశంలో 90 సంవత్సరాలుగా విద్యార్థుల సమస్యల కోసం పోరాటాలు నిర్వహిస్తున్న చరిత్ర ఏఐఎస్ఎఫ్ కు ఉందని. మోడీ ప్రభుత్వం మతం పేరుతో రాజకీయం చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని, రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనలో విద్యార్థులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయలేదని, అందాల పోటీలకు ఉన్న నిధులు ,మెస్సీ తో ఫుట్ బాల్ ఆటపై ఉన్న శ్రద్ధ ,వాటికి ఉన్న నిధులు విద్యార్థులకు ఎందుకు లేవని,రేవంత్ రెడ్డి మెస్సీ తో ఫుట్ బాల్ ఆట కాదు విద్యార్థుల హాస్టళ్లను సందర్శించీ నిధులు కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా 4వ మహాసభ సందర్భంగా పట్టణంలో బస్టాండ్ చౌరస్తా నుండి వస్త్ర వ్యాపార సంఘం భవన్ వరకు విద్యార్థి ప్రదర్శన ర్యాలీ నిర్వహించి అనంతరం ఏఐఎస్ఎఫ్ జెండాను జిల్లా అధ్యక్షుడు రాకేష్ ఆవిష్కరించారు. సంఘం భవనంలో జిల్లా మహాసభ కుర్ర రాకేష్ అధ్యక్షతన జరిగింది ఈ మహాసభకు రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల పాలనలో విద్యార్థులను విస్మరించిందని దేశంలో విద్య ప్రవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయికరణ చేయడానికి కుట్ర చేస్తుందని నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యారంగ మొత్తం నిర్వీర్యం చేస్తున్నారని, పాఠ్యాంశాల్లో మతపరమైన అంశాలను చేస్తూ చరిత్రను తొలగించే ప్రయత్నం చేయడాన్నీ విద్యార్థులు తిప్పి కొట్టాలని, కరీంనగర్ ఎంపీ కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలంగాణ విభజన హామీల ప్రకారం తెలంగాణకి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కి రావలసిన కేటాయింపులను తీసుకురావడంలో విఫలం చెందారని, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన




కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చి రెండేళ్ల పాలన ప్రజా విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తూన్నారని, రెండేళ్ల పాలనలో విద్యార్థులకు ఇచ్చిన ఒక హామీ కూడా ఎందుకు అమలు చేయలేదని, విద్యార్థినిలకు ఎలక్ట్రిక్ స్కూటీలు, విద్యార్థి ఇంటింటికి ఉచిత ఇంటర్నెట్, 5 లక్షల విద్య భరోసా కార్డు, మండలానికి ఇంటర్నేషనల్ పాఠశాల, యూనివర్సిటీ విద్యార్థులకు స్కాలర్షిప్ లు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఏకకాలంలో విడుదల చేస్తామన్న హామీలు ఎందుకు అమలు చేయలేదని, రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్న గురుకులాలు సంక్షేమా హాస్టళ్లు సమస్యలకు నిలయంగా మారి విద్యార్థులు అనారోగ్య బారిన పడుతున్న ప్రభుత్వంలో చలనం లేదని, రేవంత్ రెడ్డికి అందాల పోటీలకు , మెస్సితో ఫుట్ బాల్ ఆటకు నిధులు, ఆటపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల సంక్షేమంపై విద్యార్థి చదువులకు నిధుల కేటాయింపు పై లేదని,రాష్ట్రంలో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించి విద్య శాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని,ప్రభుత్వం వెంటనే ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేనిపక్షంలో మంత్రులను ఎమ్మెల్యేలను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని మణికంఠ రెడ్డి హెచ్చరించారు.ఈ మహాసభలో మాజీ విద్యార్థి నాయకుడు జిల్లా ఏఐఎస్ఎఫ్ నిర్మాణ బాధ్యుడు మంద సుదర్శన్ ,ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కడారీ రాములు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కండె విజేత,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి కుర్ర రాకేష్,మంద అనిల్, జిల్లా ఆఫీస్ బేరర్స్ పెండల అధిత్య, ముద్రకోల శశి కుమార్, బండారి చందు,బండి ప్రణయ్, వంశీ, శ్రీహరి, శివసాయి విద్యార్థులు పాల్గొన్నారు.

# రుద్రంగి చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

నమస్తే ఇందూర్





రుద్రంగి పోలీస్టేషన్ నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే పరిశీలించారు.అనంతరం సర్పంచ్ ఎన్నికల సందర్భంగా రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలోని మానాల ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ మహేష్ బి గితే పరిశీలించారు. వాహన తనిఖీలు చేసిన నమోదు రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. చెక్ పోస్ట్ వద్ద తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరిస్తూ ఎన్నికలకు సహకరించాలని కోరారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. పోలీసు సిబ్బంది ఎస్పీ వెంట ఉన్నారు.

# వినాయకపురం పంచాయతీ ఎన్నికలు రసవత్తరం: 1వ వార్డుపై ప్రత్యేక దృష్టి!

అశ్వారావుపేట, డిసెంబర్ 9(నమస్తే ఇందూర్):



అశ్వారావుపేట మండలం పరిధిలోని వినాయకపురం గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆరంభం నుంచే తీవ్ర ఉత్కంఠతను, రసవత్తర వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో భాగంగా, గ్రామ అభివృద్ధిని కోరుకునే ఓటర్లు తమ నాయకుడిని ఎన్నుకునేందుకు సిద్ధమవుతున్నారు.ముఖ్యంగా, వినాయకపురం గ్రామ పంచాయతీలోని కీలకమైన 1వవార్డు ఎన్నికలపై అందరి దృష్టి పడింది.ఈ వార్డు నుంచి అల్లం శివ గణేష్ గట్టి పోటీని ఇస్తున్నారు. అల్లం శివ గణేష్ ఎన్నికల గుర్తు గౌను. 'గౌను' గుర్తుపై విజ్ఞప్తి 1వ వార్డు అభ్యర్థి పానుగంటి వేణుకు ఓటర్లు ఉత్సాహంగా మద్దతు పలుకుతున్నారు. ఈ సందర్భంగా,శివ గణేష్ మద్దతుదారులు మరియు ప్రచార బృందం ఓటర్లకు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. "వినాయకపురం 1వ వార్డు ఓటర్లందరూ తమ అమూల్యమైన ఓటును 'గౌను' గుర్తుపై వేసి, యువ నాయకుడు, ప్రజల మనిషి అల్లం శివ గణేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుకుంటున్నాము. వార్డు అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆయన నిరంతరం కృషి చేస్తారు."పంచాయతీ లోనే అత్యంత ఆసక్తికరంగా మారిన ఈ వార్డు ఎన్నికల ఫలితంపై స

# కోరుట్ల లో ఘనంగా విజయ్ దివస్ వేడుకలు..

- తెలంగాణ తల్లి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల

నమస్తే ఇందూర్ / కోరుట్ల డిసెంబర్ 09



కేసీఆర్ ఆమరణ దీక్షతో నాటి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి తెలంగాణ ను ప్రకటించిన రోజైన డిసెంబర్ 9నీ పురస్కరించుకొని పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గల బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం తెలంగాణ తల్లి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చావు నోట్లో తలపెట్టారని, ఆయన ఉద్యమ స్ఫూర్తి భావితరాలకు ఆదర్శమని కొనియాడారు.తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారుల ధైర్యసాహసం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు



నమస్తే ఇందూర్ జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం డిసెంబర్ 9

కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన మహానేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సోదరులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు హాజరై కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రసాదించిన దేవత శ్రీమతి సోనియాగాంధీ అని ఇలాంటి మహా నేత జన్మదినం జరుపుకోవడం గొప్ప వరమని సోనియాగాంధీకి కోరుట్ల సాయిబాబా ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమల గంగాధర్ సోగ్రబి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ వేదికగా తెలంగాణ తల్లి విగ్రహాల ఆవిష్కరణ

నమస్తే ఇందూర్
తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల కలెక్టరేట్ల ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాలను వర్చువల్ విధానంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం "తెలంగాణ రైజింగ్ %-% గ్లోబల్ సమ్మిట్ 2025" నిర్వహణ జరుగుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ వేదిక నుంచే జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రివర్గ సహచరులు పాల్గొన్నారు. గ్లోబల్ సమ్మిట్ వేదికగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఒక శుభ పరిణామమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ దేశాల నుండి వచ్చిన ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలకు తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, మైనారిటీల ఆశయాలను నెరవేర్చేందుకు తెలంగాణ తల్లిని స్ఫూర్తిగా తీసుకుంటూ ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగుతున్నదని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలబెట్టాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.అలాగే 2009 డిసెంబర్ 9న యూపీఏ చైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ ఆధ్వర్యంలో, అప్పటి ప్రధాని డా. మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటన చేసిన రోజును గుర్తు చేసుకున్నారు. ఆ నిర్ణయం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించి వారికి ఆత్మగౌరవాన్ని అందించిందన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం డిసెంబర్ 9 ప్రాధాన్యతను మరింత గుర్తించి, ఈ తేదీన తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవంగా ప్రతి ఏడాది ఘనంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. గత ఏడాది రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించగా, ఈ ఏడాది అన్ని జిల్లా కలెక్టరేట్లలో విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల్లో నూతన స్ఫూర్తిని నింపినట్లు



చెప్పారు.స్వరాష్ట్ర కల నిజమై, తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు సంక్షేమం, అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఎదుగుతుందని ముఖ్యమంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఆడపిల్ల పుడితే రూ. 10వేలు ఫిక్స్ డిపాజిట్!

నమస్తే ఇందూర్




పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లను ఆకర్షించేందుకు అభ్యర్థులు వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. ఓ గ్రామపంచాయతీలో ఆడపిల్ల పుడితే రూ.పదివేలు ఫిక్స్ డిపాజిట్ చేస్తామని హామీలు ఇస్తున్నారు. ఓటర్ల మన్ననలు దక్కించుకోవడానికి ఎలాగైనా భిన్నంగా కనిపించాలన్నదే నేతల మైండ్‌సెట్. ఎన్నికల వేళ వాగ్దానాలు కొత్తేమీ కావు. కానీ ఆడపిల్ల పుట్టిన ప్రతి ఇంటినీ ఆర్థికంగా ఆదుకుంటామని ప్రచారం చేయడం విశేషం.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఒక్కొక్కరు భిన్నంగా ఓటర్లకు వాగ్దానాలు ఇస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఆరేపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి ఇటిక్యాల రాజు గ్రామంలో ఆడపిల్ల పుట్టితే తల్లిదండ్రుల ముఖంపై సంతోషం పూయాలి. ఆడపిల్ల ఆర్థిక భారంగా కారాదు. అందుకే సర్పంచ్‌గా గెలిస్తే%ౌ% పుట్టిన ప్రతి ఆడపిల్లకు రూ.10,000 ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తా అని హామీ ఇస్తున్నాడు. ఎన్నికల్లో హామీలు చాలా వింటాం.. కానీ సమాజంలో మార్పు తీసుకురావాలని చేసే ప్రయత్నాలు మాత్రం అరుదు. ఆడపిల్ల పుడితే ఆనందం. ఆ ఆనందానికి ఆర్థిక రక్షణ ఇవ్వాలన్న సంకల్పం ఇవ్వడంతో అది కాస్తా పెద్ద చర్చగా మారింది. ఈ వినూత్న ప్రచారం ఓటర్లు ఎలా స్పందిస్తారో చూడాలి. ప్రతి ఇంటింటికి వెళ్లి ఇదే ప్రచారం చేస్తున్నారు. ప్రజల నుంచి కూడా స్పందన బాగానే వస్తుంది.

# అచ్చుమయ్య పల్లె గ్రామ పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**– సర్పంచ్ అభ్యర్థి బత్తుల రాజ మల్లేశం**



నమస్తే ఇందూర్
అచ్చుమయ్య పల్లె మొట్టమొదటి గ్రామపంచాయతీ అయినప్పుడు నలుగురు పిల్లలు ఉన్నందున మా తమ్ముడిని నిలబెడితే గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచిగా ఎన్నుకోవడం జరిగింది . అప్పుడు గ్రామ పంచాయతీకి సొంత డబ్బులతో స్థలం కొనుగోలు చేసి గ్రామ పంచాయతీ భవనం నిర్మించినాము అదేవిధంగా సిసి రోడ్లు నీళ్ల సమస్య స్మశానక వాటిక వాటర్ ట్యాంక్ నుంచి ఛత్రపతి శివాజీ వరకు రోడ్డు డౌన్ చేయడం శివాలయంలో డౌన్లోడ్ పెద్దమ్మ టెంపుల్ లో మట్టి పోసినాము బీడీల పెన్షన్లు వృద్ధాప్య పెన్షన్ వితంతువుల పెన్షన్ రేషన్ కార్డులు పరశురాం నగర్ కొచ్చితే పెద్దమ్మ టెంపుల్ కు సాయం చేయడం జరిగింది. పరశురాం నగర్ లో 100% బెడ్ రూమ్స్ స్వర్గీయ రామలింగారెడ్డి నేతృత్వంలో డబుల్ బెడ్ రూమ్స్ చేయడం జరిగింది . అలాగే గ్రామంలో నీటి సమస్య అధికంగా ఉండడం వలన ట్యాంకాలు పెట్టినాము బోరు మోటార్లు మాట్లాడి పెట్టినాము. మురికి కాలువల నిర్మాణం చేసినాము. చికోడు గ్రామం నుండి అచ్చుమాయపల్లి మంకాలమ్మ టెంపుల్ వరకు రోడ్డు సిసి రోడ్ వేసినాము. గ్రామ గ్రామపంచాయతీ పక్కన ఒక పెద్ద పాత బావిని కూడిపినాము. మరియు గ్రామ ప్రజలతో కుల మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా అందరి కష్టసుఖాల్లో పాలుపంచుకున్నాము. ఇప్పుడు బీసీ జనరల్ అయినందున నలుగురు పిల్లలు ముగ్గురు పిల్లలు ఆ జీవోను రద్దు చేసినందుకు నేను సర్పంచ్ గా వచ్చి మీ మన్ననలు పొందుతానని మీ అచ్చుమాయపల్లి మధిర గ్రామమైన పరుశురాం నగర్ ప్రజలందరూ నన్ను ఆశీర్వదించి మరొక్కసారి సర్పంచ్ గా కత్తెర గుర్తు మీద ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించగలరని గ్రామ ప్రజలకు యువకులకు అక్కలకు చెల్లెళ్లకు తల్లులకు అందరికీ పేరుపేరునా మనవి చేయుచున్నాను.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన బార్ కార్యవర్గం

**– వేములవాడ కోర్టు సమస్యలపై విన్నపం**



నమస్తే ఇందూర్
రెండు నెలలు సెలవుపై అమెరికా వెళ్లి తిరిగి వచ్చి జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన పి. నీరజను వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో కార్యవర్గం మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, రాజన్న లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా వేములవాడ కోర్టుకు సంబంధించిన పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు అధ్యక్షులు సదానందం తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, నాగుల సంపత్ కుమార్, గుజ్జె మనోహర్, కనికరపు శ్రీనివాస్ గంప మహేష్, కనపర్తి రాజశేఖర్, గుడిపెల్లి మహేష్, లేడీ రిప్రజెంటివ్ జక్కుల పద్మ ఉన్నారు.

## తెలంగాణ విజయోత్సవ ర్యాలీ

నమస్తే ఇందూర్



ఆనాటి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ పట్టణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర. 48 రోజులు రిలే నిరాహార దీక్ష చేసిన ఉద్యమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రం ప్రక్రియ మొదలవుతుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన సందర్భంగా. తెలంగాణ దళిత బహుజన వర్గాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షునిగా నేను 2006 సంవత్సరం నుండి 2013 వరకు చాలా కార్యక్రమాలు చేసి 48 రోజులు రిలే నిరాహార దీక్ష చేసిన సందర్భంగా డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయాన్ని ఆనందంగా స్వీకరిస్తూ భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగిందిఅప్పటి పాత ఫోటో ఎప్పుడు మిత్రులకు తెలియజేయటానికి ఈ మెసేజ్ పెడుతున్నాను.కరీంనగర్ కోర్టు అంబేద్కర్ విగ్రహం నుండి.కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహం వరకు భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగింది అప్పటి ఫోటో ఇది.జైతెలంగాణ .తెలంగాణ అమరవీరులకు జోహార్లు కుతాడి శివరాజ్.తెలంగాణ ఉద్యమకారులు.

## రోడ్డుపై ప్రయాణించేటప్పుడు పాటించవలసిన నియమాలు

నమస్తే ఇందూర్



సిపి సిద్దిపేట ఆదేశానుసారం సిద్దిపేట పట్టణంలోని ఇందిరా నగర్ జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు ట్రాఫిక్ ఎస్ఐ విజయభాస్కర్ ట్రాఫిక్ ట్రాఫిక్ రూల్స్ రోడ్ సేఫ్టీ మైనర్ వెహికల్ నడపడం వల్ల జరిగే ప్రమాదాలు వాటికి విధించే శిక్షలు, రాంగ్ రూట్లో బండి ప్రకాష్ నడపడం మద్యం సేవించి బండి నడపడం మరియు రోడ్డు దాటేటప్పుడు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించవలసిన నియమాలు గురించి విద్యార్థులకు వివరించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ అఖిల్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్ రెడ్డి అధ్యాపకులు,సుమిత్ర, సునీత, లక్ష్మణ్, శ్రీనికర్,నీరజ కొండల్ రెడ్డి పాల్గొన్నారు.

## మొదటి విడత ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం: జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

**– 700 మంది పోలీస్ లతో పటిష్ట బందోబస్తు.**

నమస్తే ఇందూర్



పోలీస్ అధికారులు,సిబ్బంది ఎన్నికల విధులను సక్రమంగా నిర్వర్తించాలి.జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా మొదటి విడత ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.ఎన్నికల విధుల్లో భాగంగా పోలీస్ అధికారులు,సిబ్బందితో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ ఎన్నికల విధులకు సంబంధించి విధులపై దిశానిర్దేశం చేశారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా మొదటి విడత ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు.శాంతి యుత వాతవారణంలో మొదటి విడత ఎన్నికలు నిర్వహించడానికి రూట్ మొబైల్స్ = 25 , జోనల్ టీమ్స్ ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో 07,క్విక్ రియాక్షన్ టీమ్స్ 05 , స్ట్రయికింగ్ ఫోర్స్ 02 ఏర్పాటు చేసి మొత్తంగా 700 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నామన్నారు.

## బోథ్ లో ఘనంగా విజయ్ దివాస్ వేడుకలు

**– కేసీఆర్ దీక్షకు తలొగ్గిన రోజే డిసెంబర్ 9**
**– బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



నమస్తే ఇందూర్
తెలంగాణ విజయ్ దివాస్ సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకే బోథ్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా విజయ్ దివాస్ వేడుకలను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. కేసీఆర్ 11 రోజుల దీక్షకు కేంద్ర ప్రభుత్వం తలొగ్గి డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నామని కేసీఆర్ దీక్ష విరమించాలని ప్రకటించిన రోజును విజయ్ దివాస్ గా జరుపుకుంటున్నామని అన్నారు. ఈయొక్క విజయాన్ని యావత్ తెలంగాణ రాష్ట్రం జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొమురవెల్లి గ్రామంలో జరిగిన చోరీ స్నాచింగ్ కేసు




నమస్తే ఇందూర్
ఓ మహిళపై స్నాచింగ్ సంఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, విచారణను ప్రారంభించారు. విచారణలో భాగంగా ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి, ఆధారాలను సేకరిస్తూ నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.నమ్మకమైన సమాచారం ఆధారంగా పోలీసులు నిందితుడు తిగుళ్ల రాజనీకాంత్ ను అరెస్టు చేశారు. విచారణలో నిందితుడు నేరాన్ని ఒప్పుకోగా, అతని వద్ద నుండి దొంగిలించిన వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని న్యాయస్థానంలో హాజరు పరచగా, జ్యూడిషియల్ రిమాండ్‌లోకి పంపించారు.ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం కొమురవెల్లి పోలీస్ స్టేషన్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నట్లు %ూనూ% తెలిపారు.